ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



విశాఖపట్నం

16

బుధవారం 3 జనవరి 2018



నక్కపల్లిలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే అనిత, తదితరులు

అట్టహాసంగా జన్మభూమి

అన్ని మండలాలు, పట్టణాల్లో ప్రారంభం

- పాల్గొన్న మంత్రులు యనమల, అయ్యన్న, కలెక్టర్, జేసీ
- సంక్షేమ పథకాలు, సమస్యలపై అర్జీలు



డి.యర్రవరంలో సభలో మాట్లాడుతున్న మంత్రి అయ్యన్న పాత్రుడు

- పోలవరంతో ఉత్తరాంధ్ర సస్యశ్యామలం
- విపక్షాలవి అర్థరహిత విమర్శలు
- ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు

డ్వాక్రా మహిళలకు రూ.77 కోట్ల వడ్డీలేని రుణాలు

- 5వ తేదీన ధర్మసాగరం సభలో సీఎం చేతులమీదుగా పంపిణీ
- మంత్రి అయ్యన్నపాత్రుడు

6

జిల్లాకు మరో 7,500 పింఛన్లు : కలెక్టర్

సీఎం రాక రేపు



- విమానాశ్రయం నుంచి నేరుగా శ్రీకాకుళం జిల్లా పర్యటనకు చంద్రబాబు

7

అర్హులకే రేషన్‌కార్డులు



సాధికార సర్వే వివరాలతో అనర్హులకు చెక్

- జిల్లాలో 37,817 మంది దరఖాస్తు
- 18 వేల దరఖాస్తులు తిరస్కృతి

జిల్లాలో కొత్త రేషన్ కార్డులు అర్హులకు మాత్రమే అందనున్నాయి. కొత్తగా రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నవారి వివరాలను ఆధార్‌తోపాటు ప్రజా సాధికార సర్వే వివరాలతో సరిపోల్చి, కొత్తకార్డులు జారీ చేయాలని పౌరసరఫరాల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారిలో సమారు 18 వేల మంది అనర్హులని తేల్చారు.

విశాఖపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గత ఏడాది ఆన్‌లైన్ ద్వారా 37,817 మంది రేషన్ కార్డుల కోసం అర్జీలు పెట్టుకున్నారు. రేషన్ కోసమే కాకుండా ఇతరత్రా అవసరాల కోసం, ప్రభుత్వ పథకాలు పొందేందుకు తెల్ల రేషన్‌కార్డుల కోసం అధికర సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నట్టు అధికారుల ... మిగతా 7వ పేజీలో

బోగస్ వృద్ధులకు చుక్కెదురు



ఆంధ్రజ్యోతిలో డిసెంబరు11న వచ్చిన కథనం

మంత్రి అయ్యన్న ఆదేశాలతో రంగంలోకి అధికారులు

- బోగస్ వయస్సు ధ్రువీకరణలపై విచారణ
- మీ-సేవా కేంద్రాల నుంచి వివరాల సేకరణ
- గ్రామాల్లో విచారణ అనంతరం జాబితాల నుంచి నకిలీ పెద్దల తొలగింపు? 11
- అక్షరసత్యమైన 'ఆంధ్రజ్యోతి' కథనం

శవాలపై కాసులు!

చచ్చినా చావే

- కేజీహెచ్ మార్చురీలో డబ్బు పిశాచులు
- పోస్టుమార్టానికి రూ.4000 డిమాండ్
- వెంటనే అయిపోవాలనుకుంటే రూ.7000
- డాక్టర్, తోటీ..ఎవరి వాటా వారిదే
- డబ్బివ్వకుంటే కావాలని జాప్యం
- మరుసటి రోజుకు వాయిదా
- నిరుపేదలనూ వదలని వైనం



(ఆంధ్రజ్యోతి-విశాఖపట్నం/మహారాణిపేట)

'శవ పంచనామా నిర్వహించాలంటే కనీసం రూ.4000 వరకు ఖర్చు అవుతుంది. వెంటనే రెడీ చేసుకుంటే ఇప్పుడు చేద్దాం. కాదు...కూడదు అంటే సమయం పడుతుంది. తరువాత మీ ఇష్టం. ప్యాకింగ్‌కు, వాహనంలో తీసుకువెళ్లేందుకు ఇంకొంచెం ఖర్చవుతుంది. అది కూడా రెడీ చేసుకోండి. మీరు ఓకే అంటే డాక్టర్ గారికి చెప్పి పంచనామాకు ఏర్పాట్లు చేస్తాం'

...ఇవీ కింగ్‌జార్జ్ ఆస్పత్రిలోని మార్చురీ వద్ద మృతుల కుటుంబాలకు వినిపించే మాటలు. వీటిని బట్టి మార్చురీలో జరిగే దందా ఇట్టే అర్థమవుతుంది. కాసులు చెల్లిస్తేనే...ఫోరెన్సిక్ విభాగంలోని వైద్యులు, సిబ్బంది కత్తి పడతారని, పోస్టుమార్టం నిర్వహిస్తారని ఆస్పత్రిలో బహిరంగంగానే చెప్పుకుంటుంటారు.

అయిన వారిని పోగొట్టుకున్న దుఃఖంలో ఉన్నవారిని డబ్బు కోసం కేజీహెచ్ మార్చురీ వద్ద పిశాచాలు పీక్కుతింటున్నాయి. మృతదేహాన్ని భద్రపరిచేందుకు, పోస్టుమార్టానికి...ఇలా ప్రతి దానికి ఒక రేటు పెట్టాయి. కుటుంబసభ్యులు, సన్నిహితులను కోల్పోయిన బాధలో వున్న వారిని మరింత క్షోభకు గురిచేస్తున్నాయి. మార్చురీలో సాగుతున్న ... మిగతా 11వ పేజీలో

అనకాపల్లిలోనూ అదే పరిస్థితి

పోస్టుమార్టం పూర్తికావాలంటే చెయ్యి తడపాల్సిందే



అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయంలో పీఎం గది

మూగ బాలికపై అత్యాచారం

ఘాతుకానికి పాల్పడ్డ బస్సు డ్రైవర్ ... వివరాలు మెయిన్‌లో

రెవెన్యూలో పలువురికి పదోన్నతులు

... వివరాలు 7వ పేజీలో

సంక్షిప్తం

ధర్మసాగరంలో జిల్లా కలెక్టర్

నర్సీపట్నం అర్బన్, జనవరి 2: మండలంలో ధర్మసాగరంలో గ్రామానికి ఈనెల 5న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రానున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆ గ్రామాన్ని సందర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 5న నాతవ రం మండలం గునుపూడిలో గాని, నర్సీపట్నం మండలం ధర్మసాగరం గ్రామాలలో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమాలలో పాల్గొంటున్నట్టు మంత్రి అయ్యన్నపాత్రుడు సూచనప్రాయంగా విలేఖరులకు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ధర్మసాగరం వచ్చారు. ఎంపీపీ రమణమ్మ మర్యాదపూర్వకంగా పలకరించారు. అయితే కారు దిగకుండానే కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కారులోనే ఉన్న ఆర్డీవో సూర్యారావుకు పలు సూచనలు చేసి వెంటనే వెళ్లిపోయారు.

నేడు ఉత్తమ మహిళా టీచర్లకు అవార్డుల ప్రదానం

విశాఖపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్రంలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని బుధవారం ఉదయం పది గంటలకు ఏయూ స్నాతకోత్సవ మందిరంలో నిర్వహించనున్నట్టు సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి టి.శివరామ్‌ప్రసాద్ తెలిపారు. 13 జిల్లాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. సర్వశిక్షా అభియాన్ ప్రధాన కార్యాలయం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి మంత్రి గంటా శ్రీనివాసరావు హాజరవుతారని పేర్కొన్నారు.

పంచాయతీలకు ఇంటర్‌నెట్ కల్పనకు చురుగ్గా పనులు



ఏఎల్‌పురంలో ఇంటర్‌నెట్‌కు మిషన్ ద్వారా పైపులు వేస్తున్న దృశ్యం

కృష్ణాదేవిపేట, జనవరి 2: ప్రభుత్వం ప్రతి పంచాయతీకి ఫైబర్ ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా బీఎస్ఎన్ఎల్ ఫైబర్‌నెట్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ మేరకు మంగళవారం ఏఎల్‌పురం, చోద్యం, లింగంపేట, నాగాపురం, పాత కృష్ణాదేవిపేట, తదితర పంచాయతీల్లో ఇంటర్‌నెట్ సౌకర్యం ఏర్పాటుకు మిషన్ ద్వారా పైపులైన్ వేస్తున్నారు. ఇక నుంచి మీ-సేవా లో జరిగే అన్ని పనులు పంచాయతీల్లో లబ్ధిదార్లు నేరుగా నిర్వహించుకునేందుకే ఉపయోగపడుతుందన్నారు. మరో 20 రోజులు గొలుగొండ మండలంలో అన్ని పంచాయతీలకు ఈ నెట్ సౌకర్యం కల్పనకు పనులు చురుగ్గా నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

- జన్మభూమిలో వినతుల వెల్లువ
- పరిష్కారంలో మిశ్రమ స్పందన
- మంజూరుకాని ఇళ్లు, పింఛన్లు
- మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకుంటున్న వైనం
- అర్జీలను పరిష్కరించినట్టు అధికారిక లెక్కలు
- జన్మభూమిలో అందిన వినతులు 3,65,544
- నాలుగు విడతల్లో పరిష్కారం కానివి 1,758
- మొదటి విడతలోనే 1,034 పెండింగ్



నాలుగో విడత జన్మభూమిలో సమస్య చెప్పుకున్న వృద్ధురాలు(ఫైల్)

అర్జీదారుల అసంతృప్తి

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం/ చోడవరం / అనకాపల్లి/ నర్సీపట్నం టౌన్)

జన్మభూమి-మావూరు గ్రామసభల్లో సమస్యలపై అందిన వినతుల పరిష్కారంలో మిశ్రమ స్పందన వ్యక్తమవుతున్నది. ఇప్పటివరకు నాలుగు విడతలుగా సాగిన జన్మభూమి సభల్లో వివిధ సమస్యలపై అందిన ఫిర్యాదులకు 93.66 శాతం పరిష్కారించినట్టు అధికారులు లెక్కలు చెబుతున్నా.. ఇళ్లు, పింఛన్లు మంజూరుపై అసంతృప్తి వ్యక్తమవుతున్నది. ఆర్థికేతర సమస్యలపై అందిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తున్న అధికారులు ఇతరత్రా అర్జీలను పక్కన పెట్టేస్తున్నారని గ్రామీణ ప్రాంత ప్రజానీకం వాపోతున్నది. దీంతో ఏళ్లు గడుస్తున్నా పరిష్కారానికి నోచుకోక మళ్లీ మళ్లీ జన్మభూమి సభల్లో అవే సమస్యలపై పలువురు దరఖాస్తులు చేస్తుండడం గమనార్హం. జిల్లాలో మొత్తం నాలుగు విడతలుగా జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమాల్లో మొత్తం 3,65,544 వినతులు వివిధ సమస్యలపై అందాయి. వీటిలో 3,63,667 వినతులకు పరిష్కరించినట్టు అధికారిక నివేదికలు చెబుతున్నాయి. జన్మభూమి నాలుగు విడతల్లో ఇంకా పరిష్కారానికి నోచుకోనివి కేవలం 1,877 అర్జీలే వుండిపోయాయని నివేదికలో వెల్లడిస్తున్నాయి. నాలుగు విడతల్లో పోల్చి చూస్తే ఎక్కువగా ఒకటి, నాలుగు జన్మభూమి సభల్లో అందిన వినతులకు అధికారులు పరిష్కారం చూపలేకపోయారు. 2014లో అక్టోబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా 43 మండలాల్లో నిర్వహించిన తొలి విడత జన్మభూమి సభల్లో వివిధ సమస్యలపై 1,86,977 అర్జీలు అందాయి. వీటిలో ఇంకా 1,034 పరిష్కారానికి నోచుకోలేదు. 2015 జూన్ నెలలో జరిగిన జన్మభూమిలో 17,445 దరఖాస్తులు అందగా, వాటిలో ఇంకా 33 పరిష్కారానికి నోచుకోకుండా వుండిపోయాయి. 2016 జనవరి నెలలో జరిగిన మూడో విడతలో 90,138 వినతులకు ఇంకా 275 పరిష్కరించాల్సి వుంది. గతేడాది జనవరి నెలలో నిర్వహించిన నాలుగో విడత కార్యక్రమంలో 70,984 వినతులు అందగా 535 ఇంకా పరిష్కరించలేదు. గత జన్మభూమిలో ఇచ్చిన పింఛను దరఖాస్తులతోపాటు గృహ నిర్మాణాలకు ఇచ్చిన దరఖాస్తులకు ఇంతవరకూ మోక్షం కలగలేదని అర్జీదారులు వాపోతున్నారు. గతంలో జరిగిన జన్మభూమి అర్జీలలో పింఛన్లు, గృహ నిర్మాణాలకు సంబంధించి ఇచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి స్పందన లేకపోవడంపై అర్జీదారులు నిరాశ చెందుతున్నారు.

కొళాయి కనెక్షన్‌తో తాగునీటి ఇబ్బంది తొలగింది..



మూడు, నాలుగోవిడత జన్మభూమిలో వార్డులో కొళాయి కనెక్షన్ల కోసం మహిళలంతా దరఖాస్తు చేశాం. కొళాయిలు లేకపోవడంతో తాగునీటికి చాలా ఇబ్బందిగా ఉండేది. జన్మభూమిలో దరఖాస్తులపై ప్రభుత్వం శ్రద్ధ చూపించి కొళాయి కనెక్షన్ వేయించింది. ప్రస్తుతం వార్డులో సరిపడినన్నీ కొళాయిలు ఉన్నాయి. చాలా సంతోషంగా ఉంది.

కొచ్చర్ల భవాని, ఆరోవార్డు, నర్సీపట్నం

దరఖాస్తు చేయాలంటే విసుగొచ్చేస్తుంది.



నా భర్త చనిపోయి మూడో ఏడాది పూర్తయింది. ఇప్పటివరకూ వితంతు పింఛన్ అందలేదు. పింఛన్ కోసం జన్మభూమి, పల్లెనిద్ర వంటి పలు కార్యక్రమాల్లో దరఖాస్తు పెట్టుకున్నాను. అడిగినప్పుడల్లా పేరు ఆన్‌లైన్‌లో ఉందని, పింఛన్ మంజూరవుతుందని చెప్పడం తప్ప నేటివరకూ అందలేదు.. మళ్లీ జన్మభూమి రానేవచ్చింది. పింఛన్‌కు దరఖాస్తు పెట్టుకోమంటున్నారు... ఎన్నిమార్లు పెట్టినా రాకపోవడంతో విసుగుపుడుతున్నది. **మాదాసు వరలక్ష్మి,** మాడుగుల

ఇంటి కోసం దరఖాస్తులు ఇస్తూనే ఉన్నా..



పక్కా ఇల్లు మంజూరు చేయాలని మూడో విడత జన్మభూమిలో దరఖాస్తు ఇచ్చాను.. ఇల్లు వెంటనే మంజూరు అవుతుందని చెప్పారు. నాలుగో విడత జన్మభూమిలో మరోసారి ఇంటి కోసం దరఖాస్తు ఇచ్చాను. ఇప్పటివరకూ ఇల్లూ లేదు. ఇప్పుడు మళ్లీ ఇల్లు కావాలంటే దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారు.

జనపరెడ్డి సూరిబాబు. జి.జగన్నాధపురం. చోడవరం

వితంతు పింఛను కోసం దరఖాస్తులు ఇస్తున్నా..



నా భర్త 2014లో చనిపోయాడు. నాకు జీవనాధారం లేదు. అప్పటి నుంచి ఏటా జన్మభూమిలో వితంతు పింఛను కోసం దరఖాస్తులు ఇస్తూనే ఉన్నాను. ఇప్పటి వరకూ పింఛను మంజూరు లేదు. అధికారులనడిగినా స్పందన కరువైంది.

మంజేటి చినతల్లి, కొత్తకోట. రావికమతం

పింఛను మంజూరు ఆనందమే



నాభర్త మృతి చెంది రెండేళ్లవుతున్నప్పటికీ ఇప్పటివరకు పింఛను మంజూరు కాలేదు. స్థానిక కౌన్సిలర్ పైల గోవింద్‌రావు ద్వారా గత జన్మభూమిలో దరఖాస్తు చేశాను. ఐదో విడత జన్మభూమిలో పింఛను సొమ్ము మంజూరైనట్టు ప్రొసిడింగ్ కాపీ వచ్చింది. చాలా సంతోషంగా ఉంది.

గొలకొండ నూకరత్నం, శివపురం, నర్సీపట్నం

కార్డు, ఇల్లు మంజూరు కాలేదు..



రేషన్ కార్డు, ఇంటి స్థలం కోసం గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో దరఖాస్తులు చేశాను. నేటికీ నాకు రేషన్ కార్డు, ఇంటి స్థలం మంజూరు కాలేదు. ఎప్పుడు మంజూరు చేస్తారోనని ప్రతి జన్మభూమి కార్యక్రమానికి వచ్చి ఎదురు చూస్తున్నాను. **మర్రి ఎస్తేరు రాణి,** తారకరామ కాలనీ


ఇంటి స్థలం మంజూరు కాలేదు..



సొంత ఇల్లు లేదు. ఇంటి స్థలం కూడా లేదు. ఇంటి స్థలం నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో దరఖాస్తులు చేశాను. అయినప్పటికీ ప్రయోజనం చేకూరలేదు.

అక్కిరెడ్డి ఈశ్వరరావు, శీరంశెట్టివానిపాలెం

వికలాంగ పింఛన్ మంజూరు చేయలేదు..



నేను పుట్టుకతోనే వికలాంగురాలిని. ఇప్పుడు 11 సంవత్సరాలు. ఇప్పటివరకు జరిగిన జన్మభూమి గ్రామసభల్లో సదరన్ ధ్రువీకరణ పత్రం జతచేసి దరఖాస్తులు ఇచ్చాను. ఇప్పటికీ నాకు పింఛన్ మంజూరు కాలేదు. **డాన్‌ప్రియ,** గోపాలపురం

సంక్షేమ పథకాలకు టీడీపీ పెద్దపీట



గత ప్రభుత్వాలతో పోలిస్తే టీడీపీ ప్రభుత్వంలో లబ్ధి పొందుతున్న వారు అధిక సంఖ్యలోనే ఉన్నారు. గత జన్మభూమిలో పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు, హౌసింగ్, కార్పొరేషన్ రుణాలు, కొళాయిలు, రహదారులు, డ్రైనేజీలు, ఇతరత్రా సమస్యలపై దరఖాస్తులు చేసుకున్న వారందరి సమస్యలు ఈ దఫా ఐదో విడత జన్మభూమిలో 80 శాతం పరిష్కరించాం. గత ఏడాది కొత్తరేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఈదఫా కార్డులు మంజూరయ్యాయి. వీటిని ఈ జన్మభూమిలో పంపిణీ చేస్తున్నాం.

చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపల్ వైస్‌చైర్మన్, నర్సీపట్నం

రేషన్ కార్డు వచ్చింది..



నాకు వివాహమై రెండేళ్లు అవుతుంది. నాలుగో విడత జన్మభూమిలో రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేశాను. ఈ జన్మభూమిలో మంజూరైనట్టు కౌన్సిలర్ రమణమ్మ తెలిపారు. చాలా సంతోషంగా ఉంది. గత ప్రభుత్వాల హయాంలో ఐదారుసార్లు దరఖాస్తు చేసుకునేంటేనే గాని రేషన్‌కార్డులు మంజూరయ్యేవి కావు. జన్మభూమి-మాఊరులో దరఖాస్తు చేసుకుంటే రేషన్‌కార్డు వచ్చింది.

పిల్లా గౌరీలక్ష్మి, ఆరోవార్డు, నర్సీపట్నం

సొంతింటి కల నెరవేరనుంది



నర్సీపట్నంలో ఏళ్ల తరబడి ఉంటున్నప్పటికీ ఉండడానికి సొంతిల్లు లేక చాలా ఇబ్బందులు పడేవారం. నాలుగో విడత జన్మభూమిలో ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోగా, ఈ దఫా జన్మభూమిలో ఇంటి స్థలం మంజూరు చేశారు. మాలాంటి పేదలకు సొంతింటి కల టీడీపీ ప్రభుత్వం పుణ్యామాని నెరవేరనుంది.

మనవళ్ల వెంకటరావు, శివపురం, నర్సీపట్నం

ఇల్లు మంజూరు లేదు



ఇంటి కోసం గత జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్నా మంజూరు కాలేదు. ఏడాది నుంచి నిరీక్షిస్తున్నాను. అధికారుల నిర్లక్ష్యం వలనే ఇల్లు మంజూరు కాలేదు. ఇప్పటికైనా స్పందించి ఇల్లు మంజూరు చేయాలి.

పల్లా రాము, కె.కోటపాడు

అభాగ్యులకు సామాజిక పింఛన్లు వరమే



మాలాంటి అభాగ్యులకు సామాజిక పింఛన్లు వరంలాంటివి. నా భర్త చనిపోయి ఏడాది కావస్తుంది. ఎటువంటి ఆసరా లేని నాకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న సామాజిక పింఛన్లు వరంలాంటివి. వ్యవసాయం చేసే రైతులకు సైతం ఏడాదికి రూ.4 వేలు నుంచి రూ.5 వేలు వరకు గిట్టుబాటు కావడం లేదు. అలాంటిది సామాజిక పింఛన్ల పేరుతో మాలాంటి వితంతువులకు సంవత్సరానికి రూ.12 వేలు అందజేస్తున్నారు.

బత్తిన మల్లేశ్వరి, శివపురం, నర్సీపట్నం

ఆశాజనకంగా 'తాండవ' రికవరీ

రోజువారీ 9.81 శాతం.. 1,600 దాటిన రోజువారీ క్రషింగ్

8.45 శాతం రికవరీతో 32,620 బస్తాల దిగుబడి

మొదటి పేమెంటుకు రూ.4 కోట్లు సిద్ధం: ఎండీ వి.ఎస్.నాయుడు

పాయకరావుపేట, జనవరి 2: తాండవ చక్కెర కర్మాగారంలో ఈ ఏడాది చెరకు క్రషింగ్ రికవరీ ఆశాజనకంగా ఉంది. ఈ ఏడాది 1.5 లక్షల టన్నుల చెరకు గానుగ ఆడాలన్న లక్ష్యంతో గత నెల 2న క్రషింగ్ ప్రారంభించారు. ఫ్యాక్టరీ రోజువారీ సామర్థ్యం 1,600 దాటుతుండగా, రికవరీ 9.81 శాతం సాధిస్తున్నారు. గత నెల రోజుల్లో ఫ్యాక్టరీలో 41,200 టన్నుల చెరకు గానుగ ఆడగా, 8.45 శాతం సరాసరి రికవరీతో 32,620 బస్తాల పంచదార దిగుబడి సాధించారు. అలాగే 1,785 టన్నుల మొలాసిస్ వచ్చింది. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ఎండీ వి.ఎస్.నాయుడు మాట్లాడుతూ, ఈ ఏడాది వాతావరణం అనుకూలించినందున మెరుగైన రికవరీ సాధ్యమవుతోందన్నారు. దీనికితోడు చెరకు రస నాణ్యతను జాగ్రత్తగా పరిశీలించిన తరువాతనే రైతుకు చెరకు కటింగ్ ఆర్డర్ ఇస్తున్నామన్నారు. ఫ్యాక్టరీకి డిసెంబరు 15వ తేదీ వరకు చెరకు సరఫరా చేసిన రైతులకు మొదటి పేమెంట్‌ను వారం రోజుల్లోగా జమ చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు రూ.4 కోట్లు సిద్ధం చేస్తున్నామని ఎండీ తెలిపారు.


కన్వేబెల్టుపై వేస్తున్న చెరకు గడలు

అనకాపల్లికి సీఎం నూతన సంవత్సర కానుక

అమృత పథకంలో రూ.125 కోట్లు మంజూరు

ఏడాదిలోగా ఇంటింటికీ సురక్షిత తాగునీరు

అనకాపల్లి టౌన్, జనవరి 2: అనకాపల్లి పట్టణ ప్రజలు ఆది నుంచి శారదానది నుంచి వచ్చే నీటిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వర్షాలు కురిస్తే జీవీఎంసీ తాగునీటి విభాగం అధికారులు శారదా నుంచి నీటిని పంపింగ్ చేసేటప్పుడు రంగు మారిపోయి కుళాయిల ద్వారా ఎర్రగా రావడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శారదానది నుంచి ఊటబావుల ద్వారా లభించే నీటిని శుభ్రం చేయడానికి చర్యలు చేపట్టకపోవడంతో గత్యంతరం లేక ఆ నీటితోనే కాలం గడుపుతున్నారు. పట్టణంలోని పైపులైన్లు అన్ని అధ్వానంగా మారాయి. చాలా చోట్ల పైపులైన్లు డ్రైనేజికి ఆనుకొని, డ్రైనేజీలోపుగా ఉండడంతో దెబ్బతిన్న పైపులైన్లల్లో మురికినీరు కలిసిపోయి తాగునీరు కలుషితమవుతున్న సందర్భాలు ఉన్నాయి. ఈ సమస్యను ప్రజా ప్రతినిధుల ద్వారా తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అమృత పథకాన్ని జీవీఎంసీ పరిధిలోని అనకాపల్లి జోన్‌కు మంజూరు చేశారు.

తొలి విడత రూ.12.5 కోట్లు విడుదల

అమృత పథకం కింద మంజూరు చేసిన 25 కోట్లలో తొలి విడతగా రూ.12.5 కోట్లు విడుదల కానున్నాయి. ఈ నిధులతో పట్టణంలో ప్రస్తుతం ఉన్న పైపులైన్లను పూర్తిగా తొలగించనున్నారు. వాటి స్థానంలో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా పక్కా పైపులైన్లు ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా శారదానది నుంచి వచ్చే నీటిని మినరల్ వాటర్‌కు మించే స్థాయిలో పరిశుభ్రంగా తయారు చేసేందుకు అధునాతన పరికరాలు కూడా ఏర్పాటు చేయనున్నారు. ఏడాదిలగా పనులు పూర్తి చేసేలా ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. అలాగే రెండో విడత కూడా మంజూరు కానున్న నిధులత అనకాపల్లి జోనల్ పరిధిలోని ప్రజలందరికీ పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఏదేమైన నూతన సంవత్సరం రోజున ముఖ్యమంత్రి ఈ పథకం అనకాపల్లికి వర్తింపజేయడం పట్ల సంతోషం హర్షం వ్యక్తమవుతోంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి పట్టణ ప్రజలకు నూతన సంవత్సర కానుకను ప్రకటించారు. అనకాపల్లి ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులకు చెక్ పెడుతున్నారు. భవిష్యత్తులో ఈ సమస్య ఉండకుండా చేసేందుకు అమృత పథకం ద్వారా రూ.125 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో ఏడాదిలోగా ఇంటింటికీ సురక్షితమైన తాగునీరు అందించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు.



సీఎం స్పందన హర్షణీయం: ఎమ్మెల్యే

రాష్ట్రంలో ఏ ప్రాంతానికి లేని విధంగా ముఖ్యమంత్రి జీవీఎంసీ పరిధిలోని అనకాపల్లి జోన్‌కు ఈ నిధులు కేటాయించడం హర్షణీయమని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. జీవీఎంసీ పరిధిలో 70 కిలోమీటర్ల మేర అండర్ గ్రౌండ్ హెచ్‌డీపీ పైపులైన్ వేస్తామన్నారు. పైపులైన్లు పాడైన చోట కొత్తవి అమరుస్తామని చెప్పారు. రాష్ట్రంలో నాగార్జున కన్‌స్ట్రక్షన్‌కు ఎంతో మంచి పేరుందని, ఆ సంస్థ చేపట్టే అమృత పథకం పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయి ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

రికార్డు స్థాయిలో బెల్లం లావాదేవీలు

అత్యధికంగా 42,581 బెల్లం దిమ్మలు రాక

అనకాపల్లి టౌన్, జనవరి 2: స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో మంగళవారం రికార్డు స్థాయిలో బెల్లం లావాదేవీలు జరిగాయి. ఈ సీజన్‌లో అత్యధికంగా లావాదేవీలు జరగడం ఇదే ప్రథమం. మంగళవారం 42,581 బెల్లం దిమ్మలను రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చి లావాదేవీలు జరిపించారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు అత్యధికంగా గత నెల 26వ తేదీన 21,279 బెల్లం దిమ్మలను రైతులు తీసుకువచ్చి లావాదేవీలు జరిపించారు. ఆ తరువాత అత్యధికంగా మంగళవారం లావాదేవీలు జరిగాయి. ఒక్కరోజే సుమారు రూ.రెండు కోట్ల 55 లక్షల లావాదేవీలు జరిగినట్టు అంచనా. అయితే గత నెల 26వ తేదీన బెల్లం ధరలు స్వల్పంగా తగ్గడంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 26న ఒకటో రకం వంద కిలోలు 3670 రూపాయలకు పలకగా, నల్లబెల్లం 2960 రూపాయలకు పలికింది. ఇదే బెల్లం మంగళవారం ఒకటో రకం 3560 రూపాయలు, నల్లబెల్లం 2970 రూపాయలకు పలికింది. నల్ల బెల్లం పది రూపాయలు పెరిగినా, ఒకటో రకం 110 రూపాయల ధర తగ్గిపోవడంతో రైతులు కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆది, సోమవారాలు మార్కెట్ సెలవు కావడంతో మంగళవారం అత్యధికంగా లావాదేవీలు జరిగాయని మార్కెట్ కమిటీ అధికారులు చెబుతున్నారు.


బెల్లం దిమ్మలతో నిండిపోయిన ప్లాట్‌ఫారం

5న నర్సీపట్నంలో సీఎం పర్యటన

5వ తేదీ సదరం వైద్య శిబిరం వాయిదా

ఆర్అండ్‌బీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, జనవరి 2: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 5వ తేదీన నర్సీపట్నం నియోజకవర్గంలో పర్యటించే అవకాశం ఉందని రాష్ట్ర ఆర్అండ్‌బీశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ, నర్సీపట్నం మండలంలోని ధర్మసాగరం లేదా నాతవరం మండలం గునుపూడి గ్రామాల్లో జరిగే జన్మభూమి సభలో సీఎం పాల్గొనవచ్చునని చెప్పారు. ఒకట్రెండు రోజుల్లో ముఖ్యమంత్రి పర్యటన ఖరారవుతుందని ఆయన తెలిపారు. ఈ పర్యటన దృష్ట్యా నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించదలచిన సదరం వైద్య శిబిరాన్ని వాయిదా వేశామని, మరలా ఎప్పుడు నిర్వహించేది ప్రకటిస్తామని మంత్రి పేర్కొన్నారు.

బాక్సైట్ గనులను లూటీ చేయడమే అభివృద్ధా..?

మావోయిస్టు గాలికొండ కార్యదర్శి గోపీ

చింతపల్లి డీఎస్పీ అనిల్‌ను ప్రశిస్తే లేఖ

గూడెంకొత్తవీధి: బాక్సైట్ గనులను లూటీ చేయడం, ఆదివాసీలకు చెందాల్సిన కాఫీ తోటలను ఏపీఎఫ్‌డీసీకి అప్పగించడమే అభివృద్ధా..? అని చింతపల్లి డీఎస్పీ అనిల్‌ను సీపీఐ మావోయిస్టు గాలికొండ ఏరియా కమిటీ కార్యదర్శి గోపీ ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం జీకే వీధి విలేకరులకు ఆయన పేరులో లేఖ అందింది. లేఖలో పేర్కొన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్ద భవనాల్లో ఉంటూ, ఎర్రబుగ్గ కారులో తిరుగుతున్న డీఎస్పీ అనిల్‌కి, అదివాసీ పీడిత ప్రజల బాధలు ఏం అర్థం కాగలన్నారు. ప్రతి రోజూ మీడియా ముందు ఆదివాసీలను అభివృద్ధి చేసే ఛాంపియన్లు తామే అన్నట్టుగా ఫోజులిస్తూ గావు కేకలు పెడుతున్నారన్నారు. ఆదివాసీలకు ఏం కావాలో తెలియని డీఎస్పీ అభివృద్ధి కోసం మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఆదివాసీ ప్రజలు సాగు చేసుకుంటున్న సప్పర్ల, ఆర్వీనగర్, రంపుల, పెదవల ప్రాంతాల్లోనున్న కాఫీ తోటలను బలవంతంగా లాక్కొని ఏపీఎఫ్‌డీసీకి అధికారులకు అప్పగించడం, ఆదివాసీ ప్రజలను వెట్టిచాకిరి కూలీలుగా మార్చడమేనా అభివృద్ధా అని ప్రశ్నించారు. ఐదు మీటర్ల రహదారులు, సెల్‌టవర్ల పేరుతో అభివృద్ధి అంటూ ఆదివాసీ యువతను మభ్యపెడుతున్నారన్నారు. ఆదివాసీ పీడిత ప్రజలపై జరుగుతున్న మిషన్-2018 దాడులకు వ్యతిరేకంగా మేధావులు, విద్యార్థులు గళం విప్పాలని లేఖలో గోపీ పిలుపునిచ్చారు.



మావోయిస్టులు పంపిణీ లేఖ.

బూసిపుట్టులో మావోల బ్యానర్లు

ముంచంగిపుట్టు, జనవరి 2: మండలంలోని మారుమూల బూసిపుట్టు పంచాయతీ కేంద్రంలో మంగళవారం మావోల పేరిట బ్యానర్లు వెలిశాయి. వారపుసంత ప్రాంగణంలో చెట్టు వద్ద దుకాణాల వద్ద సీపీఐ మావోయిస్టు పేరిట బ్యానర్లు కట్టారు. 17వ పీఎల్‌జీపీ ఆవిర్భావ వారోత్సవాలను గ్రామ గ్రామాన జరుపుకొందాం... యువతి యువకుల్లారా ప్రజా విముక్తి కోసం పోరాడండి... గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేద్దాం... ప్రజా యుద్ధంలో అమరులైన పీఎల్‌జీపీ యోధులకు జోహార్లు అర్పిద్దాం.. అని ఆ బ్యానర్‌లో పేర్కొన్నారు. కాగా, ఈ బ్యానర్లను చూసి వ్యాపారులు తొందగా ఇంటిబాట పట్టారు.

అరకులోయ
నియోజకవర్గం

అరకులోయ - ముంచంగిపుట్టు - అనంతగిరి - హుకుంపేట - డుంబ్రిగుడ - పెదబయలు

యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

డుంబ్రిగుడ, జనవరి 2: మండల కేంద్రంలోని యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పీటీసీ సభ్యురాలు కుజ్జమ్మ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విధుల పట్ల అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా నాయకులు మహేశ్వరరావు, కన్నయ్య మండల నాయకులు సంజీవరావు, గాసన్న పాల్గొన్నారు.

వార్తలు


గెమ్మెలి కుజ్జమ్మ(75)

పింఛను అందక వృద్ధ మహిళ పాట్లు

డుంబ్రిగుడ, జనవరి 2: మండలంలోని పోతంగి పంచాయతీ కొత్తవలస గ్రామానికి చెందిన గెమ్మెలి కుజ్జమ్మ(75)కు పింఛను అందడం లేదు. భర్త లేకపోవడంతో కొడుకుల వద్ద ఉంటున్న ఈ గిరిజన మహిళకు పింఛను వర్తింప చేయాల్సి ఉంది. అయినప్పటికీ అధికారులు సుముఖత చూపడం లేదు. మండల కేంద్రానికి అతి సమీపంలో ఉన్న కొత్తవలసలో ఇటువంటి వృద్ధ మహిళలకు పింఛన్లును కల్పించక పోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 55 సంవత్సరాలు దాటని వారికి తప్పుడు వయస్సు చూపించి పింఛన్లు అందజేస్తున్నారని.. నిజమైన వృద్ధాప్యంతో నడవటానికి వీలు లేకుండా గ్రామానికే పరిమితమైన వారి గోడు పట్టదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నారు.

పర్యాటకుల సందడి


వ్యూపాయింట్ వద్ద పర్యాటకులు

అరకు అర్బన్, జనవరి 2: అరకులోయ ఘాట్ రోడ్డులోని వ్యూపాయింట్ వద్దకు పర్యాటకుల తాకిడి అధికంగా ఉంది. మంగళవారం ఉదయం 11 గంటలైనా వాతావరణం ఎంతో చల్లగా ఉన్నప్పటికీ పర్యాటకులు బారులు తీరారు. ఆ ప్రాంతమంతా పర్యాటకుల వాహనాలతో రద్దీగా మారడంతో ఘాట్ రోడ్డులో కొంత సేపు ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. వ్యూపాయింట్ నుంచి ప్రకృతి అందాలు ఎంత చూసినా తనివి తీరలేదని పర్యాటకులు పేర్కొంటున్నారు. కొండలు, కోనలు, లోయలు తమకు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని.. అపురూప ప్రకృతి దృశ్యాలను కెమెరాల్లో బంధించామని తెలిపారు.

బోయలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు

జన్మభూమిలో ప్రజా సంఘాల డిమాండ్

అరకులోయ, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించేందుకు శాశనసభలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని గిరిజన సంఘం డిమాండ్ చేస్తోంది. దీనికి సంబంధించి చినలబుడు పంచాయతీ ప్రజలు చేసిన తీర్మానాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావుకు.. సంఘం రాష్ట్ర ప్రతినిధి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు కిల్లో సురేంద్ర అందజేశారు. చినలబుడు పంచాయతీ కేంద్రంలో మంగళవారం జన్మభూమి కార్యక్రమంలో ఈ వినతిపత్రం అందజేశారు. అలాగే పంచాయతీ పరిధిలో చినలబుడు, హట్టగుడ, మాలివలస, మాలసింగారం, తుడుము, బోడ్‌పోదోర్, మంజుగుడ గ్రామాలకు సంబంధించిన వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించకుండా కాంట్రాక్టర్లు డబ్బులు కాజేశారని ఆరోపించారు. తక్షణం లబ్ధిదారులకు సంబంధిత కాంట్రాక్టర్లతో మరుగుదొడ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. లేదా మరుగుదొడ్లు నిధులు లబ్ధిదారులకు అందజేసి.. నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవోకి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా చినలబుడు, తుర్రాయిగుడ, కర్రాయిగుడ, తుడుము, పకనకుడి గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో చినలబుడు సర్పంచ్ పూర్ణ, గిరిజన సంఘం ప్రతినిధులు ఉన్నారు.


ప్రభుత్వ విప్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఏపీ గిరిజన సంఘం ప్రతినిధులు

సీపీఎం డిమాండ్

డుంబ్రిగుడ, జనవరి 2: బోయ వాల్మీకులను ఎస్టీల్లో చేర్చవద్దని సీపీఎం మండల కార్యదర్శి దయానిధి మంగళవారం డిమాండ్ చేశారు. ఎస్టీలతో మమేకమై గిరిజనులతో జీవనం సాగిస్తున్న కొండ కుమ్మర్లను ఎస్టీ జాబితాలో చేర్పించాలన్నారు. ఇదే అంశమై అరకులో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతంలో ఉన్న 33 ఎస్టీ కులాలకు ఎటువంటి ఉద్యోగాలు లేక కొట్టుమిట్టాడుతుంటే ఓటు బ్యాంకు కోసం గిరిజనేతరులైన బోయలను ఎస్టీజాబితాలో చేర్పిస్తే అసలైన గిరిజనులు నష్టపోతారన్నారు. అరకు సర్పంచ్ వెంకటరాజు బోయలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దంటూ తీర్మానపత్రాన్ని ఏపీడీ లచ్చన్నకు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సూర్యనారాయణ, గసాభా సర్పంచ్ సురేష్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


ఏపీడీకి వినతి అందిస్తున్న సీపీఎం నాయకుడు దయానిధి

అరకును అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరావు
రూ. కోటి 40 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

అరకుకూరల్, జనవరి 2: అందాల ఆంధ్రాఊటీ అరకులోయను అభివృద్ధి చేయటమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక మ్యూజియం ముందర నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, ఐటీడీఏ పీవో పట్టన్‌శెట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యాటక పరంగా అరకులోయ అభివృద్ధి చేయడం కోసం ఐటీడీఏ నిధులతో మ్యూజియం ముందర షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. 26 దుకాణాలతో కూడిన షాపింగ్ కాంప్లెక్స్‌ను రూ. కోటి 40 లక్షలు ఐటీడీఏ నిధులతో నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా అండర్ పార్కింగ్ చేసుకునేందుకు వీలుగా ఈ షాపింక్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా నిరుద్యోగ యువతకు ఉపాధిగా ఉంటుందన్నారు. అలాగే అరకులోయకు హెలిటూరిజం కావాలని కోరడం జరిగిందని, నియోజవర్గంలో ఎన్టీఆర్ గృహాలు 5 వేల మంది లబ్ధిదారులకు అందిచామన్నారు. పర్యాటకపరంగా అభివృద్ధి చేయడానికి సీఎం రూ.163 కోట్లు నిధులు మంజూరు చేశారని, ఈ నిధులతో తహసీల్దార్ కార్యాలయం నుంచి అల్లూరి సీతారామరాజు స్కూలు వరకు నాలుగురోడ్లు నిర్మాణ పనులు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. అందాల అరకులోయ రూపు రేకలు పూర్తిగా మారిపోతాయని పేర్కొన్నారు. అలాగే వెంకటేశ్వర దేవాలయం నిర్మాణానికి టీటీడీ దేవాలయం వారు స్థల పరిశీలన కూడా చేయడం జరిగిందని, అయితే ప్రభుత్వ స్థలం లేదని, ఉన్న స్థలాలు కబ్జాలకు గురవుతున్నయన్నారు. పాలిథిన్ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యే సర్వేశ్వరరావు, పాడేరు పీవో రవి పట్టన్‌శెట్టి కొబ్బరి కాయ కొట్టి పూజను ప్రారంభించారు. అలాగే శిలాఫలకాలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాడేరు ఆర్డీవో వేణుగోపాలరావు, అరకులోయ ప్రత్యేకాధికారి ప్రభాకరరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ శ్రీనివానరావు, డీఈ వంశీకృష్ణ, సీఐ వెంకీ నాయుడు, ఏంపీపీ అరుణకుమారి, వైస్ ఏంపీపీ పొద్దు అమ్మన్న, పెదలబుడు సర్పంచ్ ఎస్ గులాబీ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు

పెదలబుడులో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

అరకులోయ, జనవరి 2: ముఖ్యమంత్రి దత్తత గ్రామ పంచాయతీ కేంద్రం పెదలబుడులో.. చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. మంగళవారం డీఆర్ డిపోలో కార్డుదారులకు ఉచితంగా ఆరు రకాల సరుకులున్న బ్యాగ్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు పెట్టెల దాసుబాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమ గ్రామ పంచాయతీనే దత్తత తీసుకోవడంతో గ్రామాలు అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చెందాయన్నారు. దత్తత తీసుకోవడంతో పాటు వరాలు ఇచ్చి వాటికి నిధులు కోట్లు రూపాయులు మంజూరు చేశారన్నారు. ముఖ్యమంత్రి కి పెదలబుడు ప్రజానీకం ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్డుదారులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ముంచంగిపుట్టు, జనవరి 2: ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు కె.బలరాం అన్నారు. మంగళవారం స్థానిక జీసీసీ డీఆర్‌డిపో ద్వారా సంక్రాంతి కానుకలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతీ పేదవాడికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయని అన్నారు. సంక్రాంతి పండగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉచితంగా ఆరు రకాల సరుకులను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి.పద్మ, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు జి.రామ్మూర్తి, ఎ.తిరుపతిరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యాక్షురాలు కె.పద్మ, సర్పంచ్ రుక్మంధర్, జీసీసీ మేనేజర్ ఎస్.మోహన్, సీనియర్ అసిస్టెంట్ ఎస్.బంగారయ్య, గొడౌన్ ఇన్‌చార్జి చంద్రశేఖర్, సుజనకోట సర్పంచ్ సేల్స్‌మేన్‌లు నీలకంఠం, హేమలత, తదితరులు పాల్గొన్నారు.



పెదలబుడు, ముంచంగిపుట్టు ప్రాంతాలలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

ఆంధ్రజ్యోతి 5
విశాఖపట్నం • బుధవారం
3 జనవరి 2018
www.andhrajyothy.com

అరకులోయ
నియోజకవర్గం

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం

అనంతగిరిరూరల్: మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతంగా నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో రమేష్ రామన్ అన్నారు. మంగళవారం ఆయన రొంపల్లి పంచాయతీ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. శతశాతం సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా తీర్చిదిద్దేదుకు యుద్ధప్రాతిపదికన మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఆ యన వెంట ఐసీడీఎస్ పీవో శారద పశువైద్యాధికారి అనిల్, వ్యవసాయాధికారి పావని డిప్యూటీ తహసీల్దార్ మురళి పాల్గొన్నారు.

వార్తలు


గిర్లిగుడ గ్రామంలో అద్దెకు కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం

అద్దె భవనంలో అంగన్‌వాడీ కేంద్రం

అరకురూరల్, జనవరి 2: మండలంలోని బస్కీ పంచాయతీ పరిధిలో గల గిర్లిగుడ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం లేక అద్దె భవనం నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి గ్రామలో అయిదు సెంట్లు స్థలం కేటాయించినప్పటికీ, ఆ స్థలం సరిపోవడం లేదని ఐసీడీఎస్ పీవో పేర్కొన్నారన్నారు. దీంతో గ్రామంలోని చిన్నారులు స్థలం లేక ఆడుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. అద్దె భవనాల్లో నిర్వహించడం తోపలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ విషయమై మండల స్థాయి అధికారులకు విన్నవించుకున్నా నిధులు ఉన్నాయని చెబుతున్నారు తప్పా, నిర్మాణాలపై దృష్టి సారించడం లేదన్నారు. భవన నిర్మాణానికి నిర్లక్ష్యం వహిస్తున్నారు తప్పా కార్యరూపంపై చర్యలు చేపట్టడంలేదన్నారు. కావునా సంబంధిత అధికారులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణంపై అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

• ఎమ్మెల్యే కిడారి భరోశా

అరకులోయ, జనవరి 2: విద్యుత్ ఘాతంతో మృతి చెందిన గరడగుడ గ్రామ యువకుడు వంతల మోహనరావు కుటుంబాన్ని ఆదుకుంటామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు భరోశా ఇచ్చారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి, ఐటీడీఏ పీవో తరపు నుంచి ఆర్థికసాయం అందిస్తామని హామీ ఇచ్చారు. సోమవారం ఉదయం గరడగుడలో తాగునీటి పథకానికి సంబంధించిన పంప్‌హౌస్ మోటారు వేసేందుకు వెళ్లిన మోహనరావు విద్యుత్ ఘాతంతో మృతి చెందారు.

అంతకు ముందు.. తాగునీటి పథకం నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ శాఖల నిర్లక్ష్యం కారణంగా యువకుడు మృతి చెందాడని ఏపీ గిరిజన సంఘం, సీఐటీయూ ప్రతినిధులు ఆరోపించారు. మృత్యువాత పడ్డ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలన్న డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు శవ పరీక్షా కేంద్రం వద్ద ధర్నాను చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కిడారి, ఐటీడీఏ పీవో రవిపట్టన్ శెట్టితో కలిసి ధర్నా చేపడుతున్న ఏరియా ఆస్పత్రి శవ పరీక్ష కేంద్రానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కిడారి


డుంబ్రిగుడలోమాట్లాడుతున్న ప్రత్యేకాధికారి లచ్చన్న


హుకుంపేటలో చంద్రన్న బీమా పథకం పత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సత్యమాధవి

అన్ని సమస్యలు జన్మభూమితో పరిష్కారం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు • చంద్రన్న బీమాలో అర్హులందరూ చేరాలని పిలుపు

అరకురూరల్, జనవరి 2: జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని.. ప్రభుత్వ విప్, అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని చినలబుడు పంచాయతీ కేంద్రంలో ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

చినలబుడు పంచాయతీలో 14 గ్రామాల్లో 53 మహిళా సంఘాలకు పసుపు కుంకుమ ద్వారా రూ.14లక్షలు 90వేలు 2016-17 ఏడాదికి అందించామన్నారు. అలాగే ఈ ఏడాది రూ.15 లక్షలు రూ.90 వేలు ప్రతిపాదించామన్నారు. అలాగే పంచాయతీ పరిధిలో నూతన పింఛను మంజూరుకు 16 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. తాగునీటి సరఫరా 11 గ్రామాలకు పూర్తిస్థాయిలో ఉందని, మరో 3 గ్రామాలకు అందించాల్సి ఉందన్నారు. చంద్రన్న బీమా పాలసీ పథకంలో అందరూ చేరలన్నారు. దీంతో బీమా సౌకర్యం లభిస్తుందని సూచించారు. వ్యక్తిగత మరుగు దొడ్లు పంచాయతీలో 285 పూర్తి చేశామని, మరో 225 మరుగుదొడ్లు పూర్తి చేయాల్సి ఉందన్నారు.

చినలబుడు సర్పంచ్ పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ.. పంచాయతీలో తాగునీరు పూర్తి స్థాయిలో లేదని, చెక్‌డ్యామ్ మరమ్మతులు చేయాలలని, పూర్తిస్థాయి పాఠశాల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. దీంతో ఐటీడీఏ పీవో రవిపట్టన్‌శెట్టి స్పందించి చర్యలు చేపడుతున్నామన్నారు. ఎంపీడీవో మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పాడేరు ఆర్డీవో వేణుగోపాలరావు, ప్రత్యేకాధికారి ప్రభాకరరావు, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్, సీడీపీవో ఉమా, ఏటీడబ్ల్యూవో బొంజుబాబు, ఎంఈవో భారతీ రత్నం, ఎంపీపీ అరుణకుమారి, వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, చినలబుడు సర్పంచ్ పూర్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.


ముంచంగిపుట్టులో సీమంతాలు చేస్తున్న ప్రజాప్రతినిధులు


రొంపల్లిలో రేషన్ కార్డులకోసం నిలదీస్తున్న గిరిజనులు

అధికారులను నిలదీసిన గిరిజనులు

డుంబ్రిగుడ, జనవరి 2: గతంలో నిర్వహించిన జన్మభూమిలో సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలను సమర్పించామని.. కానీ ఆ సమస్యలు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని కొల్లాపుట్టు గిరిజనులు అధికారులను నిలదీశారు .మండలంలోని కొల్లాపుట్టు, సాగర, అరకు, కొర్రాయి పంచాయతీ కేంద్రాల్లో జన్మభూమి కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు స్పందిస్తూ రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని విన్నవించుకున్నా నేటికీ ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. కాగా అరకులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేకాధికారి, ఏపీడీ లచ్చన్న మాట్లాడుతూ.. గిరిజనులు అందించే వినతుల ద్వారా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాబుసుందరం, ఇన్‌చార్జి ఎంపీడీవో మీనాకుమారి, సర్పంచ్‌లు వెంకటరావు, లక్ష్మీ, గంగాధర్, మండల అధికారులు, కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

హుకుంపేటలో..

హుకుంపేట, జనవరి 2: మండలంలోని అండిభ, భీమవరం, అడ్డుమండ, బారామసి పంచాయతీల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. అండిభ, భీమవరం పంచాయతీల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ తమర్బ సత్యమాధవి హాజరయ్యారు. అలాగే అడ్డుమండ, బారామసి పంచాయతీల్లో నిర్వహించిన జన్మభూమిలో మండల ప్రత్యేకాధికారి, హౌసింగ్ ఈఈ కూర్మినాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. . తహసీల్దార్ మాట్లాడుతూ, భూమి, రేషన్, విద్యార్థుల సర్టిఫికెట్లకు సమస్యలు మీసేవా కేంద్రాల ద్వారా పరిష్కారిస్తామన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకుడు శెట్టి లక్ష్మణుడుకు నాయకులు కంబిడి రాంబాబు, ఎంపీటీసీ గోపాల్ రావు, మండల అధ్యక్షుడు తులసీరావు, కర్రినాయుడు తదితరులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మహేష్, కామేశ్వరరావు, ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఎంఈవో రామచంద్రరావు, ఈవోపీఆర్డీ ఉషారాణి, సీడీపీవో నాగమణి, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ రమేష్, కాఫీ, విద్యుత్, వెలుగు, పొరెస్టు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టులో

ముంచంగిపుట్టు, జనవరి 2: మండలంలోని జోలాపుట్టు, మాకవరం పంచాయతీల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని మండల అధికారులు నిర్వహించారు. ఎంపీడీవో ప్రభాకర్ ఆధ్వర్యంలో మాకవరంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎంపీపీ పద్మ మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. మాకవరం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు కె.పద్మ, మండల ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

పెదబయలులో..

పెదబయలు, జనవరి 2: మండలంలోని లక్ష్మీపేట, అడుగులపుట్టు, పోయిపల్లి, బొండాపల్లి పంచాయతీల్లోని మండల ప్రత్యేకాధికారి జి.త్రినాథరావు ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ ఎస్.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం రేషన్ కార్డులు, పింఛన్లు గతంలో కంటే ప్రస్తుతం వెంటనే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్నారు. అనంతరం చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్నబాబు, మాజీ ఎంపీపీ కొండయ్య, సర్పంచ్ కమలమ్మ ఎంపీటీసీ సభ్యుడు కృష్ణరావు, మాజీ సర్పంచ్ టి.త్రినాథ్, జీసీసీ మేనేజర్ వెంకటేష్, తహసీల్దార్ సుధాకర్, ఎంఈవో కె.సింహాచలంతో పాటు పలువురు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు మంజూరు చేయరేం

అనంతగిరిరూరల్, జనవరి2: రొంపల్లి పంచాయతీలో ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు కాకపోవడంపై స్థానిక గిరిజనులు అధికారులను నిలదీశారు. మండలంలో మంగళవారం నుంచి ప్రారంభమైన జన్మభూమి -మాఊరు గ్రామసభలు నిర్వహించారు. మొదటి రోజు తహసీల్దార్ జయప్రకాశ్ ఆధ్వర్యంలో అధికారుల బృందం అనంతగిరిలో, ఎంపీడీఓ రమేష్‌రామన్ అధికారుల బృందం రొంపల్లి పంచాయతీ పరిధిలో ఈకార్యక్రమాన్ని నిర్వహించాయి.

రొంపల్లి పంచాయతీ పరిధిలో సుమారు వంద కుటుంబాలకు రేషన్ కార్డులు లేవని ఏఒక్కరికి నూతనంగా కార్డుల మంజూరు కాకపోవడం ఏంటని అధికారులను ప్రశ్నించారు. కొన్ని పంచాయతీల్లో సాంకేతిక సమస్యల వల్ల మంజూరు కాలేదని త్వరలో మంజూరవుతాయని డిప్యూటీ తహసీల్దార్ మురళి తెలిపారు. పంచాయతీ పరిధిలోని కరకవలస గ్రామంలో గిరిజనుల భూములపై మాజీ సైనికులు కాజేసేందుకు చూస్తున్నారని, వారినుంచి రక్షణ కావాలనిస్థానికులు కోరారు. మంచినీటి వసతి లేని గ్రామాలకు మంచినీటి పథకాలు మంజూరు చేయాల్సిన్నరు. ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జెడ్పీ ఉపాధ్యక్షులు కొట్యాడఅప్పారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో శారద, వ్యవసాయాధికారి పావని, పీఆర్ ఏఈ భరణి, పశువైద్యాధికారి అనిల్, స్థానిక సర్పంచ్ పైడితల్లి, ఎంపీటీసీ శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

డెక్కాపురం గ్రామానికి రహదారి ఏర్పాటుచేయాలి

అనంతగిరి పంచాయతీ పరిధి డెక్కాపురం గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరారు. స్థానిక సర్పంచ్ నీలవేణి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమిలో పలు సమస్యలపై ప్రస్తావించారు. బోయవాల్మీకులను ఎస్‌టిజాబితాలో చేర్చవద్దని తీర్మానించారు. అనంతగిరి పెద్దూరు వంతెన మంజూరు చేయాలని, జూనియర్ కళాశాలలో ప్రహరీ నిర్మాణంతో పాటు వసతి గృహానికి నిదులు మంజూరు చేయాలని స్థానిక ఎంపీటీసీ గంగరాజు కోరారు. క్రీడా మైదానానికి ఎంఎన్‌ఆర్ఈజీఎస్ నిదులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైడితల్లి, ఎస్ఎఫ్‌సీ డైరక్టర్ బూర్జలక్ష్మి, ఎంఈఓ వెంకటరావు, ఏఈలు మాణిక్యం, అప్పలనాయుడు పాల్గొన్నారు.

అట్టహాసంగా జన్మభూమి

అవీ.... ఇవీ...



2 నుంచి 9 గంటల వరకు టీయూ-142

విశాఖపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): బీచ్‌రోడ్డులోని టీయూ-142 యుద్ధ విమాన మ్యూజియంలోకి బుధవారం నుంచి ప్రతిరోజూ మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు సందర్శకులను అనుమతిస్తామని వుడా వీసీ బసంత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

అర్జీలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశం

విశాఖపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జన్మభూమి-మాఊరు సభల్లో అందుతున్న ఫిర్యాదులను వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మొదటి రోజు జరిగిన జన్మభూమి సభల తీరును సమీక్షించారు. మండల ప్రత్యేకాధికారుల బృందం విధుల పట్ల అలసత్వం వహించకుండా పని చేయాలన్నారు. గ్రామ సభల్లో స్వీకరించిన ఫిర్యాదులను ఫారం-ఎ, బీలను ఏ రోజుకా రోజు అప్‌లోడ్ చేయలన్నారు. ఫొటోలను విలేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో పెట్టాలని సూచించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల ఐదున నర్సీపట్నం నియోజకవర్గం ధర్మసాగరం రానున్నారని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ప్రత్యేకాధికారి వైవీ అనురాధ, సీపీవో రామశాస్త్రి, ఎన్ఐసీ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పోలవరంతో ఉత్తరాంధ్ర సస్యశ్యామలం

నక్కపల్లి, జనవరి 2: పోలవరం ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా సాగుతున్నదని, ఇది పూర్తయితే గోదావరి నీటితో ఉత్తరాంధ్ర సస్యశ్యామలం అవుతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. నక్కపల్లి జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం ఉదయం ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా విశాఖ జిల్లాకు నీరందుతుందని, దీని పనులను త్వరితగతిన చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు చురుగ్గా జరుగుతుంటే, విపక్షాలు పసలేని విమర్శలు, అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని యనమల విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో విపక్షాలకు చిత్తశుద్ధి లేదని, ఇటువంటి పార్టీలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత మాట్లాడుతూ, నియోజకవర్గంలో భారీ తాగునీటి ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు సత్వరమే మంజూరు అవుతున్నాయంటే అందుకు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడి సహకారమే కారణమని అన్నారు. నక్కపల్లిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, సీహెచ్‌సీని 50 పడకల ఆస్పత్రి లేదా ట్రామా సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయాలని మంత్రి కోరారు. దీనిపై స్పందించిన ఆయన, పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ వుంటుందని అన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి యనమల రామకృష్ణుడు

జిల్లా జాయింట్ కలెక్టర్ సృజన మాట్లాడుతూ, ఏ సమస్యకు సంబంధించి అయినా సరే జన్మభూమి సభలో అర్జీ అందజేసి, రశీదు తీసుకోవాలని, అప్పుడే ప్రభుత్వ అధికారుల్లో జవాబుదారీతనం వుంటుందని చెప్పారు. అంతకుముందు మంత్రి యనమల జ్యోతి ప్రజ్వలన చేసి జన్మభూమి-మాఊరు సభను ప్రారంభించారు. సీఎం సందేశాన్ని ఎంఈవో డీవీడీ ప్రసాద్ చదివారు. ఈ సందర్భంగా జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పిడుగు ఉమామహేశ్వరరావు, తహసీల్దార్లు రాణీ అమ్మాజీ, వేణుగోపాల్, నక్కపల్లి సర్పంచ్ వీసం వెంకటలక్ష్మి, ఎంపీపీలు ఏజర్ల వినోద్‌రాజు, లావణ్య, జడ్పీటీసీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, రాగిని వెంకట రమణ, జన్మభూమి మండల కమిటీ ప్రతినిధులు కురందాసు నూకరాజు, వెలగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లిలో జన్మభూమి సభకు హాజరైన ప్రజలు

డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు



విద్యార్థినికి స్కాలర్‌షిప్ మంజూరు పత్రం అందజేస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

నాతవరం, జనవరి 2: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో డ్వాక్రా మహిళలకు రూ.77 కోట్ల వడ్డీలేని రుణాలు అందించనున్నామని, వీటిలో రూ.7.5 కోట్లను నర్సీపట్నం నియోజకవర్గానికి ఇస్తున్నామని ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి సిహెచ్.అయ్యన్నపాత్రుడు చెప్పారు. మంగళవారం మండలంలోని డి.యర్రవరం గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 5వ తేదీన ధర్మసాగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా డ్వాక్రా మహిళలకు రుణాలు అందిస్తారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 46 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, జన్మభూమి కార్యక్రమంలో ద్వారా మరో 5 లక్షల మందికి పింఛన్లు ఇవ్వనున్నామన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి ప్రజలందరూ తెలుసుకునేందుకే జన్మభూమి సభలు నిర్వహిస్తున్నట్టు మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు సముచిత ప్రాధాన్యం ఇస్తున్నారని, ప్రజలు తమ ప్రభుత్వానికి అండగా నిలవాలని అయ్యన్నపాత్రుడు కోరారు. నాతవరం మండలానికి 403 రేషన్‌కార్డులు మంజూరు చేశామని, నాతవరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని చెప్పారు. పింఛన్‌లను అక్రమంగా పొందడానికి కొంతమంది ఆధార్‌కార్డుల్లో వయసును మార్చేస్తున్నారని, ఈ అక్రమాలు మీ సేవా కేంద్రాల్లో జరుగుతున్నాయని, దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, చంద్రన్న బీమా సొమ్ము పత్రాలను పంపిణీ చేశారు. డీపీవో కృష్ణకుమారి, ఆర్డీవో సూర్యారావు, ఎంపీపీ సన్యాసిదేముడు, జడ్పీటీసీ సభ్యుడు సత్యనారాయణ, సర్పంచ్ లాలం అచ్చియ్యమ్మ, తహసీల్దార్ కనకారావు, ఎంపీడీవో యాదగిరేశ్వరరావు పాల్గొన్నారు.



డి.యర్రవరం జన్మభూమి సభకు హాజరైన ప్రజలు

గ్రామాల అభివృద్ధికే జన్మభూమి: గంటా

భీమునిపట్నం, జనవరి 2 : రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనింపజేయాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్టు మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కాపులుప్పాడలో ఐదో విడత జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో సమస్యలు ఎప్పటికపుడు పరిష్కారమై, ప్రజలు సుఖంగా జీవించాలని, సదుపాయాలు మెరుగుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. కొత్తగా అమలుచేస్తున్న ప్రధాని-చంద్రన్న బీమా ద్వారా నియోజకవర్గంలో ఇప్పటివరకూ రూ.1.5 కోట్ల పరిహారం చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి జిల్లా ప్రత్యేకాధికారి వైవీ అనురాధ, డీఆర్‌డీఏ పీడీ సత్యసాయిశ్రీనివాస్, భీమిలి



అంగన్‌వాడీ కార్యకర్తలకు సెల్‌ఫోన్లు అందజేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

ఎంపీపీ యరబాల కృష్ణవేణి, ఎంపీడీవో కె.హరిప్రసాదరావు, జడ్పీటీసీ ఎస్.అప్పారావు, కాపులుప్పాడ సర్పంచ్ నారు సంతోషికుమారి, ఎంపీటీసీ కె.గౌరి, టీడీపీ మండల అధ్యక్షుడు డీఏఎన్ రాజు, ఉపసర్పంచ్ బోర బంగారురెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీరపు రమణ, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

జిల్లాకు మరో 7,500 పింఛన్లు: కలెక్టర్

చోడవరం, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన 30 వేల పింఛన్లకు అదనంగా మరో 7,500 పింఛన్లను మంజూరు చేయనున్నదని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని అడ్డూరులో జరిగిన జన్మభూమి ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు వేల చొప్పున పింఛన్లు మంజూరు అయ్యాయని, అయితే అర్హులైన వారు ఇంకా ఎంతో మంది వున్నారని నేతలు చెప్పడంతో ప్రతి నియోజకవర్గానికి మరో 500 పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఎమ్మెల్యే, ఎండీవోలతో ఏర్పాటైన కమిటీల పర్యవేక్షణలో పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తగిన స్థాయిలో ప్రచారం జరగడం లేదని, ఎంతో ప్రయోజనకరమైన చంద్రన్న బీమా పథకంపై స్థానికులకు కనీసం అవగాహన లేకపోవవడం శోచనీయమని అన్నారు. జన్మభూమి సభలను మరింత మెరుగ్గా నిర్వహించేలా జన్మభూమి కమిటీలు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

జన్మభూమి దరఖాస్తులు 15 రోజుల్లోగా పరిష్కారం

జన్మభూమిలో ఇచ్చిన అన్ని అర్జీలు, ఫిర్యాదులను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తామని, వీటిని సీఎంతోపాటు జిల్లాస్థాయిలో తాను కూడా పరిశీలిస్తానని కలెక్టర్ చెప్పారు. జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకు పక్షం రోజుల్లో ఏదో ఒక పరిష్కారం ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జయప్రకాష్ నారాయణ, జన్మభూమి ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కేవీఎస్ రవి, ఈవోపీఆర్‌డీ ఆంజనేయులు, సర్పంచ్ నాగిరెడ్డి



చంద్రన్న బీమా పరిహారం మంజూరు పత్రాన్ని అందిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

కృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు దేముడమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన పరిహారం పత్రాలను కలెక్టర్ అందచేశారు.

సీఎం రాక రేపు

- విమానాశ్రయం నుంచి నేరుగా శ్రీకాకుళం జిల్లా పర్యటనకు చంద్రబాబునాయుడు
- రాత్రికి నగరంలో బస
- ఐదున నర్సీపట్నం మండలం ధర్మసాగరంలో జన్మభూమి సభకు హాజరు

విశాఖపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం విశాఖపట్నం రానున్నారు. గురు, శుక్రవారాల్లో శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

సీఎం పర్యటన వివరాలు

గురువారం మధ్యాహ్నం 11.45 గంటలకు గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 12 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు. 12.40 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలోని జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో బయలుదేరి ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. 4.30 గంటల వరకు జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి 4.40 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి 5.40 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు. సాయంత్రం ఆరు గంటలకు రోడ్డుమార్గంలో బయలుదేరి పోర్టు గెస్ట్ హౌస్‌కు చేరుకొని రాత్రి బస చేస్తారు.

5న ధర్మసాగరం...

నర్సీపట్నం మండలం ధర్మసాగరం పంచాయతీలో జరిగే 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమానికి శుక్రవారం సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు. విశాఖ పోర్టు గెస్ట్‌హౌస్ నుంచి ఉదయం తొమ్మిది గంటలకు రోడ్డుమార్గంలో బయలుదేరి 9.30 గంటలకు విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి ధర్మసాగరం వెళతారు. జన్మభూమి-మా ఊరు సభలో పాల్గొన్న అనంతరం మధ్యాహ్నం తిరిగి విశాఖ విమానాశ్రయానికి చేరుకొని గన్నవరం వెళతారు.

అర్హులకే రేషన్ కార్డులు

... మొదటి పేజీ తరువాయి

పరిశీలనలో తేలింది. ఇప్పటికే గులాబీ రంగు కార్డులు వున్నవారు ప్రభుత్వ గృహాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నట్టు గుర్తించారు. కొత్తగా వివాహం జరిగిన వారు, 60 ఏళ్లు దాటిన వృద్ధులు సైతం కొత్త కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. అయితే వీటిని వడపోత పోసిన పౌరసరఫరాల శాఖ అధికారులు సుమారు 12 వేల దరఖాస్తులను తిరస్కరించారు. గత ఏడాది నిర్వహించిన ప్రజాసాధికార సర్వేలో ఇప్పటికే రేషన్ కార్డులున్నవారి పేర్లు, ఆధార్ నంబర్లు, చిరునామాలను పౌరసరఫరాల శాఖ వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. వాటి ఆధారంగా రేషన్ క్కార్డుల కోసం అందిన దరఖాస్తులను పరిశీలించి 21 వేల మందికి ఐదో విడత జన్మభూమి సభల్లో కొత్త కార్డులను అందజేస్తున్నారు. ప్రజాసాధికార సర్వే వివరాలతో సరిపోల్చి 2,764 దరఖాస్తులను అనర్హులుగా తేల్చారు. 13,743 మంది దరఖాస్తుదారులు ఇప్పటికే మనుగడలో వున్న రేషన్ కార్డుల్లో పేర్లున్నవారు కావడంతో వారికి పాత కార్డు విభజన చేస్తామని, కొత్త కార్డు జారీ చేయబోమని పౌరసరఫరాల శాఖ అధికారులు చెప్పారు.

నక్కపల్లి ఐసీడీఎస్ భవనం ప్రారంభం

నక్కపల్లి, జనవరి 1: నక్కపల్లిలో రూ.53 లక్షలతో నిర్మించిన ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయ భవనాన్ని మంగళవారం రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి యనమల రామకృష్ణుడు ప్రారంభించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఆయన స్థానిక ఐసీడీఎస్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం భవనంలోకి ఆయన వెళ్లి అన్ని గదులను పరిశీలించారు. ఈ ప్రాజెక్టు పరిధిలో నక్కపల్లి మండలంతోపాటు, పాయకరావుపేట, ఎస్.రాయవరం మండలాలు ఉన్నాయని ఐసీడీఎస్ పీడీ చిన్మయిదేవి మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీ సృజన, సీడీపీవో శారదాదేవి, మండల ఇంజనీర్ భాస్కరరావు, పలువురు టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి యనమల, ఎమ్మెల్యే అనిత, జేసీ సృజన

ఘనస్వాగతం

పాయకరావుపేట నియోజకవర్గానికి మంత్రి హోదాలో తొలిసారిగా వచ్చిన యనమల రామకృష్ణుడుకు టీడీపీ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

సీపీఎం నేతలపై బైండోవర్

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు మంగళవారం పాల్గొన్న జన్మభూమి సభల్లో రభస జరగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. సభల్లో వాగ్వాదాలు, వివాదాలకు దిగుతున్న సీపీఎం నేతలను ముందస్తుగా పోలీసులు బైండోవర్ చేసి అదుపులోకి తీసుకున్నారు. సీపీఎం డివిజన్ కన్వీనర్ ఎం.అప్పలరాజు, మండల కన్వీనర్ పి. వెంకటస్వామి, పార్టీ నాయకులు కె.దాసు తదితరులను పోలీసులు సభా ప్రాంగణానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. సభ పూర్తయ్యే వరకూ వారిని స్టేషన్‌లోనే వుంచారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలు అప్పలరాజు, వెంకటస్వామి మాట్లాడుతూ ఇది అప్రజాస్వామ్యమని, సమస్యలపై వినతిపత్రాలను ఇచ్చేందుకు జన్మభూమి సభలకు వెళ్లడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.


పోలీసు స్టేషన్‌లో సీపీఎం నేతలు

అధికారిక సభా? పార్టీ సమావేశమా?

- అధికారులపై జేసీ ఆగ్రహం
- మంత్రి వేదికపై 40 మంది నేతలు
- పట్టించుకోని నేతలు : ఎంపీడీఓ

నక్కపల్లి/అనకాపల్లి టౌన్, జనవరి1 : జన్మభూమి-మాఊరు సభ వేదికల్లో నేతలు అధిక సంఖ్యలో ఉండడంపై పలువురు విమర్శిస్తున్నారు. మంగళవారం నక్కపల్లిలోని రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు పాల్గొన్న జన్మభూమి సభ వేదికపై సుమారు 40 నుంచి 50 మంది వరకు టీడీపీ నేతలు ఉండగా, అనకాపల్లి పట్టణం విజయరామరాజుపేటలో జరిగిన సభలో టీడీపీ నేతలకు అగ్రస్థానం ఇవ్వగా, అధికారులు వెనుక ఉండడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. నక్కపల్లిలో మంత్రి సభలో తెలుగుదేశం నాయకులు అధిక సంఖ్యలో ఉండడాన్ని గమనించిన జాయింట్ కలెక్టర్ సృజన అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన మంత్రి సభ వేదికపై ప్రత్యేకాధికారులు, ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, నక్కపల్లి గ్రామ సర్పంచ్ మాత్రమే ఉండాలి. కానీ ఆహ్వానాలతో, ప్రోటోకాల్‌తో పనిలేకుండా దాదాపు 40 నుంచి 50 మంది నాయకులు వేదికపైకి వెళ్లి కూర్చొండిపోయారు. ఇది గమనించిన జేసీ సృజన ఇది పార్టీ సమావేశమా? అంటూ ఎంపీడీవో పిడుగు ఉమామహేశ్వరరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే తాను అభ్యంతరం చెప్పినా నాయకులెవరూ పట్టించుకోలేదని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు నిస్సహాయత వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు పంపిణీ చేసినప్పుడు కూడా మంత్రి చుట్టూ అధికారులకు అవకాశం ఇవ్వకుండా టీడీపీ నేతలే ఉన్నారు. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలని జేసీ అన్నారు. అనకాపల్లి పట్టణం విజయరామరాజుపేటలో జరిగిన జన్మభూమి వేదికపై అధికారులకు సముచితమైన స్థానం కల్పించలేదన్న విమర్శలు వినిపించాయి. వేదికపై పార్టీ నాయకులు ఆక్రమించేశారు. దీంతో అధికారులు వెనుక వరుసలో కూర్చొన్నారు. సభా ప్రాంగణంలో తెలుగుదేశం జెండాలు అడుగడుగునా దర్శనమిచ్చాయి. జన్మభూమి సభలతో అధికార పార్టీ నాయకులకే తప్ప ప్రజలకు ఉపయోగం లేదని సీపీఎం నాయకుడు ఏ.బాలకృష్ణ ఆరోపించిన విషయం తెలిసిందే. జన్మభూమి ప్రత్యేకాధికారి అయిన అనకాపల్లి ఆర్డీవో సభకు రాకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. రేషన్‌కార్డులు పంపిణీ ఉండడంతో సీఎస్‌డీటీ బి. బలరామకృష్ణ మాత్రమే హాజరయ్యారు.


ముందువరుసలో కూర్చొన్న టీడీపీ నేతలు

రెవెన్యూలో పలువురికి పదోన్నతులు

విశాఖపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా రెవెన్యూ శాఖలో పలువురికి పదోన్నతులు కల్పిస్తూ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తహసీల్దారు కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న 18 మందికి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించారు. ఏడుగురు ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ పోస్టింగ్‌లు ఇచ్చారు.

సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొందినవారు..

పేరు	ప్రస్తుతం	కొత్త స్థానం
ఎం.లక్ష్మీకాంత్	అరకులోయ	వి.మాడుగుల
మోహన్‌రావు	పాడేరు	నర్సీపట్నం
ప్రదీప్‌కుమార్	కలెక్టరేట్	కలెక్టరేట్
వై.వెంకటేష్	కలెక్టరేట్	కలెక్టరేట్
బాలమజ్జి	డుంబ్రిగుడ	నర్సీపట్నం
మంగరాజు	విశాఖ అర్బన్	ఏఎస్‌వో ఆఫీస్
పి.మత్స్యకొండబాబు	జి.మాడుగుల	నర్సీపట్నం
వై.వెంకటేశ్వరరావు	వి.మాడుగుల	చీడికాడ
ఐ.రమణ	కలెక్టరేట్	సబ్బవరం
ఎస్.ఎస్.బి.ప్రసాద్	ఎస్.రాయవరం	నర్సీపట్నం
జి.కాసులమ్మ	గాజువాక	కలెక్టరేట్
తలుపులేశ్వరరావు	కశింకోట	అనకాపల్లి
రాజేశ్వరి	కలెక్టరేట్	ఏపీఐఐసీ, విశాఖ
శివకుమార్	ఎలమంచిలి	కలెక్టరేట్
చిన్నబ్బాయ్	గొలుగొండ	నాతవరం
ముంతాజ్ బేగం	కలెక్టరేట్	కలెక్టరేట్(ల్యాండ్స్)
రామారావు	విశాఖ అర్బన్	కలెక్టరేట్
చిట్టిబాబు	ఆనందపురం	పెందుర్తి

జూనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొందినవారు..

పేరు	ప్రస్తుతం	కొత్తస్థానం
చిట్టిరాజు	సర్క్యూట్ హౌస్	విశాఖ అర్బన్
అప్పారావు	అచ్యుతాపురం	మాకవరపాలెం
నర్సింగరావు	కలెక్టరేట్	పెదగంట్యాడ
డి.రమేష్	సర్క్యూట్ హౌస్	విశాఖ అర్బన్
కొండయ్య	పాడేరు	సబ్‌కలెక్టరేట్, పాడేరు
బేగమ్	కలెక్టరేట్	విశాఖ అర్బన్
సతీష్	ఆనందపురం	భీమిలి

సంక్షిప్తం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


పరీక్షకు హాజరైన విద్యార్థులు

డీఎడ్ పరీక్ష కేంద్రం మార్పు

నక్కపల్లి, జనవరి1 : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు పాల్గొన్న జన్మభూమి బహిరంగ సభ నేపథ్యంలో డీఎడ్ పరీక్ష కేంద్రాన్ని మార్పు చేశారు. 'డీఎడ్ విద్యార్థుల ఏకాగ్రతకు పరీక్ష' అనే శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి జిల్లా విద్యాశాఖాధికారి రామలింగేశ్వరరెడ్డి స్పందించారు. పరీక్ష కేంద్రాన్ని తక్షణం మార్పు చేయాలని చీఫ్ సూపరిటెండెంట్ వేమగిరి నూకరాజును ఆదేశించారు. జన్మభూమి సభా వేదికకు ఆనించి ఉన్న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కొత్త భవనాల్లో నిర్వహిస్తున్న పరీక్షలను 100 మీటర్ల దూరంలో వున్న జడ్పీ హైస్కూల్ కార్యాలయ భవనంలోకి మార్చారు. కొత్తభవనంలో పరీక్షలు రాసే విద్యార్థులను పాత భవనాల్లో నాలుగు గదులను కేటాయించడంతో విద్యార్థుల ఊపిరి పీల్చుకున్నారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్‌వీఎస్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఫర్నిచర్‌ను పాత భవనాల్లోకి తక్షణం తరలించారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరిటెండెంట్ నూకరాజు మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నంతో డీఎడ్ పరీక్షలు ముగిశాయని చెప్పారు.

ఆలస్యంగా రైళ్లు

అనకాపల్లిటౌన్, జనవరి 2 : విశాఖపట్నం నుంచి విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్లు మంగళవారం ఆలస్యంగా నడిచాయి. తాడి-దువ్వాడ మధ్య రైల్వే ట్రాక్ నిర్వహణ పనులు కారణంగా సుమారు రెండున్నర గంటలపాటు ఆ ట్రాక్‌పై రైళ్ల రాకపోకలను అధికారులు నిలిపి వేశారు. ఈ కారణంగా రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ గంట , భువనేశ్వర్-బెంగళూరు ప్రశాంతి 45 నిమిషాలు, విశాఖ-తిరుపతి తిరుమల ఆలస్యంగా నడిచాయని స్టేషన్ సూపరింటెండెంట్ కొమ్ముశెట్టి పార్థసారథి తెలిపారు.

ఏడున లేఖా రచన పోటీ

అనకాపల్లిటౌన్, జనవరి 2 : స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో ఈ నెల ఏడో తేదీన 47వ యూనివర్సల్ పోస్టల్ యూనియన్ లేఖా రచన పోటీ నిర్వహించనున్నట్టు అనకాపల్లి పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ కె.ఎల్.నాయుడు తెలిపారు. ఆత్మీయుతలను పెంచే ఉత్తరాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఏటా అంతర్జాతీయస్థాయిలో తపాలాశాఖ ఈ పోటీలు నిర్వహిస్తుందని చెప్పారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఈ నెల ఐదో తేదీలోగా దరఖాస్తులు, రెండు పాస్‌పోర్టుసైజు ఫొటోలు, వయసు ధ్రువీకరణ పత్రంతో అందజేయాలని కోరారు. వివరాలకు ఫోన్ నంబరు 08924 232318, సెల్ నంబరు 9440372307కు ఫోన్ చేయాలని కోరారు.



అజొల్లా యూనిట్

ప్రత్యామ్నాయ దాణా అజోల్లా

తక్కువ ఖర్చుతో సొంతంగానే తయారీ

» పాలదిగుబడి, వెన్న శాతం పెరుగుదల » పోషణ ఖర్చు ఆదా

పశుపోషణలో అధిక ఖరీదు చేసే సమీకృత దాణాను వాడడం వల్ల పాల ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరుగుతుంది. దీనివల్ల రైతుకు పెద్దగా మిగులు ఆదాయం వుండదు. సమీకృత దాణాకు బదులు చౌకగా లభించే అజొల్లాను వినియోగించి, అధిక పాల దిగుబడి సాధించవచ్చని చెబుతున్నారు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు. అజొల్లా అంటే ఏమిటి? ఎలా తయారవుతుంది? పశుదాణాగా ఎలా ఉపయోగపడుతుంది? వంటి వాటి గురించి ఆయన తెలిపిన వివరాలు....



డాక్టర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్

అనకాపల్లి, జనవరి 2 : అజొల్లా అనేది నీటిలో తేలియాడుతూ, నత్రజనిని స్వీకరిస్తూ పెరిగే నాచు మొక్క. ఫెర్న్ జాతికి చెంన ఈ మొక్కకు వేర్లు, కాండాలు ఉండవు, కేవలం ఆకులే ఉంటాయి. దీనిని పాడి పశువులు, మేకలు, గొర్రెలు, పందులు, కుందేళ్లు, చేపలు వంటి వాటికి మేతగా ఉపయోగిస్తారు. ఒక్కో పాడి పశువుకు రోజూ ఒకటిన్నర నుంచి రెండు కిలోల అజొల్లాను దాణాగా ఇస్తే పాల దిగుబడి 15 నుంచి 20 శాతం పెరగడమే కాక పశువు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. తాజా అజొల్లాను 1:1 నిష్పత్తిలో దాణాతో కలిపి వాడవచ్చు. అజొల్లాను పశువులకు నేరుగా కూడా తినిపించవచ్చు. అజొల్లాను మేపడం ద్వారా ఇతర దాణా ఖర్చులను 20 నుంచి 25 శాతం తగ్గించుకోవచ్చు. అజొల్లాను దాణాగానే కాకుండా జీవ రసాయన ఎరువుగా, దోమల నివారిణిగా కూడా ఉపయోగించవచ్చు. రైతులు తమ నివాసాలు, పశువులశాలల వద్ద నీరు పెద్దగా అవసరం లేకుండానే అజోల్లా పెంపకం చేపట్టవచ్చు. తక్కువ విస్తీర్ణంలో, తక్కువ వ్యయంతో అధిక దిగుబడి పొందవచ్చు. రెండు కేజీల అజొల్లా.... ఒక కేజీ సమీకృత దాణాతో సమానం. కిలో అజొల్లా ఉత్పత్తికి కేవలం 50 పైసల నుంచి 65 పైసలు మాత్రమే ఖర్చు అవుతుంది.

అజొల్లా ఉత్పత్తి

అజొల్లా పెంపకం కోసం చెట్ల నీడ, సూర్యరశ్మి తక్కువగా ప్రసరించే ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవాలి. 2.5 మీటర్ల పొడవు, 1.5 మీటర్ల వెడల్పు, 10 సెంటీమీటర్ల లోతున గొయ్యి తీసి, దానిలో నీరు నిలిచేలా పాలిథిన్ లేదా ప్లాస్టిక్ టార్పాలిన్ షీట్‌ని పరచాలి. షీట్‌పై 30-35 కిలోల సారవంతమైన మట్టిని(రాళ్లు, దుమ్ము లేకుండా) సమానంగా చల్లాలి. 20 లీటర్ల నీటిలో రెండు నుంచి ఐదు రోజులు నిల్వ ఉంచిన 5-6 కిలోల పేడ, 30 గ్రాముల సూపర్ ఫాస్పేట్‌ను కలిపి ఆ ద్రావణాన్ని గోతిలో వున్న మట్టిపై చల్లాలి. 10 సెంటీమీటర్ల ఎత్తువరకు నీరు నింపాలి. శుభ్రమైన తాజా అజొల్లా కల్చర్ 1-1.5 కేజీలు ఆ గోతిలో వేయాలి. వారం రోజుల్లో అది 8-10 కిలోలు అవుతుంది. తరువాత రోజు నుంచి చదరపు మీటరుకు 500-600 గ్రాముల అజొల్లా లభ్యమవుతుంది. రంధ్రాలున్న ట్రేలలో అజొల్లాను చేతితో తీసివేస్తూ, సగం వరకు నీరున్న బకెట్‌లో వేసి, పేడ వాసన పోయే వరకు శుభ్రంగా కడగాలి. ప్రారంభంలో ఒక వారంపాటు అజొల్లాను, సమీకృత దాణాను 1:1 నిష్పత్తిలో పెట్టాలి. 15 రోజుల తరువాత పూర్తిగా అజొల్లానే పశువుకు ఆహారంగా ఇవ్వవచ్చు.

సిమెంట్ వరల వినియోగంతో...

చెట్ల నీడలో సూర్యరశ్మి అంతంత మాత్రమే ప్రసరించే ప్రాంతంలో భూమిపై కలుపును పూర్తిగా తొలగించి, సమానంగా చదును చేసుకోవాలి. నాలుగు అడుగుల వైశాల్యం, ఒక అడుగు లోతుగల సిమెంటు వరలను తీసుకుని, కింది భాగంలో మూతపెట్టి, పైన వర పెట్టాలి. వర నుంచి నీరు బయటకు పోకుండా వర లోపల భాగంలో సిమెంట్‌తో ప్లాస్టరింగ్ చేసుకోవాలి. తరువాత ఐదు నుంచి పది కిలోల మంచి సారవంతమైన మట్టిని జల్లెడ పట్టి, దానిని వరలో సమానంగా ఉండేటట్టు పోయాలి. తరువాత నాలుగు నుంచి ఐదు కిలోల పరిమాణం, రెండు నుంచి మూడు రోజుల నిల్వ ఉంచిన పశువుల పేడను 15 లీటర్ల నీటిలో కలిపి ఆ మట్టి మీద పోయాలి. పది సెంటీమీటర్ల నీటి మట్టం ఉండేలా చూడాలి. దీని కోసం మరింత నీటిని కలపాలి. తరువాత నీటిమట్టం పది సెంటీమీటర్ల ఉండేలా చూసి, ఒకటి నుంచి రెండు కిలోల తాజా మదర్ కల్చర్ అజొల్లాను ఈ బెడ్ మీద సమానంగా పడేలా చల్లాలి. తరువాత మంచినీటిని అజొల్లాపై చిలికినట్టయితే మొక్క నిటారుగా నిలుస్తుంది. అజొల్లా త్వరగా పెరుగుతుంది. వర మొత్తాన్ని ఏడు నుంచి పది రోజుల్లో ఆక్రమిస్తుంది.

అధిక దిగుబడి పొందాలంటే...

అజొల్లా పెంపకం కోసం ఎంపిక చేసుకన్న గోతిలో అజొల్లా కిక్కిరిసి పోకుండా చూడాలి. ఎప్పటికప్పుడు తీసేస్తూ వుండాలి. గోతిలో నీటిమట్టం ఐదు సెంటీమీటర్లకు తగ్గకుండా చూసుకోవాలి. ఐదు రోజులకొకసారి సూపర్ ఫాస్పేట్ 20 గ్రాములు, ఏడు రోజులకు ఒకసారి ఒక కేజీ ఆవుపేడ, 20-25 గ్రాముల మినరల్ మిక్చర్ వేయాలి. పది రోజులకు ఒకసారి 25-30 లీటర్ల నీటిని తీసివేసి, మళ్లీ శుభ్రమైన నీటితో నింపాలి. 60 రోజులకు ఒకసారి ఐదు కిలోల మట్టిని గోతి నుంచి తీసివేసి, కొత్త మట్టిని వేయాలి.

పోషకవిలువలు

అజొల్లాలో మాంసకృతులు 25-35 శాతం, పశువుల శరీరానికి కావాల్సిన అమైనో ఆసిడ్లు 7-10 శాతం, విటమిన్ బి-12 1.19 గ్రాములు,, కాల్షియం 67 మిల్లీగ్రాములు, కోబాల్ట్ 0.61 మిల్లీగ్రాములు, ఇనుము 7.3 మిల్లీగ్రాములు, సోడియం 0.26 మిల్లీగ్రాములు, మెగ్నీషియం 4.3 మిల్లీగ్రాములు, సల్ఫర్ 0.27 మిల్లీగ్రాములు, ఫాస్పరస్ 0.86 మిల్లీగ్రాములు, ఇంక జింక్, కాపర్ కూడా ఉంటాయి.

అజొల్లాతో ప్రయోజనాలు

అజొల్లా ఎక్కడైనా సులభంగా పెరిగే నీటి మొక్క. దీనిని అన్ని కాలాల్లో పెంచుకోవచ్చు. అజొల్లాలో తక్కువ పీచు పదార్థం ఉంటుంది. అందువల్ల పశువుకు సులభంగా జీర్ణమవుతుంది. పాలదిగుబడి 10-15 శాతం పెరుగుతుంది. పాలలో ఎస్ఎన్ఎఫ్, వెన్నశాతం పెరుగుతాయి. ప్రతి లీటరు పాలకు 75 పైసల నుంచి రూ.1.5 వరకు రైతుకు అధికంగా లభిస్తుంది. అజొల్లా కిట్లను పశుసంవర్ధక శాఖ వారు అతి తక్కువ ధరకే పాడి రైతులకు అందిస్తున్నారు. రైతులు సమీపంలోని పశువైద్య కేంద్రాలను సంప్రదించి అజొల్లా కిట్లు పొందవచ్చు.



అజొల్లా తింటున్న ఆవు

మినుము, పెసర పంటలకు పల్లాకు తెగులు

వరి మాగాణులతోపాటు కొన్ని మండలాల్లో మెట్ట భూముల్లో రబీ పంటగా మినుము, పెసర వేశారు. విత్తిన సమయాన్నిబట్టి నెల రోజుల దశ నుంచి పూత దశ వరకు పైరు వుంది. అపరాల పంటలను పల్లాకు తెగులు, బూడిద తెగులుతోపాటు కాయతొలుచు పురుగులు అధికంగా ఆశిస్తుంటాయి. వాతావరణంలో కలిగే మార్పులు, నేలలో పోషక విలువల సమతుల్యత లోపించడం వంటి కారణాల వల్ల ఆయా తెగుళ్లు, కీటకాలు ప్రబలుతుంటాయి. రైతులు సకాలంలో వీటిని గుర్తించి, తగిన నివారణ చర్యలు చేపట్టాలని బీసీటీ కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ సూచిస్తున్నారు. రబీలో మినుము, పెసర పంటలపై తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి ఆయన తెలిపిన వివరాలు...

బీసీటీ కేవీకే (రాంబిల్లి), జనవరి 2: మినుము,పెసర పైర్లకు ఏడెనిమిది సంవత్సరాల నుంచి పల్లాకు తెగులు ఎక్కువగా వ్యాపిస్తున్నది. ఆకులు పసుపు రంగులోకి మారిపోతాయి. పూత, పిందె, కాయలు గిడసబారిపోతాయి. పంట దిగుబడులు సగానికిపైగా తగ్గిపోతాయి. తెగులుని నివారించకపోతే నష్టపోవడం జరుగుతుంది. వైరస్ తెగుళ్లు అయిన పల్లాకు, ఆకుముడత, తలమాడు వంటి వాటిని సకాలంలో గుర్తించి సమగ్ర నివారణ చర్యలు చేపట్టాలి.

పల్లాకు తెగులు

పల్లాకు తెగులు జెమిని వైరస్ వల్ల వస్తుంది. ఈ తెగులు వైరస్ కలుపు మొక్కలు, తెగులు సోకిన ఇతర పంటల మొక్కల నుంచి తెల్ల దోమల ద్వారా మినుము, పెసర పంటలకు వ్యాప్తిస్తుంది. తెగులు సోకిన మొక్కల ఆకులపై పసుపు, ఆకుపచ్చ రంగు మచ్చలు కనబడతాయి. దీనినే మొజాయిక్ తెగులు అని కూడా అంటారు.

పైరు తొలి దశలోనే ఈ తెగులు ఆశిస్తే ఆకుల్నన పసుపు రంగులోకి మారిపోయి... పూత, పిందె ఏర్పడదు. పంట దక్కే పరిస్థితి వుండదు. పూత, పిందె దశలో ఈ తెగులు ఆశించినట్టయితే పిందెలు, కాయలు పసుపు రంగులోకి మారి, వంకరలు తిరిగి తాలు కాయలుగా మారిపోతాయి. కాయ దశలో ఈ తెగులు సోకితే, దిగుబడులు పెద్దగా తగ్గనప్పటికీ, గింజలు పసుపు రంగులోకి మారి నాణ్యత తగ్గిపోతుంది. తెగులు తీవ్రతనుబట్టి అవసరమైతే పంటను దున్నివేసి మరో పంట వేసుకోవాలి.

రైతులు పల్లాకు తెగులును తట్టుకొనే రకాలను సాగు చేయడం ఉత్తమం. పెసరలో ఎల్.జి.జి-460, ఎల్.జి.జి-407, ఐ.పి.ఎం 2-14, డబ్ల్యూ.జి.జి-42, పి.డి.యం-54 రకాలు వేసుకోవాలి. మినుములో ఎల్.బి.జి-752, ఎల్.బి.జి-787, పి.యు-31, టి.బి.జి-104, టి9, టిబీజీ-1 రకాలు మేలైనవి. విత్తుకునే ముందు విత్తనాలను ఇమిడాక్లోప్రిడ్, థయోమిథాక్సామ్, కార్బండిజమ్, మాంకోజెబ్ వంటి మందులతో విత్తన శుద్ధి చేసుకోవాలి.



పల్లాకు తెగులు సోకిన పెసర(ఫైల్ ఫొటో)

తెల్లదోమ

తెల్లదోమ వల్ల మినుము, పెసర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఇవి పైరుని ఆశించకుండా వుండాలంటే పొలంలో, గట్ల మీద కలుపు లేకుండా చూసుకోవాలి. వైరస్ తెగులు సోకిన కలుపు మొక్కలను పీకి తగులబెట్టాలి. పొలంలో తెగులు సోకిన మొక్కలను గమనించిన వెంటనే పీకి నాశనం చేయాలి. తెల్లదోమల కోసం ఎకరాకు 20 చొప్పన పశుపురంగు జిగురు అట్టలు లేదా రేకులను, తామర పురుగుల కోసం 20 నీలి రంగు జిగురు అట్టలను ఉంచితే ఆయా పురుగుల ఉనికి, ఉధృతిని అంచనా వేయవచ్చు.

తెల్లదోమ నివారణ కోసం లీటరు నీటికి ట్రైజోఫాస్ 1.5 మిల్లీలీటర్లు, ఎసిఫేట్ 1.0 గ్రాములు, ప్రొఫెనోపాస్ 1.5 మిల్లీ లీటర్లు, ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు, థయోమిథాక్సామ్ 0.2 గ్రామలు, మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీ లీటర్లు, డైమిథోయేట్ 2.0 మిల్లీ లీటర్లు... వీటిలో ఏదో ఒకదానిని కలిపి పిచికారీ చేయాలి.



పల్లాకు తెగులు సోకిన మినుము(ఫైల్ ఫొటో)



ఉద్యాన పంటలతో లాభాలు



మామిడి తోటలో అంతర పంటగా వేసిన టొమేటో



బొప్పాయి తోట

» డ్రిప్ పద్ధతిలో బొప్పాయి, టొమేటో సాగు
» హైబ్రిడ్ రకాల వినియోగం
» నాణ్యమైన అధిక దిగుబడులు
» గిట్టుబాటు ధరలతో సంతృప్తికరమైన ఆదాయం
» విజయాల సాగు బాటలో డొంకాడ రైతులు

మండలంలోని డొంకాడ గ్రామ రైతులు అందుబాటులో వున్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ, నిరంతరం శ్రమిస్తూ రకరకాల ఉద్యాన పంటలు పండిస్తున్నారు. ప్రస్తుతం డ్రిప్ విధానంలో బొప్పాయి, టొమేటో పంటలను సాగు చేస్తున్నారు. ఈ ఉత్పత్తులకు మార్కెట్‌లో ధరలు బాగుండడంతో లాభాలు గడిస్తున్నారు.

డొంకాడ (నక్కపల్లి), జనవరి 2 : డొంకాడ రైతులు 150 ఎకరాల్లో టొమేటో 30 ఎకరాల్లో బొప్పాయి పంట వేశారు. నిరంతరం నీటి సదుపాయం కోసం బోర్లు వేయించి, మోటార్లు బిగించి, డ్రిప్ పరికరాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం డ్రిప్ పరికరాలను 90 శాతం రాయితీపై అందజేసింది. దీంతో నీరు, ఎరువులు ఆదా అవుతున్నాయని రైతులు చెబుతున్నారు. బొప్పాయి మొక్కలను తూర్పుగోదావరి జిల్లా ఆలమూరు నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చారు. ఒక్కొక్క మొక్క రూ.20 చొప్పున కొనుగోలు చేశామని, రవాణా ఖర్చు అదనమని రైతులు చెప్పారు. వరుసలు, మొక్కల మధ్య ఆరు లేదా ఏడు అడుగుల దూరం వుండేలా ఎకరానికి వెయ్యి నుంచి 1200 మొక్కలు నాటారు. దుక్కిదున్ని పొలాన్ని సిద్ధం చేయడం, మొక్కల కొనుగోలు, నాటడం, కలుపుతీత, ఎరువులు, పురుగు మందులు, కాయ కోత, ఇతర ఖర్చులు కలుపుకుని ఎకరాకు లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతాయన్నారు. దిగుబడి విషయానికి వస్తే ఒక్కో మొక్క 70 నుంచి 100 కాయలు కాస్తుంది. పంటకాలం రెండేళ్లు. ఎకరానికి 40 నుంచి 50 టన్నుల దిగుబడి వస్తుంది ప్రస్తుతం మార్కెట్‌లో టన్ను రూ.9 నుంచి రూ.10 వేలు పలుకుతున్నది. ధర ఇదే విధంగా వుంటే రెండేళ్లలో ఖర్చులుపోను ఎకరాకు రెండు నుంచి మూడు లక్షల రూపాయలు మిగులుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. డొంకాడ రైతులు పండించే బొప్పాయి పండ్ల నాణ్యత బాగుండడంతో వ్యాపారులే ఇక్కడకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. తుని, అనకాపల్లి, ఎలమంచిలి, గాజువాక, రాజమండ్రి ప్రాంతాల నుంచి వ్యాపారులు వస్తున్నారు.

150 ఎకరాల్లో టొమేటో సాగు

డొంకాడ రైతులు డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలోనే టొమేటోను కూడా సాగు చేస్తున్నారు. ఎఫ్-1, 440 హైబ్రిడ్ రకం విత్తనాలను అనంతపురం జిల్లాలలో కొనుగోలు చేశారు. 100 గ్రాముల విత్తనాలు వున్న ప్యాకెట్ ధర రూ.400. ఎకరాకు నాలుగు ప్యాకెట్ల విత్తనం అవసరం. మడిలో విత్తనాలు చల్లి, నారు ఎదిగిన తరువాత పొలంలో నాటారు. ఎకరాకు ఎనిమిది నుంచి 10 వేల మొక్కలు వేశారు. బిందు సేద్యం లేని రైతులు నేరుగా నీటి తడులు ఇస్తున్నారు. సుమారు నెల రోజుల నుంచి దిగుబడి వస్తున్నది. ఆరంభంలో 25 కేజీలు రూ.600 ధర పలికింది. ప్రస్తుతం మదనపల్లి నుంచి సరుకు వస్తుండడంతో 25 కేజీలు 250 రూపాయలకు పడిపోయిందని రైతులు చెప్పారు. ఎకరాకు పది టన్నుల వరకు దిగుబడి వస్తుందని భావిస్తున్నామని, ఇదే ధర కొనసాగితే పెట్టుబడులుపోను ఎకరాకు రూ.30 నుంచి రూ.40 వేల వరకు మిగులుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.



టొమేటో తోటలో రైతులు

పగలంతా పొలంలోనే....

వ్యవసాయమే మాకు జీవనాధారం. నాకు మూడెకరాల భూమి వుంది. రెండెకరాల్లో టొమేటో, ఎకరంలో బొప్పాయి వేశాను. పొలమంతా బిందు సేద్యం పరికరాలను ఏర్పాటు చేశాను. ఉదయం నుంచి పొద్దుపోయే వరకు పొలంలోనే ఏదోఒక పనిచేస్తూ వుంటాను. ఐదేళ్ల నుంచి వ్యవసాయంలో మిగులే తప్ప ఒక్కఏడాది కూడా నష్టపోలేదు.

- చందిన వెంకటేశ్వరరావు, రైతు



ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కాం..

నాకు రెండున్నర ఎకరాల భూమి వుంది. ఎకరంలో బొప్పాయి, మరో ఎకరన్నరలో టొమేటో వేశాను. ఐదేళ్ల నుంచి ఈ పంటలే వేస్తున్నాను. డ్రిప్ పరికరాలను ఏర్పాటు చేశాను. పంట దిగుబడులు, మార్కెట్‌లో ధరలు బాగుండడంతో ఆదాయం కూడా సంతృప్తికరంగా వుంది. ఈ తోటలు వేయకముందు ఆర్థికంగా ఇబ్బందులు పడేవాళ్లం. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి బాగుంది.

- ప్రగడ జమీలు, రైతు



మల్బరీ సాగుపై మక్కువ

ప్రభుత్వ ప్రోత్సాహంతో ముందుకు వస్తున్న రైతులు

నాతవరం, జనవరి 2: మల్బరీ సాగు(పట్టు పురుగుల పెంపకం)తో మంచి ఆదాయం వస్తుందని, చిన్న సన్నకారు రైతులు, నిరుద్యోగ యువకులు మల్బరీ సాగు చేపట్టవచ్చని, ప్రభుత్వం పలు రాయితీలు ఇస్తున్నదని నాతవరానికి చెందిన గుడపర్తి ధనాజీ చెబుతున్నారు. మల్బరీ తోటలకు నీటి సదుపాయం, పొలానికి సమీపంలో విద్యుత్ లైన్ తప్పనిసరి అన్నారు. శ్రద్ధగా మల్బరీ సాగు చేసుకుంటే పట్టుపురుగుల పెంపకం లాభదాయకమంటున్న ధనాజీ అభిప్రాయం ఆయన మాటల్లోనే....



షెడ్‌లో చంద్రికలను తీస్తున్న రైతు గుడపర్తి ధనాజీ



చంద్రికల నుంచి బయటకు తీసిన పట్టుగూళ్లు

నాతవరంలో నాకు రెండున్నర ఎకరాల మెట్ట భూమి వుంది. పరిశ్రమ శాఖ అధికారుల ప్రోత్సాహంతో మల్బరీ(పట్టు) సాగు చేపట్టాను. యూనిట్ విలువ రూ.5 లక్షలుకాగా, ప్రభుత్వం రూ.4.45 లక్షలు రాయితీగా ఇచ్చింది. నేను రూ.55 వేలు మాత్రమే పెట్టుబడిగా పెట్టాను. 2015 ఆగస్టులో సోలార్ వ్యవసాయ విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేసుకుని, మోటారు బిగించుకున్నాను. పట్టుగూళ్ల పెంపకానికి అవసరమైన షెడ్ల ఏర్పాటుకు సెరీ కల్చర్ శాఖ వారు లక్షా 30 వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చారు. షెడ్‌లో చంద్రికలు, ఇతర సౌకర్యాల ఏర్పాటుకు రూ.15 వేలు ఇచ్చారు. మల్బరీ తోట సాగుకి, కూలీలకు ఏటా లక్ష రూపాయల చొప్పున ఉపాధి హామీ పథకం నుంచి ఇస్తుంటారు.

సెరీ కల్చర్ అధికారులు ఐదు వేల మల్బరీ మొక్కలను ఉచితంగా అందజేశారు. వీటిని రెండున్నర ఎకరాల్లో నాటాను. పొలంలోనే వానపాములతో సేంద్రీయ ఎరువు తయారీ యూనిట్‌ని ఏర్పాటు చేశాను. మల్బరీ మొక్కలు కొద్దిగా ఏదిగిన తరువాత కోటవురట్ల నుంచి ఏడు రోజుల వయస్సు ఉన్న పట్టు పురుగులను తీసుకువచ్చాను. మల్బరీ ఆకులే వీటికి ఆహారం అన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రతి బ్యాచ్‌కు 200 గుడ్లు వేస్తాను. ఒక్కో బ్యాచ్ గుడ్ల ఖరీ రూ.2 వేలు. ఒక్కోసారి 150 కిలోల పట్టుగూళ్లు ఉత్పత్తి అవుతాయి. కిలో రూ.500లకు హనుమాన్‌జంక్షన్‌కి చెందిన వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. సెరీ కల్చర్ అధికారులు కిలోకి రూ.50 ప్రోత్సాహకంగా అందజేస్తున్నారు. 2015 డిసెంబర్ నెలలో పట్టు గూళ్ల ఉత్పత్తి ప్రారంభమైంది. ఇప్పటివరకు 20 బ్యాచ్‌ల పట్టు గూళ్లు ఉత్పత్తి అయ్యాయి. షెడ్డులో రోజూ నలుగురు కూలీలు పనిచేస్తారు. వీరికి 900 రూపాయలు వేతనంగా ఇస్తాను. పెట్టుబడి, ఇతర ఖర్చులు పోను ఏటా రెండు లక్షల రూపాయల వరకు మిగులుతున్నాయి.



పట్టు పురుగులకు ఆహారం కోసం సాగు చేసిన మల్బరీ

సంక్షిప్తం



డి.సాంబమూర్తి మృతదేహం

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పాయకరావుపేట, జనవరి 2: కడుపునొప్పి తాళలేక గతనెల 31న పురుగుల మందు తాగిన పాయకరావుపేటకు చెందిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. ఎస్‌ఐ ఎల్.రామకృష్ణ తెలిపిన వివరాలిలావున్నాయి. గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన జి.సాంబమూర్తి(33) కొంత కాలంగా పాయకరావుపేటలో బంధువుల ఇంట్లో వుండి ఊరూరా తిరుగుతూ ప్లాస్టిక్ సామగ్రి అమ్మేవాడు. కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న సాంబమూర్తికి గత నెల 31వ తేదీన కడుపునొప్పి తీవ్రమవడంతో తాళలేక పురుగుల మందు తాగాడు. అప్పటి నుంచి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సాంబమూర్తి పరిస్థితి విషమించడంతో మంగళవారం ఉదయం మృతి చెందాడని ఎస్‌ఐ ఎల్.రామకృష్ణ తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

స్తంభాన్ని ఢీకొన్న బైక్: యువకుడి మృతి మరొకరికి గాయాలు

నాతవరం,జనవరి 2: టెలిఫోన్ స్తంభాన్ని బైక్ ఢీకొని యువకుడు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి ఎస్‌ఐ అశోక్ తెలిపిన వివరాలిలావున్నాయి. మంగళవారం మండలంలోని మర్రిపాలెం పంచాయతీ కొత్తఎల్లవరం గ్రామానికి చెందిన చీడిపల్లి రామకృష్ణ(20), చీడిపల్లి స్వామి బైక్‌పై వెళుతుండగా టెలిఫోన్ స్తంభాన్ని ఢీకొని రామకృష్ణ అక్కడికక్కడే మృతిచెందగా స్వామికి గాయాలయ్యాయి. గాయపడిన స్వామిని నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

7న అనకాపల్లిలో జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

విశాఖపట్నం, జనవరి 2: స్వామి వివేకానంద 155వ జయంతి సందర్భంగా జన జాగరణ సమితి ఆధ్వర్యంలో జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ నెల ఏడున అనకాపల్లి రైల్వేస్టేషన్ రోడ్డు రామాలయం వద్ద జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు విశాఖ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.గురునాథరావు తెలిపారు.ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో జన జాగరణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

ట్రాక్టర్ బోల్తా పడి యువకుడి మృతి

పెదమదీనా(బుచ్చెయ్యపేట), జనవరి 2: కెబి రోడ్డు నుంచి రావికమతం వెళ్లే రోడ్డులో పెదమదీనా శివారు ఉప్పెరగూడెం వద్ద మంగళవారం ట్రాక్టరు బోల్తా పడి యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఇందుకు సంబంధించి వివరాలిలావున్నాయి. మంగళవారం అనకాపల్లి మండలం మాకవరం గ్రామానికి చెందిన జమ్మల శ్రీబాలాజీ (25) ఆయన సోదరుడు డ్రైవర్ జమ్మల నూకరాజు, మట్టా బోగేష్‌లతో కలసి డ్రిల్లింగ్ మిషన్‌ను ట్రాక్టర్‌తో రోలుగుంటకు తీసుకువెళుతున్నారు. మార్గమధ్యంలో ఉప్పెరగూడెం వద్ద రోడ్డు మలుపులో అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో శ్రీబాలాజీ ఘటనా స్థలంలో మృతి చెందాడు. డ్రైవర్ నూకరాజు, బోగేష్‌లు ట్రాక్టరుపై నుంచి దూకేయడంతో వారు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. మృతుడు శ్రీబాలాజీ కొంతకాలంగా సింగపూర్‌లో వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల సోదరుడు వివాహానికి స్వగ్రామం వచ్చాడు. సంక్రాంతి పండుగ అనంతరం సింగపూర్ వెళతామని వుండిపోయాడు. కుమారుడు మృతితో తల్లిదండ్రులు చినకోటి, అప్పలనర్సలు విలపిస్తున్నారు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ ఈశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టానికి తరలించారు.



బోల్తా పడిన ట్రాక్టరు, ఇన్‌సెట్‌లో శ్రీను మృతదేహం

సీలేరులో దొంగతనం

రూ.1.5 లక్షల విలువైన బంగారం, రూ.10 వేల నగదు అపహరణ

సీలేరు,జనవరి 2: సీలేరులో సోమవారం రాత్రి జెన్‌కో కాలనీలోగల ఒక ఇంట్లో దొంగతనం జరిగింది. నాలుగుంపావు తులాల బంగారం, రూ.10వేల నగదును అపహరించుకుపోయారు. ఇందుకు సంబంధించి వివరాలిలావున్నాయి. జీకేవీధి మండలం సీలేరులోగల ఏపీ జెన్‌కోలో జేపీఏగా పనిచేస్తున్న కిల్లోల క్ష్మయ్య స్థానిక ఐదో క్రాస్‌రోడ్డులో 2ఈ 46 నెంబర్ గల ఇంట్లో నివాసముంటున్నాడు. ఇతని స్వగ్రామం సీలేరు సమీపంలోనే వున్న కాట్రగెడ్డ. నూతన సంవత్సరం సందర్భంగా వరుస సెలవులు రావడంతో రెండు రోజుల క్రితమే తమ కుటుంబ సభ్యులతో పాటు తాను కూడా కాట్రగెడ్డ గ్రామానికి వెళ్లి సోమవారం తాను ఒక్కడే వచ్చి నైట్ షిఫ్టుకు వెళ్లిపోయాడు. మంగళవారం ఉదయం ఆరు గంటలకు డ్యూటీ అయిన తరువాత ఇంటికి వచ్చేసరికి బయట గేటు తాళాలు వేసినట్టే వున్నాయి, ఇంట్లో ప్రధాన ద్వారం తలుపు తాళాలు తీసి వున్నాయి.దీంతో బాధితుడు బెడ్ రూమ్‌లోకి వెళ్లి బీరువా తలుపులు తీసి చూడగా నాలుగుంపావు తులాల బంగారం, రూ.10వేల నగదు అపహరణకు గురైనట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం సాయంత్రం విశాఖపట్నం నుంచి క్లూస్ టీమ్ ఘటనా స్థలాన్ని పరిశీలించింది.



దొంగతనం జరిగిన తీరును క్లూస్ టీమ్ పరిశీలిస్తున్న దృశ్యం

పోలీసుల అదుపులో ఆరుగురు యువకులు

వడ్డాది(బుచ్చెయ్యపేట),జనవరి 2: వడ్డాదిలో మంగళవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో సంచరిస్తున్న ఆరుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాలిలావున్నాయి. మంగళవారం రాత్రి వడ్డాది-మాడుగుల రోడ్డుపై ఆటోను వెంబడిస్తూ మాడుగుల మండలం ముకుందపురంకి చెందిన ప్రజలు వడ్డాది జంక్షన్‌లో ఆటోను పట్టుకున్నారు. ముకుందపురానికి చెందిన ప్రజలు పెద్దపెద్ద కేకలతో ఆటోను వెంబడించడంతో జంక్షన్‌లో వందలాది మంది ఆటోను చుట్టుముట్టారు. ఆటోలో వున్న యువకులు ముకుందపురంలో తచ్చాడడంతో అనుమానం వచ్చి వెంబడించామని, వారు ఆటోలో వుడాయించడంతో ఆటోను వెంబడిస్తూ వచ్చామని ముకుందపురానికి చెందిన ప్రజలు వడ్డాది వాసులకు తెలిపారు. దీంతో ఆటోలో కూర్చున్న ఆరుగురు యువకులని ఏ గ్రామానికి చెందిన వారని ప్రశ్నించగా డుంబ్రిగూడెం అని తెలిపారు. ఎక్కడికి వెళుతున్నారని స్థానికులు ప్రశ్నించగా తమకు డబ్బులు బాకీ వున్న వ్యక్తి సెల్‌ఫోన్ చేసి వడ్డాది జంక్షన్‌కి రమ్మంటే వచ్చామన్నారు. ఆవ్యక్తికి తిరిగి ఫోన్ చేయాలని స్థానికులు కోరగా యువకులు ఫోన్ చేయకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు ఆటోను పరిశీలించారు. ఆటోలో ఇనుప రాడ్‌లు, కట్టర్‌లను గమనించిన స్థానికులు బుచ్చెయ్యపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంతలో ఆటోలో వున్న యువకుల్లో ఇద్దరు యువకులు తప్పించుకుని పారిపోతుండడంతో వారిని వెంబండించి స్థానికులు పట్టుకున్నారు. చోడవరం క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వడ్డాది జంక్షన్‌కి వచ్చి యువకులను అదుపులోకి తీసుకుని దర్యాప్తు కోసం చోడవరం పోలీస్‌స్టేషన్‌కి తరలించారు.



పోలీసుల అదుపులో వున్న యువకులు

మేడ పైనుంచి జారిపడి ఉపాధ్యాయుడి మృతి

అనకాపల్లిటౌన్, జనవరి2: అనకాపల్లి పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తూరు పంచాయతీ పరిధిలోని శారదానగర్ తొమ్మిదో వీధిలో ఒక ఉపాధ్యాయుడు ప్రమాదవశాత్తూ మేడపై నుంచి జారిపడి మంగళవారం రాత్రి మృతి చెందాడు. శారదానగర్ తొమ్మిదో వీధిలో నివాసముంటున్న జి.జయరాజ్ (51) కుటుంబసభ్యులతో నివాసముంటున్నాడు. కింద పోర్షన్ అద్దెకు ఇచ్చి మేడపైన నివాసముంటున్న జయరాజ్ ప్రమాదవశాత్తూ రాత్రి మెట్లపై నుంచి జారిపడ్డాడు.

దీంతో కుటుంబసభ్యులు గమనించి చికిత్స కోసం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. ఉపాధ్యాయుడు జయరాజ్ కశింకోట మండలం జె.తునిలో పనిచేస్తున్నారు. ఇతని భార్య గ్లోరియాన అనకాపల్లి మండలంలో టీచర్‌గా పనిచేస్తున్నారు.

ప్రమాదం విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెత్తకుప్పలో పసికందు మృతదేహం



చెత్తకుప్పలో పడి వున్న పసికందు మృతదేహం

తుమ్మపాల(అనకాపల్లి), జనవరి 2: మండలంలోని తుమ్మపాల గ్రామంలోని చెత్తకుప్పల వద్ద మంగళవారం ఆరు నెలల పసికందు మృతదేహం దర్శనమిచ్చింది. స్థానికులు తెలిపిన వివరాలిలావున్నాయి. మంగళవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో చెత్తకుప్పల వద్ద ఆరు నెలల పసికందు మృతదేహాన్ని పందులు పీక్కుతినే ప్రయత్నం చేస్తుండగా స్థానికులు అడ్డుకొని పోలీసులకు సమాచారాన్ని అందించారు.. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇందుకు పాల్పడ్డారని అనుమానం వ్యక్తపరిచారు. ఈ పసికందు మృతదేహాన్ని పంచాయతీ సిబ్బంది శ్మశానవాటికలో పూడ్చారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

అనకాపల్లిటౌన్, జనవరి 2: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుకున్న ఇద్దరికి స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎస్‌వీ రమణగుప్తా మంగళవారం జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారని ట్రాఫిక్ సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. మరికొంతమందికి జరిమానాలు విధించారన్నారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్వహించిన దాడుల్లో 13 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. వీరిలో కశింకోటకు చెందిన పి.అప్పారావుకు మూడు రోజులు జైలుశిక్ష, ఆరు వందల రూపాయల జరిమానా, సత్యనారాయణపురంనకు చెందిన పి.వెంకటేష్‌కు ఐదు రోజులు జైలుశిక్ష, ఆరు వందల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారన్నారు. మిగిలిన వారందరికీ ఎనిమిది వందల నుంచి 1,200 రూపాయల వరకు జరినామా విధిస్తూ తీర్పు చెప్పారని ఆయన తెలిపారు.

నేటి నుంచి మేజర్ పోర్ట్సు క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ టోర్నీ

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 2: విశాఖపట్నం పోర్టు స్పోర్ట్సు కౌన్సిల్ ఆధ్వర్యంలో అఖిల భారత మేజర్ పోర్ట్సు క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నాకౌట్ పద్ధతిలో జరిగే క్యారమ్స్ పోటీల్లో డిఫెండింగ్ చాంపియన్ ముంబైతో పాటు చెన్నై, జేఎన్‌పీటీ, కాండ్లా, మార్మగోవా, ఎన్ఎంపీటీ, విశాఖ జట్లు తలపడతాయి. చెస్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ విశాఖ పోర్టుతో పాటు చెన్నై, ఎన్నోర్ పోర్టు, జేఎన్‌పీటీ, కాండ్లా, మార్మగోవా, ముంబై, న్యూ మంగుళూరు జట్లు పోటీ పడతాయి. సూపర్ లీగ్ పద్ధతిలో జరిగే టేబుల్ టెన్నిస్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ ముంబై, ఆతిథ్య విశాఖతోపాటు కాండ్లా, కోల్‌కతా, న్యూ మంగుళూరు జట్లు తలపడతాయని విశాఖ పోర్టు స్పోర్ట్సు ఆఫీసర్ ఒలింపియన్ ఎంవీ మాణిక్యాలు తెలిపారు.

నోటీసు లేకుండా విద్యుత్ కనెక్షన్ తొలగింపుపై వివాదం

కశింకోట, జనవరి2: ముందస్తు నోటీసు లేకుండా విద్యుత్‌కనెక్షన్లు తొలగించారంటూ జనసేన కార్యకర్తలు భర్నికాన రాము, అప్పికొండ గణేష్, సునీల్, మళ్ల రాములు మంగళవారం అభ్యంతరం వ్యక్తం చేశారు. కశింకోట ఆర్ఈసీఎస్ ప్రధానకార్యాలయంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టరు డి. శ్రీనివాసరాజుతో వాగ్వాదానికి దిగారు. జనసేన కార్యకర్తలు కేకలు వేయడంతో ఆర్ఈసీఎస్ ఉద్యోగులు కూడా గుమిగాడారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం నడిచింది. మునగపాక మండలం నాగులాపల్లి గ్రామానికి చెందిన మళ్ల ఉమాకాశీమహేష్‌కు అనకాపల్లి -పూడిమడక రోడ్డులో షాపింగ్ కాంప్లెక్స్ వుంది. అయితే షాపులు నిర్మించిన స్థలం వివాదంలో వుంది. ఈనేపథ్యంలో ఆర్ఈసీఎస్ వారు నవంబరు10న విద్యుత్‌కనెక్షన్లు కట్ చేశారు. దీనిపై జనసేన కార్యకర్తలు అభ్యంతరం తెలిపారు. న్యాయం చేయాలని కోరుతూ జిల్లాసహకార అధికారికి మాజీ ఆర్ఈసీఎస్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు.

భక్తులందరికీ శ్రీవారి దర్శనం కల్పిస్తాం

● టీటీడీ శ్రీనివాస కల్యాణం ప్రోగ్రాం ప్రత్యేకాధికారి ప్రభాకరరావు

కొత్తూరు, జనవరి 2: గ్రామాల్లోని భక్తులందరికీ శ్రీవారి దర్శనం కల్పించేందుకు కృషి చేస్తున్నామని.. టీటీడీ శ్రీనివాస కల్యాణం ప్రోగ్రాం ప్రత్యేకాధికారి ప్రభాకరరావు తెలిపారు. ఈ క్రమంలోనే హిందూ ధర్మ ప్రచార పరిషత్, సమరసత సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6వ తేదిన సీతానగరంలో శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తామన్నారు.

సీతానగరం గ్రామంలోని హరిజనవాడలో టీటీడీ ఆర్థిక సహాయంతో ఇటీవల నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఆయన మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ ధర్మ ప్రచార పరిషత్‌లో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం, సమరసత సేవా ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని హరిజన వాడల్లో 72 శ్రీవారి ఆలయాలు నిర్మాణదశలో ఉన్నాయన్నారు. ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన అనకాపల్లి మండలం సీతానగరం, చోడవరం మండలం లక్ష్మీపురం, రోలుగుంట మండలం అంట్లపాలెం, అరుకువెలీ మండలం డింగ్రిపుట్, పాడేరు మండలం రాములపుట్టు ప్రాంతాల్లో శ్రీవారి కల్యాణాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముందుగా ఫిబ్రవరి 4వ తేదిన రోలుగుంట, 5వ తేదిన చోడవరం, 6వ తేదిన సీతానగరం ప్రాంతాల్లో శ్రీవారి కల్యాణ మహోత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఈ వేడుకల ముఖ్య ఉద్దేశ్యం గ్రామీణ ప్రాంతాల్లోని భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించడమేనని, వేలాది మంది భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కల్యాణం నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి అన్నమాచార్య భక్తబృందం, నాగస్వర విద్వాంసులు, అర్చకులతో పాటు కల్యాణ విగ్రహాలు తీసుకువస్తామన్నారు. భక్తులందరూ శ్రీవారి కల్యాణంలో పాల్గొని శ్రీవారి దర్శనం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల సమరసత సేవా ఫౌండేషన్ ధర్మప్రచారక్ నరసింహాచార్యులు, జిల్లా సలహాకమిటీ సభ్యులు గంగుపాం నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు కట్టా దుర్గారావు, బుజ్జి, తెల్లాకుల ప్రకాష్, గ్రామ నాయకుడు గంగుపాం మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ సుంకర చంటిబాబు, బీశెట్టి అప్పారావు పాల్గొన్నారు.



సీతానగరం హరిజనవాడలో శ్రీనివాసుని దర్శించుకుంటున్న ప్రభాకరరావు

బోగస్ వృద్ధులకు చుక్కెదురు

చోడవరం, జనవరి 2: ప్రభుత్వ సంక్షేమ పించన్ల కోసం ఆధార్ కార్డుల్లో వయసును పెంచుతూ, మీ-సేవా కేంద్రాలు, ఆధార్ నమోదు కేంద్రాల్లో అక్రమాలు జరుగుతున్నాయని, ఇటువంటివాటిపై చర్యలు తీసుకుంటామని మంత్రి అయ్యన్నపాత్రుడు చేసిన హెచ్చరికతో ఆయా కేంద్రాల నిర్వాహకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. స్మార్ట్ పల్స్ సర్వేలో తేలిన అర్హులైన పింఛనుదారులకంటే మూడింతల దరఖాస్తులు అధికంగా రావడంపై మంత్రి అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు, మీ-సేవా కేంద్రాలలో అప్‌లోడ్ అయిన ఆధార్‌కార్డుల జాబితాపై విచారణ జరపాలని ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్‌ని ఆదేశించడంతో రెవెన్యూ, పోలీసు అధికారులు రంగంలోకి దిగారు. దీంతో ఆధార్ కార్డుల్లో వయస్సును మార్పు చేసిన మీ-సేవా కేంద్రాల నిర్వాహకులపై స్థానిక అధికారులతోపాటు, పోలీసులు కూడా విచారణ ప్రారంభించినట్టు సమాచారం.

పెన్షన్లకు అడ్డదారిలో....

ప్రభుత్వం వృద్ధులు, వితంతువులకు నెలకు రూ.1000 చొప్పున, దివ్యాంగులకు రూ.1,500 చొప్పున పింఛన్ ఇస్తున్న విషయం తెలిసిందే. వృద్ధులకు మైదాన ప్రాంతంలో అయితే 65 ఏళ్ల, ఏజెన్సీలో ఆదివాసీలు అయితే 50 ఏళ్ల నిండితే పింఛన్లు ఇస్తున్నది. ఈ నేపథ్యంలో తమ వాస్తవ వయసు 65 ఏళ్ల దాటిందని, కానీ రేషన్ కార్డు, ఆధార్ కార్డుల్లో తక్కువ వయసు నమోదైందని, వీటిని సరిచేయాలంటూ అధికారులకు పెద్దఎత్తున అర్జీలు వచ్చాయి. ఈ విషయాన్ని వారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో, సెల్ఫ్ డిక్లరేషన్ ద్వారా ఆధార్ కార్డుల్లో వయసుని సరిచేసుకోవచ్చని ప్రభుత్వం చెప్పింది. ఇదే అదనుగా భావించిన పలువురు, 65 ఏళ్ల నిండక పోయినా, ఆధార్ కార్డుల్లో వయసు మార్పించుకున్నారు. ఇందుకు జన్మభూమి కమిటీలు, అధికార పార్టీ నేతలు తమ వంతు సహకారం అందించారు. మీ-సేవా కేంద్రాలు, ఆధార్ నమోదు కేంద్రాల నిర్వాహకులు మామూళ్ల పర్వానికి తెరతీశారు. ఒక్కొక్కరి నుంచి వెయ్యి నుంచి రూ.2 వేల వరకు వసూలు చేసి, ఆధార్ కార్డుల్లో వయసును మార్చేశారు. అనంతరం పెన్షన్ కోసం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ బాగోతంపై డిసెంబరు 11న 'పెన్షన్లకు అడ్డదారి' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. పింఛన్లకు ఆధార్ కార్డులోని వయసునే ప్రామాణికంగా తీసుకుంటారన్న సమాచారంతో ఎక్కువ మంది మీ-సేవా కేంద్రాలకు వెళ్లి ఆధార్ కార్డుల్లో వయస్సు మార్చుకున్నట్టు తెలిసింది.

అధికారుల దర్యాప్తుతో

బోగస్ వయస్సు ధ్రువీకరణపై విచారణ జరపాలన్న మంత్రి అయ్యన్న ఆదేశంతో అధికారులు దర్యాప్తు చేపట్టారు. మీసేవాకేంద్రాల ద్వారా వయస్సు ధ్రువీకరణ మార్పుల జాబితాలు సేకరించి, ఆయా వ్యక్తుల వయస్సుపై మరింత లోతుగా విచారించనున్నట్టు తెలిసింది. ఉగాది నుంచి కొత్త పింఛన్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినందున ఈ లోగానే బోగస్‌ల ఏరివేత పూర్తవుతుందని చెబుతున్నారు. అలాగే పింఛన్ల మంజూరుకు స్మార్ట్ సర్వే వివరాలను ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది.

శవాలపై కాసులు!

.. (మొదటి పేజీ తరువాయి)

దోపిడీపై 'ఆంధ్రజ్యోతి' కథనం...

బేరం కుదిరితేనే..

మృతిచెందిన వ్యక్తి కుటుంబ సభ్యుల పరిస్థితిని బట్టి మార్చురీ సిబ్బంది రేటు ఫిక్స్ చేస్తారు. ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన కిందిస్థాయి సిబ్బంది ఒకరు ముందుగా మృతదేహాన్ని తీసుకువచ్చిన వారి బంధువుల వద్దకు వెళ్లి పరిస్థితిని అంచనా వేస్తారు. ఆర్థికంగా కలిగిన వారుగా భావిస్తే రేటు భారీగా చెబుతారు. పోస్టుమార్టం చేయడానికి సిద్ధమవుతున్న దశలో మార్చురీలోని కిందిస్థాయి సిబ్బంది మృతుడి బంధువుల వద్దకు వచ్చి ఇవ్వాల్సిన మొత్తాన్ని వివరిస్తారు. అందుకు వారు సరే అంటే వెంటనే పోస్టుమార్టానికి అధికారులు సిద్ధమవుతారు. కాదు..కూడదు అనే మాటలు వస్తే 'తరువాత చేద్దాం...మీకంటే ముందుగా వచ్చిన వారివి పూర్తవ్వనివ్వండి...' అంటూ జాప్యం చేస్తారు. ఒకవేళ సదరు సిబ్బంది చెప్పిన మొత్తం ఇవ్వడానికి మృతుడి బంధువులు అంగీకరిస్తే వెంటనే పోస్టుమార్టం పూర్తిచేసేందుకు వైద్యులు సిద్ధమవుతారు.

డిమాండ్‌ను బట్టి రేటు..

సాధారణంగా కేజీహెచ్ మార్చురీలో ప్రతి రోజూ సగటున 5-8 వరకు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహిస్తారు. అయితే కొన్ని సందర్భాల్లో వీటి సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. అటువంటి సమయంలో వేగంగా పోస్టుమార్టం కావాలనుకునేవారు ఎక్కువ మొత్తంలో చెల్లించేందుకు ముందుకువస్తే వారి పని వేగంగానే పూర్తవుతుంది. నిరుపేదలు, డబ్బు చెల్లించలేని వారైతే వారికి రెండు రోజులు కూడా పట్టేందుకు అవకాశముంటుంది. అంటే పోస్టుమార్టం పూర్తికావడం మృతుడి బంధువులు చెల్లించే మొత్తాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. పోస్టుమార్టం మరీ వేగంగా కావాలనుకుంటే రూ.6000 నుంచి 7000 వరకూ తీసుకుంటున్నట్టు తెలుస్తోంది.

రూ.4 వేలు చెల్లించాల్సిందే..

కనీసం నాలుగు వేల రూపాయలన్నా తీసుకువస్తే గానీ ఇక్కడ పని పూర్తి కాదన్నది అందరూ చెప్పుకునే మాట. బతికేందుకు అవసరమైన చికిత్సకు ఈ ఆస్పత్రిలో పైసా ఖర్చు చేయాల్సిన అవసరం లేదు గానీ, చనిపోతే మాత్రం తప్పకుండా ఖర్చు వుంటుందని అంటుంటారు. పోస్టుమార్టం ప్రారంభించే ముందు మృతదేహం ప్యాకింగ్ కోసం అంటూ రూ.1000-1500 వరకు తీసుకుంటారు. పోస్టుమార్టం నిర్వహించే వైద్యుడికి మృతుడి బంధువుల సామర్థ్యాన్ని బట్టి రూ.2000 నుంచి రూ.3500 వరకు చెల్లించుకోవాల్సి ఉంటుంది. పోస్టుమార్టంలో వైద్యులకు సహకరించే తోటికి రూ.1000 నుంచి రూ.1500 వరకు ఇవ్వాల్సి ఉంటుంది. మరీ నిరుపేద, సాధారణ కుటుంబాలకు చెందినవారైతే మొత్తం రూ.4000 చెల్లించాల్సి వుంటుంది.

నలుగురు వైద్యులు

ఆంధ్రా మెడికల్ కళాశాలలోని ఫోరెన్సిక్ విభాగం ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహిస్తారు. ఈ విభాగంలో ముగ్గురు వైద్యులు, ఒక సీనియర్ రెసిడెంట్ పోస్టుమార్టం ప్రక్రియను నిర్వహిస్తారు. వీరికి సహాయంగా ఈ విభాగంలో పనిచేసే స్వీపర్లు, కిందిస్థాయి సిబ్బందినే తోటీలుగా వినియోగించుకుంటున్నారు. అయితే ఈ విభాగంలో పనిచేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడం, తదితర కారణాల వల్ల వసూళ్లకు పాల్పడుతున్న విషయం తెలిసినా ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోతున్నారని చెబుతున్నారు.

శోకంతో పని లేదు..

కుటుంబ సభ్యుడిని కోల్పోయి వేదనలో ఉన్నా...ఇక్కడి సిబ్బంది అవేమీ పట్టించుకోకుండా డబ్బు కోసం వేధిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఒకపక్క కుటుంబ సభ్యుడిని కోల్పోయామన్న శోకంతోపాటు..డబ్బు చెల్లించాలన్న వేధింపులు మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయంటున్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో వున్న ఎంతోమంది అప్పటికప్పుడు బంధువుల వద్దో, ఇతరుల వద్దో అప్పు చేసో, తమ దగ్గర ఉన్న వస్తువులను విక్రయించో వారికి డబ్బు ముట్టజెబుతున్నారు.

బహిరంగ రహస్యమే..

మార్చురీలో జరిగే దందా గురించి ఎవరికీ తెలియదనుకుంటే పొరపాటు. ఎందుకంటే ఇక్కడి వసూళ్ల గురించి అందరికీ తెలుసు. మార్చురీలో వసూళ్ల గురించి కేజీహెచ్‌లో కిందిస్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకూ బహిరంగంగానే మా ట్లాడుకుంటారు.

అభిప్రాయాలు..

పేదోళ్లు అని చెప్పినా వినలేదు

- ప్రకాశ్, అగనంపూడి

మా దగ్గరి బంధువు దుర్గమ్మ ప్రమాదవశాత్తూ చనిపోయింది. పోస్టుమార్టం కోసం ఇక్కడికి తీసుకువచ్చాం. ఇక్కడి అధికారులు, సిబ్బంది భారీగా డబ్బు డిమాండ్ చేశారు. ఇక్కడికి తీసుకురావడానికి మా వాళ్లంతా కలిసి కొంత మొత్తం ఎత్తుకుని వచ్చాం. ఒక్క చిన్నబాబు మాత్రమే వాళ్ల కుటుంబంలో మిగిలాడు..పేదోళ్లని అని చెప్పినా వినలేదు. డబ్బులు ఇస్తే పని జరుగుతుందన్నారు. మృతదేహం ప్యాకింగ్ సామగ్రికి మొదట రూ.1000 ఇచ్చాం. డాక్టర్‌కు రూ.2500, తోటికి రూ.1200 ఇచ్చాం. అగనంపూడి తీసుకెళ్లేందుకు ప్రైవేట్ వాహనం డ్రైవర్‌కి రూ.2500 ఇచ్చాం. రూ.3500 అడిగారు..

అప్పుచేసి మరీ ఇచ్చాం

- రామారావు, బొబ్బిలి



మా బావ మరిది ప్రమాదవశాత్తూ చనిపోతే పోస్టుమార్టం నిమిత్తం ఇక్కడకు తీసుకువచ్చాం. రూ.3500 అవుతుందని చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులున్న కుటుంబమని చెప్పినా పట్టించుకోలేదు. ఇస్తేనే వేగంగా పని జరుగుతుందని చెప్పారు. ఎందుకు ఇవ్వాలని అడిగితే ఎవరూ పట్టించుకోవడం లేదు. వాళ్లతో గొడవపడి పోస్టుమార్టం లేట్ చేయించుకునే కంటే డబ్బు లు చెల్లించి వేగంగా పని చేయించుకుని వెళ్లిపోవాలని తప్పనిసరి పరిస్థితుల్లో అప్పు చేసి మరీ వాళ్లకు డబ్బులు ఇచ్చాం. రూ.5 వేలు ఉంటేగానీ పోస్టుమార్టం కూడా చేసుకోలేని పరిస్థితి ఇక్కడ ఉంది.

డబ్బివ్వకుంటే మరుసటి రోజుకు వాయిదా

- టీవీ రమణ, పార్వతీపురం

పోస్టుమార్టం చేయడానికి రూ.3500 అడిగారు. అంత డబ్బు చెల్లించలేమని అంటే సైలెంట్‌గా వెళ్లిపోయారు. మళ్లీ పోస్టుమార్టం పూర్తి చేయండి సార్ ఇప్పటికే చాలా సమయం అయిందని అడిగితే ఖాళీ లేదు....రేపు చేస్తామని చెప్పారు. తరువాత తోటీ దగ్గరకు వెళ్లి మాట్లాడితే డబ్బులు ఇవ్వాలని చెప్పాడు. డబ్బులు ఇస్తే వెంటనే పని పూర్తవుతుందన్నాడు. మా బంధువులు దగ్గర తీసుకుని వారికి చెల్లించాం. ఇంత దారుణంగా ఉంటే చావు కూడా మాలాంటి నిరుపేదలకు నరకంగానే కనిపిస్తోంది.

ఫిర్యాదు చేస్తే చర్యలు

- డాక్టర్ పీవీ సుధాకర్, ప్రిన్సిపాల్, ఆంధ్రా మెడికల్ కళాశాల



పోస్టుమార్టం నిర్వహించడానికి వైద్యులు డబ్బులు తీసుకుంటున్నారని చాలామంది చెబుతున్నారు. డబ్బులు అడి గినప్పుడు ఎవరైనా వచ్చి మాకు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. డబ్బు ఇచ్చిన వారిని అడిగితే పని వేగంగా కానివ్వడానికి ఇచ్చామని, 5 గంటల తరువాత కూడా పోస్టుమార్టం చేయడం వల్ల ఇచ్చామని చాలామంది చెబుతున్నారు. కొన్నిసార్లు పెద్ద పెద్ద వ్యక్తులు ఫోన్‌లు చేసి వైద్యులపై ఒత్తిడి తీసుకువచ్చి మరీ పోస్టుమార్టం పూర్తి చేయించుకుంటున్నారు. ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్‌లోని ఒక్కో వైద్యుడు ఏడాదికి 200కు మించి పోస్టుమార్టం నిర్వహించకూడదు. కానీ, ఇక్కడి సిబ్బంది కొరత, ఇతర కారణాల వల్ల అంతకంటే చాలా ఎక్కువ చేస్తున్నారు. ఏది ఏమైనా డబ్బులు తీసుకున్నట్టు తేలితే చర్యలు తప్పవు.

అనకాపల్లిలోనూ అదే పరిస్థితి

● పోస్టుమార్టం పూర్తికావాలంటే చెయ్యి తడపాల్సిందే

అనకాపల్లి టౌన్, జనవరి 2: వైద్యుల చేతులు తడిపితే గానీ పోస్టుమార్టం పూర్తికాని పరిస్థితి అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయంలో నెలకొని వుంది. గ్రామీణ జిల్లాకు ప్రధాన కేంద్రమైన అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయంలో నిరుపేదలకు ఉచితంగా మెరుగైన వైద్యసేవలు దుతున్నాయని పేరు వున్నప్పటికీ, పోస్టుమార్టం విషయంలో మాత్రం విమర్శలు వున్నాయి. ఇక్కడ పోస్టుమార్టానికి ఒక ధర నిర్ణయించిన వైద్యులు ఆ డబ్బు నేరుగా తీసుకోరు. సెక్యూరిటీ సిబ్బంది ద్వారా వ్యవహారం నడిపిస్తుంటారు. పోస్టుమార్టం నిర్వహించాలంటే వైద్యునికి ఐదు వేల రూపాయలు మృతుని కుటుంబసభ్యులు చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిసింది. ఇంకా మార్చురీ గది సెక్యూరిటీకి 1500 రూపాయలు, వైద్యుని సమక్షంలో మృతదేహం కోసే తోటి (సిబ్బంది)కి వెయ్యి రూపాయల ధర నిర్ణయించినట్టు భోగట్టా. చనిపోయిన వ్యక్తి స్థోమతను బట్టి ఈ ధరలు పెరిగిన సందర్భాలు లేకపోలేదు.

అసలే మనిషి చనిపోయి తీవ్ర క్షోభ అనుభవిస్తున్న కుటుంబాలను మామూళ్ల పేరుతో ఇబ్బందులకు గురిచేయడం విమర్శలకు తావిస్తోంది. పోస్టుమార్టానికి వైద్యులు డబ్బు డిమాండ్ చేస్తున్న విషయాన్ని పలువురు ఇటీవల స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. వైద్యులకు ఆయన హెచ్చరికలు చేశారు. అయినా పరిస్థితి ఏమాత్రం మారలేదంటున్నారు. గత వారం రేబాక గ్రామం వద్ద గొల్లపేటవాసి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. చీకటిపడిపోతున్న సమయంలో ప్యాకింగ్‌కు వెయ్యి రూపాయలు ఇస్తారా? ఇవ్వరా? అని సిబ్బంది భీష్మించుకుని కూర్చున్నట్టు తెలిసింది. కోడూరు సర్పంచ్ కలుగజేసుకొని 700 రూపాయలు ఇప్పించిన తరువాత మృతదేహాన్ని ప్యాకింగ్ చేసి ఇచ్చారు. ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పోస్టుమార్టానికి పైసలు ఇచ్చే విధానానికి చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.


Describe Darwin's theory of evolution

10th Biology

Heredity


1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.
So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.
Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.
According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.
1.Population remains fairly constant even though all species produce a large number of off springs.
2. This is due to 'competition' or struggle for existence between same and different species.
3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.
4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.
Variations are beneficial to the species because:
1. They enable the organisms to adapt themselves in changing environment.
2. Variations form the basis of heredity.
3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:
1. Sexual reproduction results into variations.
2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.
3. Genetic drift provides diversity without any adaptation.
4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.
Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.


9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.
Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.
The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:
1. DNA studies.
2. Number of chromosome is same,
3. All have a common ancestor.
4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.


11. Give one example each of characters that are inherited in humans and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.
The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)
With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:
- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.
Due to variation during sexual reproduction one green beetle evolved among them.
This green beetle can pass the colour to its progeny which are green beetles.
Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.
The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.
The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.
(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.
(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.
Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.
(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.
Thus, fossils have an importance in deciding evolutionary relationship.
Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
a) Network b) Design
c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
a) C b) Pascal c) Both of Above
d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
a) Networks b) Modules
c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
a) Object b) Inheritance
c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:**
a) Object b) Interface
c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
a) Inheritance b) Object
c) Package d) None of These
9. **SRP stands for:**
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These
10. **OCP stands for:**
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These
11. **LSP stands for:**
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These
12. **DIP stands for:**
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These
13. **ISP stands for:**
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These
14. **OOP was practiced in the:**
a) 1970s b) 1980s
c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
a) 1930s b) 1960s
c) 1950s d) None of These
16. **Full form of DOS:**
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These
17. **DOS file names are restricted to:**
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These
18. **OLE stands for:**
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These
19. **Which shows the name of file:**
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These
20. **Open, Print and Save display on:**
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These
22. **Presentations made on:**
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These
23. **Slides prepares in:**
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These
25. **RDBMS means:**
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These
27. **Full form of IP:**
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These
28. **PPP stands for:**
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These
29. **URL is:**
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These
30. **KVM stands for:**
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These
31. **SAN refers to:**
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These
32. **Full form of COMPUTER is:**
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These
33. **COBOL is:**
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These
34. **Ctrl + A is for:**
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
a) To Italic b) To Redo
c) To Save d) None of These
36. **SIM means:**
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These
37. **CPU is:**
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These
38. **Cable TV network is example of:**
a) MAN b) LAN
c) VAN d) None of These
39. **RAM stands for:**
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These
40. **ROM stands for:**
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These
41. **Which device connects LAN to Internet :**
a) HTML b) Bridge
c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These
43. **What do you do to start the slide show:**
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

ఆకట్టుకున్న 'శ్రీకృష్ణ లీలలు'

- మునగపాకలో సురభి నాటకోత్సవాలు ప్రారంభం
- రెండు రోజుల పాటు నిర్వహణ


శ్రీకృష్ణ లీలలు నాటకంలో ఓ దృశ్యం

మునగపాక, జనవరి 2 : మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదినం సందర్భంగా మంగళవారం రాత్రి నుంచి మునగపాకలో సురభి నాటకోత్సవాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజల పాటు జరిగే ఉత్సవాల్లో భాంగా మొదటి రోజు ప్రదర్శించిన శ్రీకృష్ణ లీలలు నాటకం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. మెయిన్ రోడ్డుపై పెంటకోట వెంకటరావు స్థలంలో ప్రత్యేకంగా కళావేదిక తయారు చేశారు. సుమారు మూడు వేల మంది ప్రేక్షకులు ఈ నాటకాన్ని తిలకించారు. వైకుంఠంలో శ్రీ మహావిష్ణువు ప్రత్యక్షం, అంతఃపురంలో చెలికత్తెల సందర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. నిర్వాహకులు పెంటకోట రమణబాబు, ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, కాండ్రేగుల చందు, నేమాల పూర్ణ ప్రేక్షకులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

సురభి నాటకంలో దృశ్యం ప్రత్యేకం

సురభి నాటకంలో దృశ్యం ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని, కన్నుమూసి తెరిచేలోపు ఏం జరుగుతుందోనన్న ఉత్సాహంతో నాటకాన్ని తిలకించేలా చేయడం దీని ప్రత్యేకతని సురభి వెంకటేశ్వర నాట్య మండలి నిర్వాహకుడు వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన ఇక్కడి విలేఖరులతో మాట్లాడారు. 1885 నుంచి 132 ఏళ్లుగా నాటకమే జీవితంగా సురభి కుటుంబం జీవిస్తుందన్నారు. జాతీయంగానే కాకుండా ప్రపంచంలోనే సురభి నాటక బృందానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు కొణతాల లక్ష్మీనారాయణ, కొణతాల రఘునాథ్, డీవీ కృష్ణారావు,పద్మశ్రీ అవార్డు గ్రహీత నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

12న కృష్ణాదేవిపేటలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

కృష్ణాదేవిపేట, జనవరి 3 : గొలుగొండ మండలంలోని కృష్ణాదేవిపేట ఉన్నత పాఠశాలలో ఈనెల 12 నుంచి 18వ తేదీ వరకు జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు జరగనున్నట్టు తారక్ యువసేన సభ్యులు రుత్తల శేఖర్, బొడ్డు సంతోష్, తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు ప్రకటన విడుదల చేశారు. సంక్రాంతి సందర్భంగా ఈ పోటీలు నిర్వహి స్తున్నామని, ప్రథమ బహుమతి కింద రూ. 15వేలు, ద్వితీయ బహుమతి కింద రూ.10వేలు, తృతీయ బహుమతి కింద రూ.5 వేల ఇవ్వనున్నట్టు చెప్పారు.ఆసక్తి గలవారు రూ.500 ఫీజు చెల్లించి, 11వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు 85003 71713, 83318 36998, 95339 33146 సెల్ నంబర్లను సంప్రదించాలని వారు చెప్పారు.

ఏడు నుంచి గుడివాడ కప్ క్రికెట్ పోటీలు

అనకాపల్లిటౌన్,జనవరి 2 : వైసీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ జన్మదిన వేడుకల్లో భాగంగా ఈ నెల ఏడు నుంచి అనకాపల్లి నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు జరగనున్నట్టు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు తెలిపారు. మంగళవారం వారు ఆయన పార్టీ కార్యాలయంలో పోటీలకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. 22వ తేదీ వరకు అనకాపల్లి మండలం గోపాలపురంలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు.

రాష్ట్రస్థాయి పరుగు పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక


ఎంపికైన విద్యార్థినులతో టీచర్లు

తామరం (మాకవరపాలెం), జనవరి 2 : రాష్ట్రస్థాయి పరుగు పోటీలకు మాకవరపాలెం ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు పాఠశాల హెచ్‌ఎం డీఎస్ఎన్ రాజు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఐదు జిల్లాల ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు గత నెల 28వ తేదీన విశాఖలో జిల్లాస్థాయి పరుగు పోటీలు నిర్వహించారు. ఇందులో 1500 మంది పాల్గొనగా జూనియర్ విభాగంలో 100, 200, 400 మీటర్ల పరుగు పోటీల్లో మాకవరపాలెం ఉన్నత పాఠశా లకు చెందిన సీహెచ్ నందిని, జి.సాయినందిని, అలాగే సీనియర్ విభాగంలో 100, 200, 400 మీటర్ల పోటీలో ఆర్. సౌమ్య గెలుపొందారు. వారు ఈ నెల 9,10 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్టు వ్యాయమ ఉపాధ్యాయిని శ్రీదేవి తెలిపారు.

జాతీయ తైక్వాండో పోటీల్లో డీపీఎన్ విద్యార్థి ప్రతిభ


మహేష్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కశింకోట, జనవరి 2 : కేరళలో జరిగిన జాతీయ తైక్వాండో పోటీల్లో కశింకోట డీపీఎన్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థి డి. మహేష్ ప్రతిభ చూపాడు. పోటీల్లో రన్నర్‌గా నిలిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.కేరళలోని కానురు జిల్లాలో గత నెల 27 నుంచి 29వ తేదీ వరకు ఈ పోటీలు జరిగాయి. ఇందులో అండర్-17 విభాగంలో మహేష్ 49-54 కిలోల కేటగిరిలో వెండి పతకం సాధించాడు. కేవలం ఒక పాయింట్ తేడాతో బంగారు పతకం చేజారిపోయిందని వ్యాయామ ఉపాధ్యాయుడు గోపీనాథ్ చెప్పారు. విజేతను కోచ్ సత్యనారాయణ, పాఠశాల హెచ్‌ఎం శ్రీధర్‌రెడ్డి, తదితరులు అభినందించారు.

రాజాధిరాజ వాహనంపై స్వామివారు


రాజాధిరాజ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ

ఉపమాక (నక్కపల్లి), జనవరి 2 : మండలంలోని ఉపమాక క్షేత్రంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం రాజాధిరాజ వాహనంపై స్వామివారు, పల్లకీపై గోదాదేవి అమ్మవారు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి గజ వాహనంపై స్వామివారికి మాఢవీధుల్లో తిరువీధి సేవ జరిగింది. అంతకుముందు కొండపైన, దిగువనున్న ఆలయాల్లో ప్రధానార్చకుడు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, సత్యనారాయణాచార్యులు, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గోదాదేవి సన్నిధి వద్ద తిరుప్పావై పాశుర విన్నపం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బీహెచ్ఎస్ గోపాలాచార్యులు, శ్రీనివాసా సేవా సమితి సభ్యులు మీగడ ఈశ్వరరావు, కొప్పిశెట్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి మార్కెట్ ధరలు

కూరగాయలు (కిలో)



ఉల్లిపాయలు	రూ.45
బంగాళదుంపలు	రూ.15
టొమేటో	రూ.10
వంకాయలు(తెల్లవి)	రూ.40
వంకాయలు(నల్లవి)	రూ.40
బీరకాయలు	రూ.50
బెండకాయలు	రూ.40
దొండకాయలు	రూ.30
క్యారెట్	రూ.50
క్యాబేజీ	రూ.25
బీన్స్	రూ.60
కొబ్బరి కాయ(చిన్నది)	రూ.10
కొబ్బరికాయ(పెద్దది)	రూ.13
బీట్‌రూట్	రూ.40
మిర్చి	రూ.35
చిక్కుడు	రూ.40
గోరుచిక్కుడు	రూ.40
బరబాటీ	రూ.30
అల్లం	రూ.50
చేమదుంపలు	రూ.30
దోసకాయ	రూ.30
కాకరకాయలు	రూ.40
ఆనపకాయ(చిన్నది)	రూ.15
ఆనపకాయ(పెద్దది)	రూ.20
అరటికాయలు (మూడు)	రూ.20


పప్పు దినుసులు (కిలో)

కందిపప్పు	రూ.65
పెసరపప్పు	రూ.70
మినపపప్పు	రూ.65
శనగ పప్పు	రూ.65
పంచదార	రూ.40
ఇడ్లీనూక	రూ.28
గోధుమ రవ్వ	రూ.32
చింతపండు	రూ.180
మైదా	రూ.26

నూనె ధరలు (లీటర్)

పామోలిన్	రూ.70
సన్‌ఫ్లవర్	రూ.85
వేరుశనగ	రూ.120
కొబ్బరి	రూ.120
డాల్డా (కిలో)	రూ.70

కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో

విశాఖపట్నం	380
విజయనగరం	384
శ్రీకాకుళం	384

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	బ్యాగ్
లైవ్ ధర	109.00	95.00
విత్ స్కిన్	158.00	160.00
స్కిన్ లెస్	180.00	170.00

బెల్లం ధరలు(రూ.లలో)

	కనిష్ఠ	గరిష్ఠ
మొదటి రకం	2980	3560
రెండో రకం	2700	3220
మూడో రకం	2590	2970

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.



రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మర్రివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మర్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి





తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: ఫిబ్రవరి 26, 27, 28 ఉన్నాయి.
రూ.100 : ఫిబ్రవరి 26, 27, 28 ఉన్నాయి.
శ్రీనివాసమ్: ఫిబ్రవరి 26, 27, 28 ఉన్నాయి.
రూ.300 దర్శనం: ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఉన్నాయి.
ఆర్జిత సేవలు : మార్చి 3వ తేదీన ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: జనవరి 24వ తేదీ ఖాళీ ఉంది



రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్... 08924-226965



ఆర్టీసీ సమాచారం

APSRTC

అనకాపల్లి ఎంక్వైరీ	77300 37027
నర్సీపట్నం ఎంక్వైరీ	94932 11969
పాడేరు ఎంక్వైరీ (డీఎం)	73829 06333

మన్యం...ప్రకృతి అందాలకు చిరునామా..ఇక్కడ కనిపించే ప్రతి దృశ్యం ఒక అద్భుతం. ఆ అందాలను చూస్తే ప్రకృతికి మించిన చిత్రకారుడు ఉండరేమో అనిపిస్తుంది. ఒకవైపు ఎత్తైన కొండలు...మరోవైపు పచ్చని సోయగాలతో ప్రకృతి...ప్రతి మదిని పులకింపజేస్తాయి.సాధారణంగానే సహజసిద్ధమైన అందాలతో ఆకట్టుకునే మన్యం..ఇప్పుడు మరింత అందాన్ని ఒలకబోస్తోంది. కొద్ది రోజులుగా పడుతున్న మంచు ప్రకృతి ప్రేమికులను మరో లోకంలో విహరింపజేస్తోంది. దట్టమైన పొగ మంచుకు గిరులు పాల సంద్రంలా మారి కశ్మీర్ వాతావరణాన్ని తలపిస్తున్నాయి.

మంచు..చలి



లంబసింగిలో పర్యాటకుల సందడి

- చింతపల్లి, పాడేరులో దట్టమైన పొగమంచు
- పాల సంద్రంలా గిరులు
- 10 గంటల వరకు కనిపించని సూరీడు
- మంచు అందాలతో సందర్శకుల సందడి
- శీతల గాలులతో పెరుగుతున్న చలి తీవ్రత

పాడేరు/చింతపల్లి, జనవరి 2 : మన్యంలో రోజురోజుకి చలి తీవ్రత పెరుగుతోంది. ఐదు రోజులుగా కనిపించని మంచు మళ్లీ ఉదయం, సాయంత్రం దట్టంగా కురుస్తోంది. మంగళవారం లంబసింగిలో 5, చింతపల్లిలో 6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. స్థిరంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావడం, శీతల గాలుల ప్రభావం అధికంగా ఉండడంతో మధ్యాహ్నం కూడా చలి వణికిస్తోంది. ప్రస్తుతం మంచు కూడా అధికంగా కురుస్తుండడంతో లంబసింగి, చెరువు లవేనం, చింతపల్లి, తాజంగి ప్రాంతాలకు సందర్శకుల తాకిడి పెరిగింది. సూరీడు ఉదయం పది గంటల తరువాతే దర్శనమిస్తున్నాడు. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, కాఫీ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు. పర్యాటకులు మాత్రం మంచు అందాలను తిలకిస్తూ సందడి చేస్తున్నారు. రెవెన్యూ డివిజన్ కేంద్రం పాడేరు, పరిసర ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మంగళవారం ఉదయం పది గంటల వరకు పొగమంచు కమ్ముకుంది. మూడు రోజులుగా వాతావరణంలో మార్పుల వల్లఈ ప్రాంతంలో పొగమంచు అంతగా లేదు. ఆకాశం మేఘావృతం కావడంతో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. దీంతో మూడు రోజులుగా పాడేరు ప్రాంతంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. కానీ మంగళవారం మాత్రం కాస్తా సాధారణ వాతావరణం ఏర్పడింది.దీంతో తెల్లవారుజాము నుంచి ఉదయం పది గంటల వరకు దట్టంగా పొగమంచు పడింది. కనిష్ఠ ఉష్ణోగ్రత 11 డిగ్రీలుగా నమోదైంది.



పాడేరు పట్టణంలో 9 గంటలకు కురుస్తున్న మంచు

విద్యార్థులకు యూనిఫారం పంపిణీ



టి.అర్జాపురం (రావికమతం), జనవరి 2 : మండలంలోని టి.అర్జాపురం హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు టీడీపీ మండల అధ్యక్షుడు రాజాన కొండనాయుడు యూనిఫారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలను వినియోగించుకోవాలని కోరారు.

పట్టా ఇచ్చారు... స్థలం చూపరూ!



గంధవరం (చోడవరం రూరల్) : రాష్ట్రంలో నిరుపేదలకు కనీస అవసరమైన ఇంటి స్థలం వినతి కల్పించే ఉద్దేశ్యంతో 1999లో అప్పటి టీడీపీ ప్రభుత్వం సర్వే నెంబరు 24, ప్లాట్ నెంబరు 250లో స్థలం కేటాయించినట్టు పట్టా చేతికి అందించినా, ఇప్పటి వరకూ తనకు కేటాయించిన స్థలం చూపలేదని, మండలంలోని గంధవరం గ్రామానికి చెందిన వృద్ధురాలు నంబారు వెంకయ్యమ్మ జన్మభూమి సభలో అధికారులకు మొరపెట్టుకుంది. దీనికి సంబంధించి సంబంధిత అధికారుల వద్ద ఏళ్లు తరబడి మొరపెట్టుకున్న పలుమార్లు ఆఫీస్‌ల చుట్టూ తిప్పుతున్నారేగాని సమస్య పరిష్కరించలేదని వాపోయ్యింది. ప్రభుత్వం పట్టా ఇచ్చిన స్థలాన్ని తమకు చూపాలని వేడుకుంది.

సమన్వయంతో పని చేయాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం



అడ్డూరు జన్మభూమి సభలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

చోడవరం, జనవరి 2 : జన్మభూమి కార్యక్రమం జరిగే అన్ని రోజులూ అన్ని శాఖల అధికారులు జన్మభూమి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం మండలంలోని అడ్డూరులో జరిగిన జన్మభూమి ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ రోజూ సర్పంచ్ కార్యదర్శి ఆధ్వర్యంలో స్థానికులతో సమావేశమై రోజుకో అంశంపై చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలని, మధ్యాహ్నం 3 గంటలకు సీఎం ప్రసంగాలు అందరూ వినేలా చూడాలని సూచించారు. మండల, నోడల్ బృందాలు సమన్వయంతో కార్యక్రమం అమలు చేయాలని కోరారు. అలాగే జన్మభూమిలో సాధికార మిత్రలు సేవలు వినియోగించుకోవాలని సూచించారు. వారిని ఈ కార్యక్రమంలో శిక్షణ కింద వినియోగించుకోవాలన్నారు. ప్రతి రోజూ జన్మభూమి సభలకు గ్రామాల్లో ముందస్తుగా ప్రచారం చేయాలని, జనం బాగా వచ్చేలా చూడాలని ఆదేశించారు. జన్మభూమి సభలపై రాజధాని నుంచి రోజూ ఫోన్ చేసి ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారని అందువల్ల క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు.. అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించామని, ఇంకా కేవలం వెయ్యి కిలోమీటర్లు మాత్రం నిర్మించాల్సి ఉందని అవి కూడా వచ్చే ఏడాదిలో పూర్తి చేస్తామని తెలిపారు.

కలెక్టర్‌కు వినతుల వెల్లువ

కలెక్టర్‌కు స్థానికులు పెద్ద సంఖ్యలో సమస్యలపై వినతిపత్రాలు అంజేశారు. ఆయన వాటిని అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. జన్మభూమి సభల వద్ద వినతుల అప్‌లోడ్ కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వైద్య సేవల అందిసున్నా తమకు రావలసిన పారితోషకాలు రావడం లేదని గ్రామానికి చెందిన ఆశ కార్యకర్తలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆ శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తమకు వికలాంగ కోటా కింద పింఛన్లు మంజూరు చేయలేదంటూ గ్రామానికి చెందిన వికలాంగులు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై జన్మభూమి సభలో దరఖాస్తు ఇస్తే తాను స్వయంగా పరిశీలిస్తానన్నారు.

సంక్షిప్తం



కూలీలకు జాబ్‌కార్డులు అందిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు నూకరాజు, తదితరులు

జాబ్‌కార్డులు పంపిణీ

చినపాచిల(రావికమతం), జనవరి 2: మండలంలోని చినపాచిల గ్రామానికి చెందిన కూలీలకు 430 జాబ్‌కార్డులను ఎంపీటీసీ సభ్యుడు ఎస్.నూకరాజు మంగళవారం పంపిణీ చేశారు. పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధి పని కోసం దరఖాస్తు చేసిన వారందరికీ జాబ్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోమటి శంకరరావు, పాలసంఘం అధ్యక్షుడు ఆదాడ రాజారావు, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



మోదమాంబకు ఘనంగా పూజలు

మాడుగుల, జనవరి 2 : స్థానిక మోదకొండమ్మ ఆలయంలో మంగళవారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజలు జరిపి మొక్కులు చెల్లించకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు జరుగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

జన్మభూమి-మాఊరు ప్రచార ర్యాలీ



గాంధీ గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చోడవరం టౌన్, జనవరి 2: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకంలో భాగంగా యూనిట్ 1, 2, 3 విద్యార్థులు జన్మభూమి-మాఊరు ప్రచార ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అంకుపాలెం, నర్సయ్యపేట, గాంధీ గ్రామం పంచాయతీల్లో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయబాబు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్లు ఆడారి అర్జున అప్పారావు, బి.పద్మ, డి.శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకులు విశ్వేశ్వరరావు, వి.సూర్యనారాయణ, మాల్యాద్రి, సత్యనారాయణ, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చదరంగంపై విద్యార్థులకు అవగాహన

చోడవరం టౌన్, జనవరి 2: స్థానిక ఉషోదయ కాన్సెప్ట్ స్కూల్‌లో చదరంగంపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. చెస్ నేషనల్ ప్లేయర్ ఎం.మల్లికార్జునరావు విద్యార్థులకు చెస్‌పై గల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం చెస్‌లో ప్రతిభ కనబరిచిన వారికి శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేశారు. ఉషోదయ విద్యా సంస్థల చైర్మన్ రమణాజీ, డీన్ వెంకటవాసు, స్కూల్ ప్రిన్సిపాల్ రెడ్డి సూర్య, ఎకడమిక్ కోఆర్డినేటర్ భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



ఎమ్మెల్యే రాజుకు కలెక్టర్ పరామర్శ



రాజును పరామర్శిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

చోడవరం టౌన్, జనవరి 2: స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజును జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు.

మంగళవారం అడ్డూరులో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ సమావేశానంతరం చోడవరంలోని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన తల్లి సావిత్రమ్మ మృతికి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి భోజనం చేశారు. అనంతరం విశాఖ బయలుదేరి వెళ్లారు.

శ్రీవారి కల్యాణోత్సవానికి స్థల పరిశీలన

లక్ష్మీపురం (చోడవరం రూరల్): జనవరి 2: మండలంలోని లక్ష్మీపురంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణ మహోత్సవం నిర్వహించేందుకు మంగళవారం స్థల పరిశీలన చేశారు. టీటీడీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ధర్మప్రచారక్ నరసింహాచారి మాట్లాడుతూ ఫిబ్రవరి 5న గ్రామంలోని దళితవాడలో శ్రీనివాస కళ్యాణం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.



లక్ష్మీపురంలో స్థల పరిశీలన చేస్తున్న టీటీడీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్

నర్సీపట్నం నియోజకవర్గం

పేదలకు దుప్పట్లు పంపిణీ

మాకవరపాలెం, జనవరి 2: క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో 50 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్టు క్రీస్తు సంఘం మండల అధ్యక్షుడు, పాస్టర్ కె. మనష్యే తెలిపారు. మంగళవారం స్థానిక బీసీ కాలనీలో ఉన్న క్రీస్తు సంఘం చర్చిలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న పాస్టర్ మనష్యే


నర్సీపట్నం బీసీకాలనీ జన్మభూమి సభలో ప్రతిజ్ఞ చేస్తున్న చైర్‌పర్సన్ అనిత, అధికారులు


జన్మభూమి సభలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అనిత


నర్సీపట్నం మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న అనిత, సన్యాసిపాత్రుడు

పేదల అభ్యున్నతే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

నర్సీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ చింతకాయల అనిత

నర్సీపట్నం టౌన్, జనవరి 2: పేదల అభ్యున్నతే టీడీపీ ప్రభుత్వం ధ్యేయమని మున్సిపల్ చైర్‌పర్సన్ చింతకాయల అనిత అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,4 బీసీకాలనీ, ఎస్సీకాలనీ, పాతసంతబయలు, పీనారిపాలెం వార్డులలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. బీసీకాలనీ, పీనారిపాలెం సభలలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత హాజరుకాగా, 3, 4 వార్డులలో వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడు హాజరయ్యారు. ఈసందర్భంగా అర్హులకు మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్నకానుకలు, రైతు రుణ ఉపశమన పత్రాలు, చంద్రన్న బీమా మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ఐసీడీఏస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అంతకుముందు జన్మభూమి ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో అనిత మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రతియేటా జనవరి మొదటివారంలో జన్మభూమి సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఐదోవిడత జన్మభూమిలో అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సురేంద్ర, డీఈఈ కామేశ్వరరావు, ఏసీడీపీవో రమణి, వైద్యాధికారిణి కనకదుర్గతోపాటు కౌన్సిలర్లు మాకిరెడ్డి విజయకుమారి, లాలం వరహాలమ్మ, మామిడి అరుణకుమారి, గొలుసు సుమజ, చెరుకూరి సత్యనారాయణ, గవిరెడ్డి స్వామినాయుడు, పైల గోవిందరావు, రుత్తలకృష్ణ, జాలుమూరి బంగార్రాజు, తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం రూరల్‌లో..

అభివృద్ధి, సంక్షేమం టీడీపీ ప్రభుత్వానికి రెండు కళ్లు వంటివని మండలాధ్యక్షురాలు సుకల రమణమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని అమలాపురంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప సర్పంచ్ వరహాలమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నద న్నారు. అనంతరం 27 కొత్త రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వీవీ రమణ, ఎంపీడీవో ఎన్.జయమాధవి, మండల ప్రత్యేకాధికారి సీహెచ్ మహాలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షులు శ్రీరంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాదేవిపేటలో..

జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని మండల ప్రత్యేకాధికారి ఆర్. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఏఎల్‌పురం, కృష్ణాదేవిపేట, సీహెచ్ నాగాపురం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ, అన్ని సమస్యల పరిష్కారానికి జన్మభూమి ఉపయోగపడుతుందన్నారు. జడ్పీటీసీ సభ్యుడు తారకవేణుగోపాల్, ఎంపీపీ లక్ష్మీనారాయణ, ఏఎంసీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బడుగు, బలహీన వర్గాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకే అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అనంతరం సమస్యలపై వినతులను స్వీకరించారు. తర్వాత కొత్తరేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు, చంద్రన్న సంకాంత్రి కానుకలు, తదితర వాటిని అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ముందుగా గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు లగుడు పద్మ, కొలగాని రామారావు, తహసీల్దార్ అంబేడ్కర్, ఎంపీడీవో సువర్ణరాజు, ఈవోపీఆర్‌డీ త్రిమూర్తులు, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఎంఈవో నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెంలో..

భూములు ఆన్‌లైన్ కాకపోవడంతో రాయితీ రుణాలు అందకుండా పోతున్నాయని జి.గంగవరం సర్పంచ్ భర్త సబ్బవరపు రమణ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జి.గంగవరం, శెట్టిపాలెం, పెద్దిపాలెం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. తొలుత జరిగిన జిగంగవరం సభలో ముఖ్యమంత్రి సందేశంతోపాటు ప్రతిజ్ఞను చేశారు. అనంతరం సర్పంచ్ భర్త రమణ మాట్లాడుతూ భూముల ఆన్‌లైన్ చేయకపోవడంతో చివరకు వ్యవసాయ రుణాలు కూడా అందడం లేదని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. దీనిపై మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస కుమార్ స్పందిస్తూ, భూముల ఆన్‌లైన్ కోసం దరఖాస్తు చేసుకుంటే నమోదు చేస్తామని చెప్పారు. గ్రామానికి కొత్తగా 15 పింఛన్లు, ఎన్‌టీఆర్ గృహాలు మంజూరు చేశారని చెబుతుండగా స్థానికులు అడ్డుతగిలారు. గత నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమాల్లో అర్హులు ధరఖాస్తులు చేసినా నేటికీ పింఛన్లు మంజూరు కాలేదని, నీరు-చెట్టు పథకం కింద చెరువుల్లో మట్టి ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకున్నారని స్థానికులు బంగారు ఎర్రి నాయుడు, వార్డు మెంబరు అప్పలనాయుడు నిలదీశారు. అనంతరం చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉదయశ్రీ, ఎంపీపీ రుత్తల చిన్నయ్యమ్మ, సర్పంచ్ సత్యవతి, తామరం పీఏసీఎస్ అధ్యక్షుడు అల్లు రామునాయుడు, తహసీల్దార్ తారకేశ్వరి, డెయిరీ డైరెక్టరు సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ వొబ్బలరెడ్డి వెంకటరమణ, ఈవోపీఆర్‌డీ సత్యనారాయణ, డీటీ ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.


నర్సీపట్నం రూరల్: అమలాపురంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం


కృష్ణాదేవిపేటలో రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు వేణుగోపాల్, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు


మాకవరపాలెం: జి.గంగవరంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసకుమార్

పాడి రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ లక్ష్యం

గొలుగొండ, జనవరి 2: పాడిరైతుల సంక్షేమమే ధ్యేయమని విశాఖ డెయిరీ డైరెక్టర్ చిటికెల రాజకుమారి అన్నారు. మంగళవారం అమ్మపేట, కంఠారం గ్రామాల్లో 140 మంది రైతులకు రూ.2,45 లక్షల సంక్రాంతి బోనస్‌ను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పాడి రైతులకు ఏడాదిలో ఐదు దఫాలు బోనస్‌లు ఇస్తున్నామన్నారు.

రైతులకు వడ్డీ లేకుండా పాడి గేదెల కొనుగోలుకు రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మపేట పాల డెయిరీ అధ్యక్షుడు గొల్లి సత్తిబాబు, రూటు సూపర్‌వైజర్ గంగేష్ పాల్గొన్నారు.


అమ్మపేటలో పండగ బోనస్సు, గిన్నెలు పంపిణీ చేస్తున్న డైరెక్టర్ రాజకుమారి

సంక్షిప్తం


సంక్రాంతి బోనస్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

డెయిరీ పథకాలను సద్వినియోగం చేసుకోండి

తామరం(మాకవరపాలెం), జనవరి2: పాడి రైతులకు డెయిరీ అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విశాఖ డెయిరీ డైరెక్టరు ఎస్. సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం తామరంలో పాడి రైతులకు సంక్రాంతి బోనస్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం డివిజన్‌లో 30 వేల మంది రైతులకు రూ.4కోట్లు సంక్రాంతి బోనస్‌తోపాటు దాణా గిన్నిలను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొంతిన చెల్లారత్నం, సంఘం అధ్యక్షురాలు జి.లక్ష్మి, డెయిరీ మేనేజరు సత్యనారాయణ, హరిబాబు, నూకినాయుడు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కాని జన్మభూమి ఎందుకు?

సీపీఐ నేతల విమర్శ


చోద్యంలో విలేకర్లతో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

కృష్ణాదేవిపేట, జనవరి 2: ప్రజాసమస్యలు పరిష్కారం కాని జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఒరిగిందేమీ లేదని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాకిరెడ్డి రామునాయుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేకా సత్యనారాయణ ఎద్దేవా చేశారు. మంగళవారం చోద్యంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ జన్మభూమి ఉద్దేశ్యం మంచిదైనప్పటికీ ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రేషన్ డిపోల్లో 14 రకాలు చంద్రన్న కానుకలు ఇస్తామన్న ప్రభుత్వం ఆరు రకాల కానుకలు ఇవ్వడంతో సరిపెట్టారని విమర్శించారు. ఈ సమావేశంలో నల్లబిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీకన్య - ఎంసీఏ
కన్య - జమాంజీ-2
కన్యమినీ -ప్రాజెక్ట్‌జెడ్
సాయిశ్రీకన్య - ఒక్కక్షణం
రాజుమూవీమ్యాక్స్ -హలో
బంగార్రాజు - 2కంట్రీస్

చంద్రన్న కానుకల పంపిణీ ప్రారంభం

గుంటపల్లి(పాయకరావుపేట), జనవరి 2 : మండలంలోని గుంటపల్లి గ్రామంలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ కార్యక్రమాన్ని జీసీఆర్ ఫౌండేషన్ అధినేత గెడ్డం బుజ్జి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు పల్లి దుర్గారావు, కక్కల శ్రీను, సుంకర సూరిబాబు, వరహాలబాబు పాల్గొన్నారు.



మంత్రిచే ప్రభుత్వ పథకాల పంపిణీ

నక్కపల్లి, జనవరి 2 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు ప్రభుత్వ పథకాలను పంపిణీ చేశారు. మంగళవారం నక్కపల్లిలో జరిగిన గ్రామసభలో గత ఏడాది ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన చినదొడ్డిగల్లు, జానకయ్యపేట సర్పంచ్‌లు వెలగా శ్రీనివాసరావు, కురందాసు నూకరాజుకు రూ.75 వేలు చొప్పున నజరానాను ఆయన ఆందజేశారు.

❖ చంద్రన్న సంక్రాంతి సరుకులను మహిళలకు పంపిణీ చేశారు. ఇందులో ఎన్ని రకాల సరుకులుంటాయో తెలుసా? అని కార్డుదారులను ప్రశ్నించారు. ఒక సంచిలో వుండే సరుకుల వెల ఎంత ఉంటుందని జేసీ సృజనను ప్రశ్నించగా రూ.260 ఉంటుందని ఆమె చెప్పారు.

❖ ఆర్థిక శాఖ మంత్రి యనమలకు జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు మాతా గుర్నాధరావు, మత్స్యకార నాయకులు పిక్కి శ్రీనివాసరావు, గోసల చినతాతారావు తదితరులు వలను బహూకరించారు.

- ఉత్తమ పంచాయతీలకు నజరానా
- రేషన్‌కార్డుదారులకు చంద్రన్న కానుకలు
- రైతులకు ట్రాక్టర్లు

❖ పాయకరావుపేట నియోజకవర్గానికి మంజూరైన రైతు రథాలను మంత్రి యనమల పంపిణీ చేశారు. మొదటి విడతగా 30 ట్రాక్టర్లను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ నియోజకవర్గానికి 66 ట్రాక్టర్లు వ్యవసాయ యాంత్రీకరణ కోసం రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆమె చెప్పారు.

❖ పాయకరావుపేట నియోజకవర్గానికి వచ్చిన మంత్రి యనమలను దుశ్శాలువతో ఎమ్మెల్యే అనిత, మాజీ ఎంపీపీ దేవర సత్యానారాయణ, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కురందాసు నూకరాజు తదితరులు సత్కరించి,జ్ఞాపికలను బహూకరించారు.



చంద్రన్న కానుకలను అందజేస్తున్న మంత్రి యనమల, ఎమ్మెల్యే అనిత, జెసీ సృజన

❖ అనంతరం ఆర్థికశాఖ మంత్రి యనమల కూడా ఎమ్మెల్యే అనితను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీలో ఎమ్మెల్యే అనిత ఒక ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు పొందారన్నారు.

❖ ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో కోరాడ సూర్యారావు, ఈవోఆర్‌డీ పీఎస్ కుమార్, దేవవరం సర్పంచ్ దేవర సత్యనారాయణ, వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, ఎస్.రాయవరం టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు నల్లపురాజు వెంకట్రాజు, దేవరపు శివ తదితరులు పాల్గొన్నారు.



రైతు రథం పంపిణీ చేస్తున్న యనమల



శ్రీనివాసరావు, నూకరాజులకు చెక్కు అందజేస్తున్న దృశ్యం



మంత్రిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే, టీడీపీ నేతలు

బీజేపీ నేతను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నక్కపల్లి, జనవరి 2 : నక్కపల్లిలో మంగళవారం జన్మభూమి సభలో పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన బీజేపీ సీనియర్ నాయకుడి కొల్నాటి అప్పారావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ తమ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెబుతుండగా, రుణమాఫీ ఎక్కడ జరిగింది? తనకు రుణమాఫీ జరగలేదని నక్కపల్లికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు కొల్నాటి అప్పారావు ప్రశ్నిస్తూ ఎమ్మెల్యే ప్రసంగానికి అడ్డు తగిలారు. దీంతో అక్కడే వున్న పోలీసులు ఈయన్ని బయటకు తీసుకు వెళ్లి అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం ఆయన్ని విడిచిపెట్టారు. అరెస్ట్ చేయలేదని హెచ్‌సీ వెంకటేశ్వరరావు చెప్పారు. ఐదుగురిని బైండోవర్ చేశామని చెప్పారు.

దేవాదాయశాఖ అభ్యంతరంతో ఆగిన రిజిస్ట్రేషన్లు

- జేసీ దృష్టికి తీసుకువెళ్లిన ఉపమాక ఎంపీటీసీ హరిబాబు
- ఆర్డీవోతో చర్చించిన జేసీ సృజన
- ఎండోమెంట్‌కు సంబంధం లేదన్న ఆర్డీఓ సూర్యారావు

నక్కపల్లి, జనవరి1 : మండలంలోని ఉపమాక గ్రామకంఠంలో వున్న ఇళ్లు, భూములు రిజిస్ట్రేషన్లు దేవాదాయశాఖ అభ్యంతరంతో లిచిపోయాయని, దీనివల్ల గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని జాయింట్ కలెక్టర్ సృజన, ఎమ్మెల్యే అనిత దృష్టికి ఎంపీటీసీ సభ్యుడు కొప్పిశెట్టి హరిబాబు తీసుకు వచ్చారు. మంగళవారం ఉపమాక వచ్చిన వారిద్దరికి ఇక్కడ సమస్యను వివరించారు. 2017 సంవత్సరం ప్రారంభంలో 27.01 ఎకరాల గ్రామకంఠంలో వున్న స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు జరిగాయని, ఇటీవల రిజిస్ట్రేషన్లు సబ్ రిజిస్ట్రార్ చేయడం లేదన్నారు. అవి ఎండోమెంట్ భూములుగా తమకు లేఖలు అందాయని సబ్‌రిజిస్ట్రార్ అధికారులు చెబుతున్నారని హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కరించాలని జేసీ సృజనకు ఎమ్మెల్యే అనిత కోరారు. దీనిపై స్పందించిన జేసీ అక్కడే వున్న ఆర్డీవో కోరాడ సూర్యారావుతో చర్చించారు. వాస్తవానికి ఆ భూములకు, దేవాదాయ శాఖకు ఎటువంటి సంబంధం లేదని ఆర్‌డీఓ సూర్యారావు చెప్పారు. ఆలయాన్ని టీటీడీ స్వాధీనపర్చుకున్న తరువాత, ఎండోమెంట్ అధికారులు ఎందుకు లేఖ ఇచ్చారో అర్థంకాలేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఆర్డీవోను జేసీ సృజన ఆదేశించారు. జేసీని కలిసిన వారిలో మండల పరిషత్ చీఫ్ అడ్వైజర్ కళ్లేపల్లి బాబ్జీరాజు, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కురందాసు నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవోతో చర్చిస్తున్న జేసీ, ఎమ్మెల్యే

వెంకటనగరం రహదారికి మోక్షం

- ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం

వెంకటనగరం(పాయకరావుపేట), జనవరి 2 : మండలంలో వెంకటనగరం-కేశవరం రోడ్డు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. పాయకరావుపేట మండలంలో కేశవరం దాటిన తరువాత జంక్షన్ నుంచి సముద్ర తీరంలో ఉన్న వెంకటనగరం వరకు ఉన్న రహదారి ఏళ్ల తరబడి నిర్వహణ లేక అధ్వానంగా మారింది. దీంతో ప్రజల రాకపోకలకు, మత్స్యకారులు చేపల రవాణాకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత కృషి ఫలితంగా ఈ రోడ్డు పునర్నిర్మాణానికి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నిధులు రూ.50 లక్షలను మంజూరు చేసింది. ఈ నిధులు మంజూరై రెండేళ్లు కావస్తున్నా పనులు ప్రారంభంకాకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడేవారు. వెంకటనగరం గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులపై 'ఆంధ్రజ్యోతి'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణానికి రెండు నెలల క్రితం టెండరు ప్రక్రియ పూర్తయింది. గత నెలలో ఎమ్మెల్యే వంగలపూడి అనిత రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం రోడ్డు పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో వెంకటనగరం గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పనులు చేపట్టిన దృశ్యం

సంక్షిప్తం



సీమంతం నిర్వహిస్తున్న జేసీ, ఎమ్మెల్యే

సామూహిక సీమంతాలు

నక్కపల్లి, జనవరి 2 : స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని గర్భిణులకు సామూహిక సీమంతం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డెరెక్టర్ చిన్మయిదేవి ఆధ్వర్యంలో గర్భిణులకు జిల్లా జాయింట్ కలెక్టర్ సృజన, పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత, నక్కపల్లి సర్పంచ్ వీసం వెంకటలక్ష్మి తదితరులు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పోషక విలువలున్న ఆహారాలను తీసుకోవాలన్నారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో శారదాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ముగిసిన పాండురంగస్వామి అధ్యయనోత్సవాలు

పాయకరావుపేట, జనవరి 2 : స్థానిక పాండురంగస్వామి ఆలయంలోని ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గత నెల 29న ప్రారంభమైన అధ్యయనోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఐదు రోజుల పాటు నిర్వహించిన అధ్యయనోత్సవాల ముగింపులో భాగంగా మంగళవారం ప్రధాన అర్చకులు యి.కృష్ణస్వామి పాండురంగస్వామి, అమ్మవార్లకు విశేషాలంకరణ చేశారు. అనంతరం పెరుమాళ్ళకు తిరువారాధన, ధూప సేవ, తిరువాయి దివ్య ప్రబంధం, విన్నపం, చెంగోళం సాత్‌ముర, మంగళా శాసనం నిర్వహించారు. ఆలయ చైర్మన్ యాళ్ళ వరహాలబాబుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామివారి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు యి.నారాయణాచార్యులు, సిబ్బంది టి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 5వ తేదీన ధనుర్మాస సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆలయ చైర్మన్ యాళ్ళ వరహాలబాబు తెలిపారు.

సినిమా గైడ్

గౌతమ్ : టు కంట్రీస్
సూర్యమహల్: ఒక్క క్షణం
సాయిమహల్: హలో
లక్ష్మీ ఏసీ థియేటర్ : ఎంసీఏ

తిమ్మరాజుపేటలో ముగ్గుల పోటీ

మునగపాక, జనవరి 2:తిమ్మరాజుపేటలోని దళిత కాలనీలో సోమవారం రాత్రి రోహిణీ ట్రస్టు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. విజేతలకు ఆర్ఈ సీఎస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి.ఉమాశంకర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె. జగన్, నాయుడు, ఎం. బుజ్జి, ఆళ్ల భరత్ పాల్గొన్నారు.


బహుమతులు ఇస్తున్న నిర్వాహకులు



మార్టూరు సభలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ భవాని


ఎలమంచిలి మండలం ఏటికొప్పాక సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

కష్టపడి పనిచేస్తేనే ప్రగతి

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
- జెడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ
- అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి
- టీడీపీ పాలనతోనే రాష్ట్రాభివృద్ధి
- ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు
- నియోజకవర్గంలో జన్మభూమి సభలు ప్రారంభం


మునగపాకలోని టి. సిరసపల్లి సభలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

మార్టూరు, (అచ్యుతాపురం) జనవరి 2 : ఏ రంగంలోనైనా కష్టపడి చేస్తేనే ప్రగతి సాధ్యమని, గ్రామాల అభివృద్ధికి పాలకులు, అధికారులతో పాటు ప్రజా సహకారం కూడా అవసరమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ అన్నారు. మంగళవారం మార్టూరులో జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర విభజన తరువాత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుఎంతోకష్ట పడి దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అభివృద్ధి సాధిస్తున్నారని చెప్పారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకొని అధికారులు పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ అధికారులతో పాటు నాయ కులు ఇష్టపడి పని చేయాలే తప్ప కష్టపడి కాదన్నారు. ప్రజలకు కావల సింది ఉపన్యాసాలు కాదని, వ్యక్తిగత లబ్ధి అని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులకు చేరేలా తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 6900 పించన్లు ఇస్తున్నామని, అదనంగా మరో మూడువేలుమంజూరు చేస్తామన్నారు. అలాగే రూ. 37 కోట్ల రుణమాఫీ జరగ్గా నియోజకవర్గంలో రూ. 94.89 కోట్లతో సీసీ రోడ్లు వేసి జిల్లాలో ద్వితీయ స్థానం సాధించామన్నారు. అనంతరం డ్వాక్రా సంఘాలకు రుణాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇచ్చారు. వెదురువాడ, చోడపల్లి గ్రామాల్లో కూడా జన్మభూమి సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేకూరి శ్రీనివాస రాజు, జెడ్పీటీసీ సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, నోడల్ అధికారి ప్రకాష్, మండల ప్రత్యేఆధికారి మిల్టన్, ఎంపీడీఓ బలరాముడు, తహసీల్దార్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

ఎలమంచిలి, జనవరి 2 : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. బుధవారం ఏటికొప్పాక, బయ్యవరం గ్రామాలతో పాటు మున్సిపాలిటీలోని కొత్తపాలెం, రామ్‌నగర్, పాతవీధి వార్డుల్లో జన్మభూమి సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఏటికొప్పాకలోజరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని చెప్పారు. కాగా ఈ సభలో కొందరు వైసీపీ నేతలు అర్హులైనా కొందికి సంక్షేమ పథకాలు అందడం లేదని, వారి అవస్థలు పట్టించుకోవాలని కోరారు. దీనిపై నేతలు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చెర్‌పర్సన్ లాలం భవాని, మండల పరిషత్ ముఖ్య సలహాదారుడు విజయ్‌బాబు, వైస్ ఎంపీపీ గొన్నాబత్తుల నాగేశ్వరరావు, సర్పంచులు కాండ్రకోటచిరంజీవి, గెంజి శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీలోని కొత్తపాలెం, రామ్‌నగర్, పాతవీధిలో జరిగిన కార్యక్రమలో చైర్‌పర్సన్ రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ వేగిసత్యనారాయణ, టీపీఓ గౌరు, టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు ఆడారి ఆనంద్‌కుమార్, కౌన్సిలర్ పడాల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి'తో సమస్యలకు చెక్

రాంబిల్లి, జనవరి 2 : ప్రజా సమస్యలు నేరుగా అడిగి తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరించడానికే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని జెడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని, ఎమ్మెల్యే రమేష్‌బాబు, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు అన్నారు. మర్రిపాలెం, మురకాడ, కట్టుబోలు గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో వారు మాట్లాడారు. ప్రజా సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేస్తున్న ఘనత ఒక్కటీడీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అనంతరం అధికారులు శాఖాపరంగా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.అనిత, మండల ప్రత్యేకాధికారి శంకరరావు, తహసీల్దార్ ఆది మహేశ్వరావు, ఎంపీడీఓ నిర్మల, ఎలమంచిలి ఏఎంసీ చైర్మన్ డి. రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పని చేయండి

మునగపాక, జనవరి 2 : ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని వెంకటాపురం, టి. సిరసపల్లి గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో అధికారులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. సర్పంచులు సుందరపు వెంకట కనక అప్పారావు, మద్దాల ధనలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీఓ శాంతలక్ష్మి, తహసీల్దార్ రాంబాబు, మాజీఎంపీపీ ఆడారి మంజు, ఎంపీటీసీ సభ్యురాలు యల్లపు ధనలక్ష్మి, జన్మభూమి కమిటీ సభ్యులు కడియం అనూరాధ, సుందరపు తాతాజీ, రేబాక మాలతి, మద్దాల శివనాయుడు, ఎరుకునాయుడు పాల్గొన్నారు.



ఎలమంచిలి పట్టణంలోని కొత్తపాలెం కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి

పాడి రైతులకు బోనస్

అచ్యుతాపురం రూరల్), జనవరి 2 : హెరిటేజ్ పాడి రైతులకు ఈ ఏడాది నుంచి పశువులకు బీమా ప్రీమియం తగ్గించామని డెయిరీ మేనేజరు కూండ్రపు శేషు తెలిపారు. మంగళవారం ఆయన వెదురువాడలో 55 మంది పాడి రైతులకు రూ.1.58లక్షల బోనస్ అందజేశారు. ఈ ఏడాది నుంచి రూ. 25 వేల బీమాకు రూ. 132, రూ. 30 వేలకు రూ. 159, రూ. 40 వేలకు రూ. 212, రూ. 50 వేలకు రూ. 265 చొప్పున ప్రీమియం అందిస్తున్నట్టు చెప్పారు. అలాగే హెరిటేజ్ ట్రస్టు సభ్యులు సాధారణంగా మరణిస్తే రూ. 25 వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2 లక్షల బీమా అందిస్తున్నామన్నారు.



ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ చలపతిరావు

ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

అచ్యుతాపురం రూరల్, జనవరి 2 : రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మంగళవారం తన నివాసంలో ఏపీటీఎఫ్-2018 క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ అచ్యుతాపురం మండల శాఖ అధ్యక్షుడు బొత్స వెంకటేశ్వరరావు, కార్యదర్శి త్రినాథస్వామి, రాష్ట్ర కౌన్సిలర్లు గంగాధర్, ఫాతిమా బేగమ్, సంఘ సభ్యులు సన్నిబాబు, గాలి రమేష్, పట్నాల నాగేశ్వరరావు, విజయలక్ష్మి, రమేష్, అప్పలనాయుడు, మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు


రాముకి నియామకపత్రం అందజేస్తున్న సమితి నాయకుడు

పేదలందరికీ సంక్షేమ ఫలాలు

ఎలమంచిలి/రూరల్, జనవరి 2 : మున్సిపాలిటీ పరిధిలోని దళిత కాలనీలో ఉన్న అంబేడ్కర్ భవనంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బహుజనుల అభివృద్ధి సాధన సమితి ఎన్నిక జరిగింది. సమితి రాష్ట్ర నాయకుడు ఎన్. శ్రీనుబాబు, జిల్లా అధ్యక్షుడు కె. వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ ఎన్ని కలో ఎలమంచిలి మండల శాఖ అధ్యక్షుడిగా వేమగిరి సూర్యారావు, యువజన అధ్యక్షుడిగా కూరపాటి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూ తన అధ్యక్షులు సూర్యారావు, రాము మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి పేదలకు తెలియజేసి ప్రతి ఒక్కరికి వాటి ఫలాలు అందేలా చూస్తా మని చెప్పారు.

మునగపాక శివాలయంలో పూజలు

మునగపాక, జనవరి : మునగపాకలోని పంచాయతీ వీధిలో ఉన్న పాలేశ్వర, భీమేశ్వర ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి.లక్ష పత్రిపూజ, కుంకుమ పూజ, హోమాలు నిర్వహించారు. వేద పండితుడు వెలవలపల్లి కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో 'సదరం' శిబిరం రేపు

అచ్యుతాపురం, జనవరి 2 : అచ్యుతాపురంలోని ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఈ నెల 4వ తేదీన సదరం శిబిరం జరగనున్నట్టు ఎమ్మెల్యే రమేష్‌బాబు తెలిపారు. చాలామంది పింఛన్ల కోసం దరఖాస్తు చేశారని, ఈ నేపథ్యంలో సదరం క్యాంప్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు మంగ ళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

సినిమా గైడ్

సీతాచిత్రమందిర్ : టు కంట్రీస్
తులసీ చిత్ర మందిర్ : హలో
పరమేశ్వరి : ఎంసీఏ
అచ్యుతాపురం బాలాజీ విలేజ్
స్క్రీన్ -1 : ఎంసీఏ
స్క్రీన్ -2 : ఒక్క క్షణం

అనకాపల్లి
నియోజకవర్గం

ఎంప్లాయిస్ యూనియన్ కార్మికుల ధర్నా

అనకాపల్లిటౌన్, జనవరి 2: స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు మంగళ వారం ధర్నా చేశారు. 20శాతం హెచ్ఆర్ఏ ఏరియర్స్ ఇవ్వాలని తదితర నినాదాలు ఇచ్చారు. బిక్కుబాబు, ఏఎస్ పాత్రుడు, డీఎన్ మూర్తి, వైవీఎస్ కుమార్, కెకె కుమారి, వి.రమణ, ఆర్వీ రమణ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బిక్కుబాబు


సభలో మాట్లాడుతున్న ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు


ప్రతిజ్ఞ చేస్తున్న పార్టీ నాయకులు, ప్రజలు


కశింకోట: జి.భీమవరంలో జన్మభూమి ప్రతిజ్ఞ

పారదర్శక పాలనే ప్రభుత్వ ధ్యేయం

జన్మభూమిలో ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు

అనకాపల్లిటౌన్, జనవరి 2: ప్రజలకు పారదర్శకమైన పాలన అందించాలన్నదే ప్రభుత్వం ధ్యేయమని అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక విజయరామరాజుపేట మాధవసదన్ వద్ద జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడుతూ ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. అనకాపల్లిని బహిరంగ మలవిసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు సంక్రాంతి చంద్రన్న కానుక, అర్హులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఎంపీ జన్మభూమి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించగా అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ షేక్ సుభాని, ఈఈ ఉదయ్ కుమార్, డీఈ వెంకటేశ్వరరావు, హౌసింగ్ డీఈ జి.సత్యనారాయణ, మెప్మా ప్రతినిధి రజనీ, బుద్ద నాగజగదీశ్వరరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, పలకా సత్యనారాయణ, మళ్ల సురేంద్ర, గుత్తా ప్రభాకర్‌చౌదరి, తాడి రామకృష్ణ, ముత్తంశెట్టి మహేష్, కొణతాల వెంకటరావు, డాక్టర్ కేవీ సత్యవతి, డాక్టర్ కె.విష్ణుమూర్తి, కొణతాల రత్నకుమారి పాల్గొన్నారు.


గోపాలపురం జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ సూరిబాబు

ప్రజలు సంతృప్తి చెందేలా పాలన

గురుగుభీమవరం, (కశింకోట), జనవరి 2: ప్రజలంతా సంతృప్తి చెందేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన కొనసాగిస్తున్నారని అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. మండలంలోని జి.భీమవరం,చెరకాం, గొబ్బూరు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లోటు బడ్జెట్‌లో వున్నప్పటికీ ప్రభుత్వ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న ఘనత ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. ఈసందర్భంగా మహిళలకు రంగవల్లుల పోటీలు, విద్యార్థులు కబడ్డీ పోటీలను నిర్వహించారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. గర్భిణులకు ఐసీడీఎస్ తరపున సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ మలసాల కాసులమ్మ, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, జన్మభూమి కమిటీ సభ్యులు మలసాల రమణరావు,కాయల మురళి, వేగి గోపికృష్ణ, నిమ్మదల త్రినాథరావు, ద్వారపురెడ్డి సత్తిబాబు, కడిమిశెట్టి నర్సింగరావు, సర్పంచ్‌లు ద్వారపురెడ్డి ఆదియమ్మ, ఒమ్మి ఈశ్వరరావు, చిట్టెంరెడ్డి లక్ష్మి, రెడ్డి అయ్యలనాయుడు, హనుమంతు సత్తిబాబు, తహసీల్దార్ కె.జ్ఞానవేణి, ఎంపీడీవో బీవీ సత్యనారాయణ, ఈవోఆర్డీ ధర్మారావు, అధికారులు పాల్గొన్నారు.

వాడీవేడిగా గోపాలపురం జన్మభూమి గ్రామసభ

దరఖాస్తులు గల్లంతుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్

అనకాపల్లి రూరల్, జనవరి 2: మండలంలోని గోపాలపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభ వాడీవేడిగా జరిగింది. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గోపాలపురం, అక్కిరెడ్డిపాలెం, భట్లపూడి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ అధికారుల తీరుపై ధ్వజమెత్తారు. గత జన్మభూమి కార్యక్రమాల్లో రేషన్ కార్డులు, పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అధికారులు వైఫల్యం చెందారని ఆరోపించారు. దీనిపై డిప్యూటీ తహసీల్దార్ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తారని బదులిచ్చారు. 65 మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేయగా 40మందికి మాత్రమే మంజూరు చేయడం అన్యాయమని సర్పంచ్ సూరిబాబు ప్రశ్నించారు. అక్కిరెడ్డిపాలెం జన్మభూమి గ్రామసభ సభకు ఆర్డీవో ఎంవీ సూర్యకళ, జన్మభూమి ప్రత్యేక అధికారిణి శోభ హాజరై జన్మభూమి విశిష్టత గురించి ప్రసంగించారు

.ఎంపీడీవో బి.వెంకటరమణ, ఎంఈవో దివాకర్, ఈవోఆర్‌డీ అప్పలరాజు, మైన్స్ ఏడీ సూర్యచంద్రరావు, ఏవో సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం, డాక్టర్ సుజాత, డాక్టర్ రాము,ఏఈలుశేషు,శ్రీనివాసరావు,ఏపీఎం రామకృష్ణ,జడ్పీటీసీ సభ్యులు పల్లెల గంగాభవాని, గొర్లె అప్పలరాజు, అక్కిరెడ్డి రమణబాబు, నారపిన్నివెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయిస్తే ఉత్తమ ఫలితాలు


తేగాడ కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ అందిస్తున్న దృశ్యం

కశింకోట, జనవరి2: ఒత్తిడిని జయిస్తే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మానసిక వికాసనిపుణుడు మహర్షిసాగర్ అన్నారు. మండలంలోని తేగాడ కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ధ్యానంచేయడం ద్వారా ఒత్తిడిని జయించవచ్చన్నారు. ఇలాచేయడం వల్ల పరీక్షలంటే భయం పోవడంతోపాటు, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ప్రత్యేకాధికారి కె.అన్నపూర్ణ పాల్గొన్నారు.

గ్రామాల్లో సంక్షేమ పథకాలపై అవగాహన ర్యాలీలు

కొత్తూరు, జనవరి 2: ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మండలంలోని పలు గ్రామాల్లో అవగాహన ర్యాలీలను ఆయా పంచాయతీ సిబ్బంది మంగళవారం నిర్వహించారు. సత్యనారాయణపురం, రామాపురం గ్రామాల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలసి, గ్రామస్థాయి అధికారులు ఆయా గ్రామాల పురవీధుల్లో అవగాహన ర్యాలీలను నిర్వహించారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, హౌసింగ్ పథకాలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పలు క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు కోరాడ నూకరత్నం, మేడిశెట్టి రాధ, ఎంపీటీసీ సభ్యులు కోన కుమారి, కోరాడ మహేష్‌బాబు, కార్యదర్శులు ఈవో ఆర్వీఎస్ రమేష్, అబ్రహాం, వీఆర్వోలు గంగరాజు, శ్రీనివాస్, పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.


సత్యనారాయణపురంలో అవగాహన ర్యాలీను నిర్వహిస్తున్న దృశ్యం

బీసీ సంక్షేమశాఖ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

కొత్తూరు, జనవరి 2: బీసీ సంక్షేమశాఖ అవుట్ సోర్సు సిబ్బంది జీతాలు కాజేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా అవుట్ సోర్సు సంఘం అధ్యక్షుడు రాజాన దొరబాబు మంగళవాం ఒక ప్రకటనలో కోరారు. బీసీ సంక్షేమ అధికారులు అవుట్ సోర్సింగ్ జీతాలు చెల్లించమని కాంట్రాక్టర్లకు చెప్పినా నాలుగు నెలలుగా కాంట్రాక్టర్లు జీతాలు చెల్లించడం లేదన్నారు.జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

సంక్షిప్తం


కల్యాణగిరిపై ప్రచార రథయాత్ర ప్రారంభిస్తున్న దృశ్యం

హిందూ ధర్మ ప్రచార రథయాత్ర ప్రారంభం

కొత్తూరు, జనవరి 2: గ్రామీణ ప్రాంతాల్లో హిందూ ధర్మ ప్రచారాన్ని విస్తృతపరిచేందుకు హిందూ ధర్మ ప్రచార రథం ఏర్పాటు చేశారని కళ్యాణగిరి కనకదుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకుడు బోయిన నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని సత్యనారాయపురం గ్రామం కల్యాణగిరిపైగల కనకదుర్గమ్మ ఆలయం వద్ద హిందూ ధర్మ ప్రచార రథయాత్రను ఆయన ప్రారంభించారు. సమరసత సేవా ఫౌండేషన్ కన్వీనర్ గంగుపాం తాతారావు, ప్రచార రథం ట్రస్టు చైర్మన్ కోరుకొండ సాంబశివరావు, ప్రచార రథం చైర్మన్ శ్రీరాందాసు గోవింద, భక్త భజన బృందాల చైర్మన్ సకల గోవింద, శేషగిరిరావు, దుడ్డు శ్రీనివాసరావు, రాయపురెడ్డి రామచంద్రరావు, లక్కరాజు అప్పారావు పాల్గొన్నారు.


బీపీ తనిఖీ చేయించుకుంటున్న ఎంపీ

అంగన్‌వాడీలకు ఎంపీ అభినందనలు

అనకాపల్లిటౌన్, జనవరి 2: జన్మభూమి కార్యక్రమం సందర్భంగా అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అంగన్‌వాడీలను అభినందించారు. మంగళవారం మాధవసదన్ వద్ద జరిగిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీలు తల్లీపిల్లలకు ఇచ్చే పౌష్టికాహారాన్ని ప్రదర్శనగా పెట్టారు.ఎంపీ ప్రదర్శనలో పెట్టిన పౌష్టికాహారాన్ని రుచి చూసి అభినందించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరంలో ఎంపీ బీపీని తనిఖీ చేయించుకున్నారు.

కంచాలు, గ్లాసుల వితరణ

కొత్తూరు, జనవరి 2: మండలంలోని సత్యనారాయణపురం పంచాయతీ శివారు మూలపేట గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు భీమరశెట్టి బాబ్జి, పద్మ దంపతులు కంచాలు, గ్లాసులను మంగళవారం అందజేశారు. బాబ్జి మాట్లాడుతూ తమ కుమారుడు నిశ్చల్ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పరికరాలను అందజేస్తున్నామన్నారు. పాఠశాల హెచ్‌ఎం కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్, ఆనందరావు, సన్యాసిరావు, వరలక్ష్మి పాల్గొన్నారు.

పాడేరు
నియోజకవర్గం

పాడేరు - చింతపల్లి - గూడెంకొత్తవీధి - కొయ్యూరు - జి.మాడుగుల

సీలేరు మార్కెట్‌కు పండుగ శోభ

సీలేరు, జనవరి 2: సంక్రాంతి పండుగలు దగ్గర పడుతుండడంతో సీలేరు మార్కెట్ కళకళలాడుతోంది. బుధవారం నుంచి మూడు రోజుల పాటు పండుగను నిర్వహించుకోవడానికి అవసరమైన సామగ్రి కోసం సీలేరు పరిసర గ్రామాలతో బాటు ఒడిశా గిరిజనులు తరలి వస్తున్నారు. దీంతో సీలేరులో సందడి నెలకొంది.


సరుకులు కొనుక్కుంటున్న ప్రజలు

సంక్షిప్తం...


నినాదాలు చేస్తున్న గిరిజనులు

బర్సింగి, డోకులూరులో జన్మభూమి బహిష్కరణ

డీఆర్ డిపో ఏర్పాటు, రహదారి మరమ్మతుకు గిరిజనుల డిమాండ్

పాడేరు రూరల్, జనవరి 2: మండలంలోని బర్సింగి, డోకులూరు పంచాయతీ కేంద్రాల్లో ఆయా ప్రాంతాల ప్రజలు జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించారు. తహసీల్దార్ జె.దుర్గా రవీంధ్రనాథ్ ఆధ్వర్యంలో రెండో బృందం ఈ పంచాయతీల్లో జన్మభూమి నిర్వహించారు. అయితే దేవరాపల్లి, బర్సింగి రహదారి మరమ్మతు చేపట్టకపోవడం, గడివలసలో డీఆర్ డిపో ఏర్పాటు చేయకపోవడంతో గడివలస, జి.కొత్తూరు, బూరుగుపుట్టు గ్రామాలకు చెందిన ప్రజలు నిరసన వ్యక్తం చేసి కార్యక్రమాన్ని బహిష్కరించారు.

బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు

గిరిజన సమాఖ్య నేత రాజబాబు

పెదవలస (గూడెంకొత్తవీధి) జనవరి 2: బోయవాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చవద్దని సీపీఐ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి, దేవరాపల్లి ఎంపీటీసీ సభ్యుడు మెట్టడం రాజబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు పెదవలసలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాధ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోయవాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చితే గిరిజన ప్రాంతాల ఆదివాసీల తీరని నష్టం జరుగుతుందన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

పింఛన్ అందించరూ...

డుంబ్రిగుడ, జనవరి 2: మండలంలోని పోతంగి పంచాయతీ కొత్తవలస గ్రామానికి చెందిన గెమ్మెలి కుజ్జమ్మ(75)కు పింఛను అందడం లేదు. భర్త లేకపోవడంతో కొడుకుల వద్ద ఉంటున్న ఆమెకు పింఛన్ ఇవ్వడానికి అధికారులు సుముఖత చూపడం లేదు. మండల కేంద్రానికి అతి సమీపంలో ఉన్న కొత్తవలసలో మహిళలకు పింఛన్లు కల్పించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, పాలకులు బాధ్యతాయుతంగా వ్యవహరించి అర్హులకు పింఛన్లు అందంచాలని విన్నవిస్తున్నారు.


పాడేరులోని బడిమెల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి...


హాజరైన వివిధ గ్రామాల గిరిజనులు


జి.మాడుగుల గ్రామసభలో చిన్నారుల నృత్యాలు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రూ.400 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి : జన్మభూమి-మా ఊరులో ఎమ్మెల్యే ఈశ్వరి

మన్యంలో అన్ని మండలాల్లోనూ ఉత్సాహంగా కార్యక్రమం

పాడేరు రూరల్, జనవరి 2: పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. మండలంలోని బడిమెల పంచాయతీ కేంద్రంలో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజన ప్రాంతాన్ని మరింత అబివృద్ధి చేయాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నియోజకవర్గ అభివృద్ధికి రూ.400 కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో రహదారులు, తాగునీటి సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే నియోజకవర్గంలో అర్హులందరికీ పక్కా ఇళ్లు అందించేందుకు అదనంగా పది వేల గృహాలను సీఎం మంజూరు చేశారన్నారు. అలాగే బడిమెల పంచాయతీ కేంద్రం నుంచి వల్లాయి గ్రామం వరకు రహదారి నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరయ్యాయని, కాలనీలో తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అనంతరం టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా నాగరాజు, ఎంపీపీ వి.ముత్యాలమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు పోలుపర్తి నూకరత్నం, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ వి.కాంతమ్మ ప్రభుత్వ పథకాలను వివరించారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ శాఖల ద్వారా అందించే ప్రభుత్వ పథకాల వివరాలను సబ్ కలెక్టర్ బాలాజీ డీకే, ఎంపీడీవో ఉబ్బేటి మధు మోహన్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ వి.త్రినాథరావునాయుడు, సీడీపీవో పి.లలితకుమారి, విద్యుత్ శాఖ ఏఈ రత్నరాజు, ఎంఈవో సరస్వతీదేవి, ఏఈవో ఎ.నూకశ్రీనివాసరావు వివరించారు. అనంతరం పలవురు గర్భిణులకు సీమంతాలు చేశారు. అలాగే అర్హులకు చంద్రన్న కానుకులు, రేషన్ కార్డులు, పింఛన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.సావిత్రి, ఎంపీటీసీ సభ్యురాలు డి.కొండమ్మ, ఏఎంసీ ఛైర్‌పర్సన్ బి.విజయరాణి, ఏఎంసీ డైరెక్టర్లు రొబ్బి రాము, బొడ్డేటి వరలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం గొండెలి పంచాయతీ కేంద్రంలో జన్మభూమి నిర్వహించారు. ఎమ్మెల్యే ఈశ్వరి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

జి.మాడుగులో....

జి.మాడుగుల, జనవరి 2: మండలంలోని కె.కోడాపల్లి, కుంబిడిసింగి, వంజరి, గెమ్మెలి పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. కె.కోడాపల్లిలో ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మన్యంలోని మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతున్నదని, ఇందులో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నదని చెప్పారు. అర్హత ఉండి కూడా పథకాలు అందని వారు ఉంటే జన్మభూమిలో వినతులు అందించాలని సూచించారు. వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. ప్రత్యేకాధికారి పి.శంకర్‌రెడ్డి మాట్లాడుతూ, మండలంలో 300 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయన్నారు. గెమ్మెలి, వంజరి జన్మభూమి కార్యక్రమంలో మాజీ మంత్రి మణికుమారి మాట్లాడుతూ, ప్రతీ గిరిజనుడికి రెండెకరాల కాఫీ తోటలు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. కాగా, వంజరిలో పింఛను, రేషన్ కార్డులు మంజూరు చేయాలని గిరిజనులు ఆందోళన చేశారు. అంతకు ముందు కె.కోడాపల్లిలో చిన్నారులు డాన్స్‌లు చేసి ఎమ్మెల్యే, అధికారులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరహాలమ్మ, జడ్పీటీసీ సభ్యుడు సింగిడి ఆదినారాయణ, టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా నాగరాజు, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, పాడేరు జడ్పీటీసీ సభ్యురాలు నూకరత్నం, వంజరి సర్పంచ్ టి.పుష్పలమ్మ, ఎంపీడీవో ప్రేమాకరరావు, తహసీల్దార్ పాడి పంతులు, ఏపీఎం నీలాచలం, డీటీ కుమారస్వామి పాల్గొన్నారు.

చింతపల్లిలో...

చింతపల్లి, జనవరి 2: గిరిజనులకు సీఎం చంద్రబాబు అండగా నిలుస్తున్నారని ఎంపీపీ కవడం మచ్చమ్మ అన్నారు. మండలంలో తొలి రోజు జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో యర్రబొమ్మలు, తహసీల్దార్ ఆధ్వర్యంలో గొందిపాకలు పంచాయతీ కేంద్రాల్లో జరిగాయి. యర్రబొమ్మలులో ఎంపీపీ మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రతి వ్యక్తికీ ఉపయోగపడేలా అనేక పథకాలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని చెప్పారు. సర్పంచ్ పొటుకూరి దేవి మాట్లాడుతూ, జన్మభూమి కార్యక్రమం వస్తుందంటే ప్రజలకు పండుగేనన్నారు. అనంతరం ఆదివాసీలకు ప్రభుత్వ పథకాల మంజూరు పత్రాలు, ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ దుశ్చరి చిట్టిబాబు, సర్పంచ్ చిన్నబ్బాయి, ఎంపీటీసీ సభ్యులు బేరా సత్యనారాయణ పడాల్, ఉల్లి సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, పెదిరెడ్ల బేతాళుడు, బౌడు రామ్మూర్తి, కిముడు లక్ష్మయ్య, ఎంపీడీవో రహ్మాన్, ఏటీడబ్ల్యూవో చంద్రశేఖరావు, ఎంఈవో ప్రసాద్, పీఆర్, టీడబ్ల్యూ, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ జేఈలు జ్యోతిబాబు, సాగర్, రఘు, భరత్, జీసీసీ మేనేజర్ మల్లేశ్వరరావు, హెచ్‌డబ్ల్యూవో వినాయకరావు, సీడీపీవో నీలవేణి, ఏవో నవీన్ జ్ఞానమణి, ఏపీఎం రాజశేఖర్‌రావు, ఏపీవో లక్ష్మీనారాయణ, ఎఫ్ఎస్‌వో నూకరాజు, ఆర్ఐ మురళీ పాల్గొన్నారు.

కొయ్యూరులో...

కొయ్యూరు: జనవరి 2: మండలంలోని పలు పంచాయతీ కేంద్రాల్లో మంగళవారం ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో జన్మభూమి సభలు జరిగాయి. డౌనూరు, మూలపేట, పంచాయతీల్లో తహసీల్దార్ రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన సభలకు జడ్పీటీసీ సభ్యుడు శ్రీరామూర్తి, గదబపాలెం, చిట్టింపాడు పంచాయతీల్లో ఎంపీడీవో ఇమ్మానుయేలు సమక్షంలో జరిగిన సభలకు ఎంపీపీ జి.సత్యనారాయణ హాజరయ్యారు. ఆయా సభల్లో ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, జన్మభూమిలో సమస్యలపై అందిన వినతులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వారానికి ఓసారి ప్రజావాణి నిర్వహించాలనే ఆదేశాలు ఉన్నా, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కొంత మంది ప్రజలు జన్మభూమిలో ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా విభాగ జేఈ విశ్వతేజ, ఉపాధి ఏపీవో కొండబాబు పశువైద్యాధికారి కె.రాజేష్, డౌనూరు వైద్యాధికారి రాధిక, ఏటీడబ్ల్యూవో శ్రీనివాస్, వెలుగు ఏపీఎం ఈశ్వరరావు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు లోకుల గాంధీ పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధిలో...

గూడెంకొత్తవీధి, జనవరి 2: జన్మభూమి కార్యక్రమం గిరిజనులకు పండగలాంటిదని ఎంపీపీ ఎస్.బాలరాజు అన్నారు. పెదవలసలో ప్రత్యేకాధికారి రాధాకృష్ణ ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తకార్డులు, పింఛన్లు, పక్కా గృహాల మంజూరు పత్రాలను ఎంపీపీ లబ్ధిదారులకు అందజేశారు. జడ్‌పీటీసీ జి.నళిని, పెసా సభ్యుడు సుంద్రు బాలయ్య, ఎంపీడీవో రవిరత్నకుమార్, ఎంఈవో చెల్లయ్య, ఏటీడబ్ల్యూవో లక్ష్మి,సర్పంచ్ పార్వతమ్మ, ఎంపీటీసీ పాల్గొన్నారు.


గూడెంకొత్తవీధిలో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ


చింతపల్లిలో సంక్షేమ పథకాల మంజూరు పత్రాల పంపిణీ


కొయ్యూరు సభలో ప్రసంగిస్తున్న ఎంపీపీ సత్యనారాయణ

మాడుగుల నియోజకవర్గం

ఆడారికి గవిరెడ్డి శుభాకాంక్షలు

చీడికాడ, జనవరి 2: విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావుకు మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో తమ వర్గీయులతో తనను ఆడారి తులసీరావు ఓడించారని బాహాటంగా ప్రకటనలు ఇవ్వడమే కాకుండా పార్టీ అధిష్ఠానానికి రామానాయుడు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.



సంక్షిప్తం

నేడు నాలుగు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు

మాడుగుల, జనవరి 2: మండలంలో నాలుగు గ్రామాల్లో బుధవారం ఉదయం పది గంటల నుంచి జన్మభూమి సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ ఎల్.రామారావు బృందం సత్యవరం, గాదిరాయిల్లో, ఎంపీడీవో బృందం సాగరం, జంపెన గ్రామాల్లో సభలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

465 జీవోపై హర్షం

వడ్డాది (బుచ్చెయ్యపేట) జనవరి 2: ప్రభుత్వం జీవో నెంబరు 465 జారీ చేయడంపై బేసిక్ హెల్త్ మెడికల్ ప్రాక్టీష నర్స్ అసోసియేషన్ (బీహెచ్ఎంపీఏ) హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మావేశంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పదిలం బెన్నబాబు మాట్లాడుతూ జీవోలోని అంశాలను వివరించారు. ఈ జీవో ప్రకారం గ్రామీణ వైద్యులకు ఏడాది పాటు శిక్షణ ఉంటుందని, అనంతరం వారు ప్రాథమిక వైద్యశాలను నిర్వహించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వామనమూర్తి, నీలా ప్రసాద్, కమిటీ సభ్యులు బి. శ్రీరామ్మూర్తి, ఎస్.శ్రీరామచంద్రమూర్తి, దండి రవి, నూకరాజు పాల్గొన్నారు



డీఎస్సీ పరీక్షల మెటీరియల్ సిద్ధం

కొత్తకోట (రావికమతం), జనవరి 2: ఉపాధ్యాయ పోస్టుల ప్రవేశ పరీక్షలకు సంబంధించిన కొత్త సిలబస్ పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని కొత్తకోట గ్రంథపాలకులు కె.కన్నబాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వచ్చే నెల నిర్వహించనున్న టెట్, డీఎస్సీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయంలో సిద్ధంగా ఉంచామన్నారు.

ఎమ్మెల్యే రాజుకు కలెక్టర్ పరామర్శ

చోడవరం టౌన్, జనవరి 2: స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజును జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. మంగళవారం అడ్డూరులో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ సమావేశానంతరం చోడవరంలోని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన తల్లి సావిత్రమ్మ మృతికి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి భోజనం చేశారు.



మాడుగుల : మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి శ్యామల



కె.కోటపాడు : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రామానాయుడు

జన్మభూమి ద్వారా నేరుగా సమస్యల పరిష్కారం

మాడుగుల, జనవరి 2: గ్రామాల్లో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మావూరు సభలను ఏర్పాటు చేసిందని మండల ప్రత్యేకాధి కె.శ్యామల పేర్కొన్నారు. మంగళవారం మండలంలో ఎం.కోడూరు, డి.గోటివాడ గ్రామాల్లో తహసీల్దార్ ఎల్. రామారావు ఆధ్వర్యాన సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మభూమి సభల ద్వారా వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తహసీల్దార్ ఎల్. రామారావు మాట్లాడుతూ మాడుగుల మండలంలో 414 మందికి రేషన్‌కార్డులు మంజూరయ్యాయన్నారు. రేషన్ డిపోల్లో కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారని, మిగిలిన సరుకులు కూడా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. అర్హులైన వారికి పింఛన్‌లు మంజూరు కాలేదంటూ మరికొందరు నిరసన వ్యక్తం చేశారు.

తాటిపర్తి, శంకరం గ్రామాలో ఎంపీడీవో ఎస్. డేవిడ్‌రాజ్ ఆధ్వర్యంలో జరిగిన సభల్లో అధికారులు ఇప్పటి వరకూ చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే పనుల గురించి వివరించారు. ఆయా గ్రామాల్లో సాధారణ, పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

దేవరాపల్లిలో....

దేవరాపల్లి, జనవరి 2: ప్రజలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అన్నారు. మండలంలోని కాశీపురం, చిననందిపల్లి, నాగయ్యపేట గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. ఎంపీపీ భాస్కరరావు, జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, గ్రామాల్లో నేరుగా ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకునేందుకే జన్మభూమి-మా ఊరు పేరిట సభలను నిర్వహిస్తున్నామని అన్నారు. వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో సమస్యలు తెలుసుకొని ప్రజలకు న్యాయం చేజడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి మాట్లాడుతూ, మూడున్నర ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రం అభివృద్ధి సాధించిందన్నారు. అనేక సంక్షేమ పథకాల అమలుతో పేద, మధ్య తరగతి వర్గీయులు లబ్ధిపొందుతున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, రైతు, డ్వాక్రా రుణాల మాఫీ సక్రమంగా అమలు జరుగుతున్నాయని, ఎవరికైనా అందని పక్షంలో జన్మభూమి సభల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మండల ప్రత్యేకాధికారి మహాలక్ష్మి, ఎంపీడీవో డి.చంద్రశేఖర్, తహసీల్దార్ వైఎస్.నాగరాజు, సర్పంచ్‌లు పూడి సత్యారావు, ఎంపీటీసీలు ఆదిరెడ్డి మహాలక్ష్మి, చిటిమిరెడ్డి సూర్యనారాయణ, బొడ్డ పేరినాయుడు, దాసరి గోపి, ఎస్ఐ పి.నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డులు, జాబ్ కార్డులను అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక సీమంతాలు జరిపారు. సాధారణ, పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.



దేవరాపల్లి : రేషన్‌కార్డులు అందజేస్తున్న ఎంపీపీ తదితరులు

చౌడువాడలో....

చౌడువాడ (కె.కోటపాడు), జనవరి 2 : అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని చౌడువాడలో జరిగిన జన్మభూమి-మాఊరు సభలో ఆయన ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రతి గ్రామాన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు అందజేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి గోవిందరాజులు, సర్పంచ్ బోయిదాపు జగదీశ్వరరావు, తహసీల్దార్ బీపీ.రాణి, ఎంపీటీసీ సభ్యులు యేటుకూరి రాజేష్, దాడి లక్ష్మీకాంతం, టీడీపీ నాయకులు సబ్బవరపు రాముునాయుడు, దాడి ఎరుకునాయుడు, పంచాయతీ కార్యదర్శి ఎన్.రాముునాయుడు తదితరులు, పాల్గొన్నారు. ఎంపీడీవో సిహెచ్.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో దీక్షతుల అగ్రహారం, కొరువాడ గ్రామాల్లో సభలు జరిగాయి. నియోజకవర్గ పరిశీలకుడు రవిప్రకాష్, మండల కో-ఆర్డినేటింగ్ అధికారి డీవీ రమణమూర్తి తదితరులు, హాజరయ్యారు. పైడంపేటలో తహసీల్దార్ బీపీ .రాణి ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. సర్పంచ్‌లు లెక్కల పైడితల్లి, చీపురుపల్లి అచ్చిబాబు, రొంగలి సుగుణజ్యోతి, ఎంపీటీసీ సభ్యులు అల్లు నాయుడుబాబు, కొల్లి లక్ష్మి, టీడీపీ నాయకులు రొంగలి మహేశ్, చీపురుపల్లి రామారావు తదితరులు, పాల్గొన్నారు.

చీడికాడలో....

చీడికాడ, జనవరి 2: మూడు మాసాల్లోగా ప్రతీ ఇంటింటికీ మంచినీటి కుళాయి కనక్షన్ మంజూరుకు పంచాయతీరాజ్‌శాఖ మంత్రి నారా లోకేష్ సిద్ధంగా ఉన్నారని మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మండలంలోని జి.కొత్తపల్లి, పెదగోగాడ, చుక్కపల్లి, చెట్టుపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మా ఊరు సభలు జరిగాయి. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ, జి.కొత్తపల్లిలో రక్షిత నీటి పథకం మంజూరుకు కృషిచేస్తానన్నారు. పెదగోగాడలో స్మశానవాటిక నిర్మాణానికి, రెండు బోర్లు మంజూరుకు కృషి చేస్తానన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు పి.సత్యవతి, ఎంపీటీసీ సభ్యుడు కొల్లి అప్పలనాయుడు మాట్లాడారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను రామానాయుడు అందజేశారు. జి.కొత్తపల్లిలో రామానాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు పి.సత్యవతి, ఎంపీపీ కుచ్చు కళావతిలను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. మండల ప్రత్యేక అధికారి టి.సత్యనారాయణ, ఎంపీడీవో ఆర్ఎం.గ్లాడ్స్, తహసీల్దార్ పి.భాగ్యవతి, సర్పంచ్‌లు కంటిపాము అచ్చియ్యమ్మ, రెడ్డి జయమ్మ, మజ్జి అమ్మలు, పాతాళం చిన్నంనాయుడు, కొల్లి సూరినాయుడు, రెడ్డి రాము, అడిగర్ల మల్లునాయుడు, మజ్జి నానాజీ, కొల్లి పైడినాయుడు, రెడ్డి సన్యాసినాయుడు, కొల్లి సత్యంబాబు, ఎ.శశికళ, పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరావు, ఓ.రామలింగ తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే బావిలోకే...

కేజేపురం (మాడుగుల రూరల్), జనవరి 2: మండలంలోని కేజేపురం, దబ్బగుంట గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రోడ్డు మార్గంలో ఉన్న నేలబావి ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు ఆనుకుని ఉండడంతో అటువైపు రాకపోకలు సాగించే గ్రామస్థులు, రైతులు, ద్విచక్ర వాహనదారులు భయాందోళనలు చెందుతున్నారు. ఈ మార్గంలో రోడ్డు అంచులు కోతకు గురవ్వడంతోపాటు రోడ్డుకు ఆనుకుని నేలబావి ఉండడంతో రాత్రివేళల్లో వాహనాలపై వచ్చే వారు ఏ క్షణంలో ప్రమాదానికి గురవుతామోనని భయపడుతున్నారు.



రోడ్డు పక్కన నేలబావి


ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

గాదిరాయి (మాడుగుల రూరల్), జనవరి 2: మండలంలోని గాదిరాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న విద్యుత్ స్తంభం ఎప్పుడు కూలిపోతుందో తెలీని ప్రమాదకర స్థితికి చేరింది. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళనలు చెందుతున్నారు. గాదిరాయి పాఠశాల ఆవరణలో చాన్నాళ్ల కిందట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వాటిపై విద్యుత్ డీపీని అమర్చి పాఠశాల పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేస్తున్నారు. స్తంభాలు శిథిలావస్థకు చేరుకుని కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి.



పార్వతీదేవికి పౌర్ణమి పూజలు

చోడవరం టౌన్, జనవరి 2: పట్టణంలోని స్వయంభూ గౌరీశ్వర స్వామి ఆలయంలో శుద్ధపౌర్ణమి సందర్భంగా పార్వతిదేవి అమ్మవారికి పసుపు, కుంకుమలతో విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, చలపతి ఆధ్వర్యంలో అమ్మవారిని వెండి చీరతో అలంకరించారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరిపారు.



సంక్షిప్తం



ఎస్వీ మధు



వీర్రాజు

వాసవీక్లబ్ అధ్యక్ష, కార్య దర్శులుగా మధు, వీర్రాజు

చోడవరం, జనవరి 2: స్థానిక వాసవీక్లబ్ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. అధ్యక్షుడిగా ఎస్వీ మాధవ (మధు), ప్రధాన కార్యదర్శిగా కల్లూరు వీర్రాజు (కేవీఆర్) నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా సాక రమేష్ పసుమర్తి భగవాన్, సంయుక్త కార్యదర్శిగా కె.అప్పల నరసింహం, కోశాధికారిగా వైవీ రమణమూర్తి, డైరెక్టర్లుగా ఆర్‌వీ.బంగారు కృష్ణ, పీఎస్.శకుంతలారావు, పి.రాజేష్, ఉప్పల సాంబమూర్తి, కేవీ సుబ్బారావు, నున్న నాగేశ్వరరావు, పుట్టా నరేష్, కేపీఆర్. కిశోర్, పి.జగదీశ్వరరావు, ఎస్వీ వాసు, పి.శ్రీనివాసరావు, కె.భాస్కరరావు, పి.గణేష్ ఎన్నికయ్యారు.

465 జీవోపై హర్షం

వడ్డాది (బుచ్చెయ్యపేట) జనవరి 2 : ప్రభుత్వం జీవో నెంబరు 465 జారీ చేయడంపై బేసిక్ హెల్త్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ (బీహెచ్ఎంపీఏ) హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మావేశంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పదిలం బెన్నబాబు మాట్లాడుతూ జీవోలోని అంశాలను వివరించారు. ఈ జీవో ప్రకారం గ్రామీణ వైద్యులకు ఏడాది పాటు శిక్షణ ఉంటుందని, అనంతరం వారు ప్రాథమిక వైద్యశాలలను నిర్వహించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వామనమూర్తి, నీలా ప్రసాద్, కమిటీ సభ్యులు బి. శ్రీరామ్మూర్తి ఎస్.శ్రీరామచంద్రమూర్తి, దండి రవి, నూకరాజు పాల్గొన్నారు.

డీఎస్సీ పరీక్షల మెటీరియల్ సిద్ధం

కొత్తకోట (రావికమతం), జనవరి 2: ఉపాధ్యాయ పోస్టులు ప్రవేశ పరీక్షలకు సంబంధించిన కొత్త సిలబస్ పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని కొత్తకోట గ్రంథ పాలకులు కె.కన్నబాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, వచ్చే నెల నిర్వహించనున్న టెట్, డీఎస్సీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయంలో సిద్ధంగా ఉంచామన్నారు. యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	ఒక్క క్షణం
శ్రీసాయిలక్ష్మి	2 కంట్రీస్
సాయిలక్ష్మి(ఏసీ)	ఎంసీఏ
పూర్ణ	హలో

జన్మభూమి-మాఊరుతో గ్రామ స్వరాజ్యం

సంక్షేమ పథకాల అమలు కోసమే జన్మభూమి

గ్రామసభల్లో ఎంపీడీవో జీవీ చిట్టిరాజు

గంధవరం (చోడవరం రూరల్): జనవరి 2: సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, వాటిని ప్రజలకు అందేలా చూడటమే జన్మభూమి-మా ఊరు కార్యక్రమ లక్ష్యమని ఎంపీడీవో జీవీ చిట్టిరాజు అన్నారు. మండలంలోని గంధవరం రామాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తమను సంప్రదించడం లేదని సర్పంచ్ పల్లా వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు మొల్లి సత్యవతి అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామకంఠం, చెరువు భూములను కొందరు ఆక్రమించుకుంటున్నారని, అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ పల్లా అర్జున, యలమంచిలి నానాజీ, తోనంగి అప్పలనాయుడు తదితరులు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.



సమావేశానికి హాజరైన అధికారులు, గ్రామస్థులు



గంధవరం జన్మభూమిలో మాట్లాడుతున్న ఎంపీడీవో జివి.చిట్టిరాజు

వెంకన్నపాలెంలో సర్పంచ్ వాగ్వివాదం

మండలంలోని వెంకన్నపాలెంలో ఏర్పాటు చేసిన జన్మభూమి సభలో అధికారులను పలు సమస్యలపై సర్పంచ్ మొల్లి సోమునాయుడు, ఎంపీటీసీ సభ్యుడు గోవింద నిలదీశారు. గ్రామంలో తమను సంపద్రించకుండా పలు కార్యక్రమాల అమలులో అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని వాగ్వాదానికి దిగారు. గత ఏడాది గ్రామసభల్లో ఇచ్చిన హామీలే ఇంత వరకూ నెరవేరలేదని, అర్హులకు పింఛన్‌లు, గృహాలు మంజూరు కాలేదని నిరసన వ్యక్తం చేశారు. భోగాపురంలో జరిగిన సభలో పలువురు గ్రామస్థులు తమ గ్రామంలో కోతుల బెడద అధికంగా ఉందని, అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎనిసార్లు చెప్పినా స్పందించడం లేదని అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే పందుల బెడద కూడా అధికంగానే ఉందన్నారు. మండల ప్రత్యేకాధికారి పి.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ కేవీఎస్.రవి, భోగాపురం గ్రామ సర్పంచ్ ఆడారి సూరి అప్పారావు తదితరులు కోరారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

బుచ్చెయ్యపేట, జనవరి 2 : జన్మభూమి-మాఊరుతో గ్రామ స్వరాజ్యం సాధ్యపడుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని వడ్డాది, మంగళాపురం, విజయరామరాజుపేట, లోపూడి గ్రామాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన జన్మభూమి గ్రామసభల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు పత్తి రాము, దొడ్డి కిశోర్, బత్తుల అరుణ, అదట్రావు వెంకటసత్యవతి తదితరులు జన్మభూమి గ్రామసభల ప్రాధాన్యతను వివరించారు. మండల కో ఆర్డినేటర్ కేశవపాండా ఇప్పటి వరకూ మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే పనుల గురించి తెలియజేశారు. కాగా, మంగళాపురం, విజయరామరాజుపేట గ్రామసభల్లో పలు సమస్యలపై అధికారులను గ్రామస్థులు నిలదీశారు. ఉపాధి కూలీలకు బకాయిలు, ఐఎస్ఎల్ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపు, మూడో విడత రుణమాఫీ, తదితర అంశాలపై ప్రశ్నించారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ అరుణ

ఎంపీపీ చొడే కొండమ్మ, వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, ఎంపీడీవో టి.కొండలరావు, తహసీల్దార్ కేవీవీ.శివ, ఏఈఈలు జగన్నాథరాజు, సుబ్బలక్ష్మి, శ్రీపాణి, ఏవో శైలజ, ఐకేపీ ఏపీఎం కనకం, ఉపాధి ఏపీవో ఎస్.అప్పలరాజు, ఎంపీటీసీ సభ్యులు కంఠే సుబ్బయ్యమ్మ, వై.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



జె.పి.అగ్రహారంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీవో తదితరులు

రోలుగుంటలో....

జేపీ అగ్రహారం (రోలుగుంట), జనవరి 2: క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారమే జన్మభూమి-మాఊరు లక్ష్యమని ఎంపీడీవో కె.శచీదేవి అన్నారు. మండలంలోని జేపీ అగ్రహారం, కుసర్లపూడి గ్రామాల్లో జన్మభూమి సభలు జరిగాయి. ఈ గ్రామాల్లో 30 మందికి రేషన్ కార్డులను అందజేశారు. పింఛన్‌లు, ఇళ్ల కోసం దరఖాస్తులను స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారి ఆనందరావు, ఇన్‌చార్జి తహసీల్దార్ సీవీ చయనులు, ఎంఈవో ఎం.కిరణ్మయి, ఏపీవో కాశీ, ఏవో విజేత, ఆర్ఐ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు గండి తాతాజీ, రొంగల సత్యవతి, ఐసీడీఎస్ పీవో శ్రీకళ తదితరులు పాల్గొన్నారు.

కుసర్లపూడిలో స్థానికుల ఆందోళన

ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలను ముందుగా పరిష్కరించి తరువాత జన్మభమి గ్రామసభలు నిర్వహించండని మండలంలోని కుసర్లపూడి గ్రామస్థులు స్పష్టం చేశారు. వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజలు, ఫ్యాక్టరీ కార్మికులు 'అధకారులూ...గోబ్యాక్' అన్న బ్యానర్‌తో ఆందోళన జరిపారు. గ్రామంలో ఎక్కడ చూసినా పారిశుధ్యలోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని, మరుగుదొడ్ల నిర్మించుకున్నవారికి ఇంత వరకూ బిల్లులు చెల్లించలేదని, అర్హులైన వారికి రుణమాఫీ జరగలేదని, ఈ సమస్యలన్నీ పరిష్కరించిన తరువాతే గ్రామసభలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దీంతో గ్రామంలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ దశలో ఎస్ఐ హరికృష్ణ తన సిబ్బందితో పరిస్థితిని అదుపులోకి తీసుకు వచ్చారు.



కుసర్లపూడిలో ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

కొత్త కోటలో...



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ రామకృష్ణ

కొత్తకోట (రావికమతం), జనవరి 2: మండలంలోని కొత్తకోట, మర్రివలస, కన్నంపేట గ్రామాల్లో జన్మభూమి సభలు ఆలస్యంగా జరిగాయి. ఉదయం 9 గంటలకే సభ ప్రారంభమవుతుందని అధికారులు ముందుగానే ప్రకటించంతో ఆయా గ్రామాల వారు సమయానికే చేరుకున్నారు. ఎంపీడీవో జయప్రకాశరావు, తహసీల్దార్ సిద్దయ్య 11.45 గంటలకు వచ్చారు. ఆయా గ్రామాల్లో పలు సమస్యలపై ప్రజలు అధికారులను నిలదీశారు. వైసీపీకి చెందిన పలువురు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పింఛన్‌లు, ఇళ్ల మంజూరు, రేషన్‌కార్డులు, వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరులో వివక్షత తదితర సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. అంతకు ముందు ఎంపీపీ దంగేటి రామకృష్ణ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై వివరించారు. కన్నంపేట మాజీ సర్పంచ్ దంట్ల వెంకటరమణ, డీసీసీబీ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, కొత్తకోట సర్పంచ్ కోట నీలవేణి, మర్రివలస, కన్నంపేట చీమలపాడు సర్పంచ్‌లు అమ్మిరెడ్డి సత్యవతి, దంట్ల రమణ, వంజరి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్య పరిష్కరించండి

జడ్పీ సీఈవోకు అడ్డూరు మహిళల వినతి

చోడవరం, జనవరి 2: తమ గ్రామంలో మురుగునీరు ఇళ్ల ముందునుంచే ప్రవహిస్తోందని, ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదని అడ్డూరుకు చెందిన పలువురు మహిళలు జిల్లా పరిషత్ సీఈవో జయప్రకాష్ నారాయణకు ఫిర్యాదు చేశారు. శివారున ప్రాంతానికి చెందిన పిల్లి లక్ష్మి, పిల్లి అనంతలక్ష్మి ఇళ్ల ముందు నుంచి గ్రామంలో మురుగునీరు పారుతోంది. మంగళవారం గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో ఈ సమస్యపై ఫిర్యాదు తీసుకోకపోవడంతో సభకు వచ్చిన జడ్పీ సీఈవోను మహిళలు తమ ఇంటి వద్దకు తీసకెళ్లి పరిస్థితిని వివరించారు. దీనిపై స్పందించిన సీఈవో వెంటనే పంచాయతీ కార్యదర్శిని పిలిపించి కాలువను బాగు చేయించి మురుగునీరు పోయేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో అవసరమైన చోట కాలువల నిర్మాణం చేపట్టాలని సూచించారు.



మురుగునీటి కాలువ చూపిస్తున్న మహిళలు

నర్సీపట్నం నియోజకవర్గం

సంక్రాంతి బోనస్ పంపిణీ

అమలాపురం(నర్సీపట్నం రూరల్), జనవరి 2: విశాఖ డెయిరీ పాల రైతులు సంక్రాంతి బోనస్‌ను సద్వినియోగం చేసుకోవాలని డెయిరీ అధ్యక్షులు కె.శ్రీను తెలిపారు. మంగళవారంలో సంక్రాంతి బోనస్, దాణా గిన్నెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అధికారి శివసూరిబాబు, పైల వరహాలు పాల్గొన్నారు.


దాణా గిన్నెలు అందజేస్తున్న దృశ్యం

సంక్షిప్తం

విధుల్లోకి చేరిన వార్డెన్ రజని

నర్సీపట్నం అర్బన్, జనవరి 2: మండలంలోని వేములపూడి బీసీ బాలికల వసతిగృహం వార్డెన్ వైవీ రజని మంగళవారం తిరిగి విధుల్లో చేరారు. వేములపూడి బీసీ బాలికల వసతి గృహం నుంచి అనుమతి లేకుండా ఇద్దరు విద్యార్థినులు బయటకు వెళ్లిన వ్యవహారానికి సంబంధించి గత ఏడాది నవంబర్‌లో వసతిగృహ సంక్షేమాధికారిణి వైవీరజనితోపాటు ఇద్దరు నైట్‌వాచ్ ఉమెన్‌లకు జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. దీనిపై సస్పెండ్ గురైన బీసీ బాలికల వసతిగృహం సంక్షేమాధికారిణి వైవీ రజని ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు వసతిగృహం సంక్షేమాధికారిణిగా రజని తిరిగి పోస్టింగ్ ఇస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు రజని మరలా వేములపూడి బీసీ బాలికల వసతిగృహం సంక్షేమాధికారిగా బాధ్యతలు చేపట్టారు.

ఉపాధి కూలీకి గాయం



కొండలఅగ్రహారం(మాకవరపాలెం),జనవరి 2: కొండలఅగ్రహారంలో యల్లవాని చెరువులో అనిమిరెడ్డి భాస్కరమ్మ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ కాలుజారి పడిపోవడంతో కాలు విరిగిపోయిందని ఎంపీడీవో ఉదయశ్రీ మంగళవారం తెలిపారు. చికిత్స నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించామన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం ఇవ్వాలి

నర్సీపట్నం అర్బన్, జనవరి 2: మాకవరపాలెం మండలం రామన్నపాలెం గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతిని మంజూరు చేయాలని పలువురు ఎస్సీ కులస్థులు ఆర్డీవో సూర్యారావుకు మంగళవారం వినతిపత్నాన్ని అందజేశారు. రామన్నపాలెంలో ఎస్సీ కాలనీలో ప్రభుత్వ బంజరు భూమి ఉందని, ఆస్థలంలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు గ్రామ పెద్ద చుక్కా ఎర్రినాయుడును అడిగామని, ఆయన అక్కడ వద్దన్నారు. అనంతరం ఒక వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయ ఏవోకు వి.ప్రకాశరావుకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు చిందాడ నూకేశ్వరరావు, ఎం.గవిరేష్, కె.దేముడు, తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో కాయకల్ప బృందం

అన్ని వార్డుల నిశిత పరిశీలన

ఆస్పత్రి పరిసరాలపై సంతృప్తి


ఏరియా ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్‌లో సిబ్బందికి సూచనలిస్తున్న కాయకల్ప క్వాలిటీ మేనేజర్ నాగభూషణ్‌రావు


ఏరియా ఆస్పత్రి శానిటేషన్ రికార్డులను పరిశీలిస్తున్న కాయకల్ప బృందం సభ్యులు

నర్సీపట్నం టౌన్, జనవరి 5: స్థానిక ఏరియా ఆస్పత్రిని కాయకల్ప బృందం సభ్యులు మంగళవారం సందర్శించారు. ఇప్పటికే రెండుసార్లు కాయకల్ప అవార్డు మిస్ అయ్యింది. ఈ నేపథ్యంలో వంద పడకల ఆస్పత్రి 150 పడకలుగా గత ఏడాది ఆగస్టులో అప్‌గ్రేడ్ అయ్యింది. దీనిలో భాగంగా కాయకల్ప క్వాలిటీ మేనేజర్, పార్వతీపురం ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.జి.నాగభూషణ్‌రావు, క్వాలిటీ మేనేజర్ డాక్టర్. గీతాప్రియ (విజయనగరం), జిల్లా క్వాలిటీ కన్సల్టెంట్ అధికారి శ్రీనివాసరావు ఆస్పత్రిని సందర్శించారు. ఈసందర్భంగా ఆస్పత్రిలోని డయాలసిస్ యూనిట్, ఆపరేషన్ థియేటర్‌లు, ట్రోమాకేర్ యూనిట్, పీడీయాట్రిషన్ యూనిట్, జనరల్ వార్డులును పరిశీలించారు. అనంతరం ఆపరేషన్ థియేటర్‌లో వసతులపై ఆరాతీశారు. తాగునీటి సౌకర్యం, రోగులకు పెడుతున్న భోజనంపై అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్‌లో కిటికీల నుంచి లైటింగ్ అధికంగా వస్తుందని, దానికి ప్రత్యామ్నామయంగా లైటింగ్ పడకుండా చూడాలన్నారు. అలాగే ఆస్పత్రిలో ఏవిభాగం ఎక్కడుందో తెలియపర్చే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం రక్తపరీక్షల గదిలో సిబ్బంది ఏయే పరికరాలు వాడతారో తెలుసుకున్నారు.

ఆపరేషన్ గదిలో క్లీనింగ్‌కు సంబంధించి బకెట్లను ఎన్ని ఉపయోగిస్తున్నారో తెలుసుకున్నారు. అక్కడ పారిశుధ్య సిబ్బంది పాటిస్తున్న శానిటేషన్ రికార్డులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏరియా ఆస్పత్రులు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలకు పరిశుభ్రత, శానిటేషన్, వసతులు మెరుగు, సిబ్బంది సరిపడా ఉన్నారా? లేదానే అంశాలపై పరిశీలించి అవార్డులు ఇస్తారన్నారు. తాము పరిశీలించిన నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. తమ ప్రైమరీ నివేదిక అనంతరం రాష్ట్ర కమిటీ పరిశీలన ఉంటుందని, అవార్డుకు ఎంపికైతే రూ.15లక్షలు వరకు నగదు ప్రోత్సాహక బహుమతి అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్‌వీ సుధాశారద, ఆర్ఎంవో హెచ్‌వీ దొర, వైద్యులు డాక్టర్.సుధాకర్, విజయశాంతి, హెడ్‌నర్సులు రత్నకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

'తూర్పు కాపులను బీసీ డీగా గుర్తించాలి'


విలేకరులతో మాట్లాడుతున్న హరిబాబు

తామరం(మాకవరపాలెం), జనవరి2: తూర్పు కాపులను బీసీ-డీలుగా గుర్తించాలని మండల తూర్పు కాపుసంఘం అధ్యక్షుడు గొంతిన హరిబాబు తెలిపారు. మంగళవారం తామరం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన తూర్పు కాపుల సంఘం నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడారు. 1970లో అప్పటి ప్రభుత్వం విశాఖపట్నం, విజయనగరం,శ్రీకాకుళం జిల్లాలో నివసించు కాపులను తూర్పుకాపులుగా గుర్తిస్తూ జీవో జారీ చేసినట్టు తెలిపారు. ఇందులో భాగంగానే మూడు జిల్లాలో ఉన్న కాపుకులస్థుల అందరిని తూర్పు కాపులుగా గుర్తిస్తూ బీసీ- డి సర్టిఫికెట్ మంజారు చేశారన్నారు. జిల్లాలోని పెందుర్తి, సబ్బవరం, అనకాపల్లి, కశింకోట, చోడవరం, వడ్డాది, మాడుగుల, బుచ్చయ్యపేట, రావికతం, రోలుగుంట, ఎస్.రాయవరం, అచ్చుతాపురం మండలాల్లోని కాపులందరికి ఇప్పటికే బీసీ-డి సర్టిఫికెట్‌లు మంజూరు చేశారన్నారు. మాకవరపాలెం మండలంలో ఉన్న కాపులకు సర్టిఫికెట్‌లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో త్వరలోనే రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి టి.రమణ, జంగాలపల్లి సొసైటి డైరెక్టరు అర్జున్, తాడపాల మాజీ సర్పంచ్ రాజారావు, పైడిపాల ఎంపీటీసీ మాజీ సభ్యుడు వేణు పాల్గొన్నారు.

ఘనంగా సీమంతాలు


గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఎంపీపీ చిన్నయ్యమ్మ

జి.గంగవరం(మాకవరపాలెం), జనవరి 2: ప్రభుత్వం గర్భిణులకు పౌష్టికహారాన్ని అందిస్తున్నట్టు ఎంపీపీ రుత్తల చిన్నయ్యమ్మ తెలిపారు. జన్మభూమి సభలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలను చిన్నయ్యమ్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉదయశ్రీ, సర్పంచ్ సత్యవతి, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.


కృష్ణాదేవిపేట కాటా వద్ద ఉన్న చెరకు బండ్లు

చెరకు తరలింపులో రైతుల జాప్యం

కృష్ణాదేవిపేట, జనవరి 2: కాటా వద్దకు చెరకు తరలింపులో రైతులు జాప్యం చేస్తున్నారు. యాజమాన్యం చెరకు నరికి కాటా వద్దకు తీసుకురావాలని కటింగ్ ఆర్డర్ ఇచ్చినా తరలించేవారు తక్కువ సంఖ్యలో ఉన్నారు. దీంతో చెరకు కాటాలు వెలవెలబోతున్నాయి. కృష్ణాదేవిపేట, మల్లంపేట కాటాల ద్వారా వారం రోజులుగా చెరకు కొనుగోళ్లు ప్రారంభించారు.

అయితే రైతులు పనుల్లో బిజీగా ఉండడం, మరోపక్క పొలాల్లో చెరకు, పొగాకు పంటలు ఉండడంతో చెరకు కాటాలకు తరలించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. గతంలో చెరకు తరలించేందుకు లారీల కొరత ఉండేది. ప్రస్తుతం లారీలు ఉన్న చెరకు అరకొరగా వస్తున్నదని అంటున్నారు.

పాయకరావుపేట నియోజకవర్గం



వీఆర్‌ఓకు సన్మానం

చినగుమ్ములూరు(ఎస్.రాయవరం), జనవరి2 : పదోన్నతి పొందిన చినగుమ్ములూరు వీఆర్వో శ్రీపాద సత్యప్రసాద్‌ను మంగళవారం ఆ గ్రామంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏజర్ల వి నోద్‌రాజు, తహసీల్దార్ వేణుగోపాల్, సర్పంచ్ కాకర ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షిప్తం



వివరాలు తెలుసుకుంటున్న జేసీ

భూరికార్డుల పరిశీలన

నక్కపల్లి, జనవరి 2 : మండలంలోని రాజయ్యపేట, చందనాడ, ఎన్.నర్సాపురం, నల్లమట్టిపాలెం, బుచ్చిరాజుపేట, డీఎల్ పురం గ్రామాల్లో ఏపీఐఐసీ గుర్తించిన జి రాయితీ, ప్రభుత్వ భూములను మంగళ వారం జాయింట్ కలెక్టర్ సృజన పరిశీలిం చారు. కోస్టల్ కారిడార్ పరిధిలో ఉన్న ఈ భూములకు సంబంధించి రికార్డులను, మ్యాప్‌లను ఆమె పరిశీలించారు. కోస్టల్ కారిడార్ పరిధిలో ప్రభుత్వ భూములకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చే పరిహారం సక్రమంగా అందేలా లబ్ధిదారులను గుర్తిం చాలని ఆదేశించారు. ఇప్పటికే మరోసారి సర్వే చేస్తున్నామని తహసీల్దార్ రాణీ అ మ్మాజీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బంగార్రాజు, సర్వేయర్ శ్రీరామ్మూర్తి ,వీఆర్వోలు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పాయకరావుపేట, జనవరి 2 : పాయకరావుపేటలో పీఆర్‌టీయూ 2018 సంవత్సరం క్యాలెండర్‌ని ఎంఈఓ కె.ఎన్.గాంధీ మంగళవారం ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.రామనాగు, ఆర్.వీరభద్రరావు, జిల్లా ఉపాధ్యక్షుడు కోనే రామారావు, పి.ఉమామహేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, ఎ.వి.సూర్యనారాయణ, మోహన్, పట్నాయక్, బి.వి.రమణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు నాలుగు గ్రామాల్లో జన్మభూమి

పాయకరావుపేట, జనవరి 2 : మండలంలో 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని బుధవారం నాలుగు పంచాయతీల్లో నిర్వహించనున్నారు. ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావు ఆధ్వర్యంలో కేశవరం, శ్రీరాంపురం, తహసీల్దారు పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో రాజగోపాలపురం, కుమారపురం గ్రామాల్లో నిర్వహించనున్నారు.

విధుల్లోకి చేరిన వార్డెన్ రజని

నర్సీపట్నం అర్బన్, జనవరి 2: మండలంలోని వేములపూడి బీసీ బాలి కల వసతిగృహం వార్డెన్ వైవీ రజని మంగళవారం తిరిగి విధుల్లో చేరారు. వేములపూడి బీసీ బాలికల వసతిగృహం నుంచి అనుమతి లేకుండా ఇద్దరు విద్యా ర్థినులు బయటకు వెళ్లిన వ్యవహారానికి సంబంధించి గత ఏడాది నవంబర్‌లో వ సతిగృహ సంక్షేమాధికారిణి వైవీరజ నితోపాటు ఇద్దరు నైట్‌వాచ్ ఉమెన్‌లకు జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రజనికి తిరిగి పోస్టింగ్ ఇస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

జన్మభూమి సభల్లో రభస

- వెంకటానగరంలో జన్మభూమి కమిటీ సభ్యుడు, సర్పంచ్ వర్గీయుల మధ్య వాగ్వాదం
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం
- చిన్నబొడ్డేపల్లిలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య వాదులాట



చిన్నబొడ్డేపల్లిలో వైసీపీ, టీడీపీ మధ్య వాగ్వాదం



వెంకటానగరంలో నాయకులను వారిస్తున్న అధికారులు

పాయకరావుపేట/కోటవురట్ల/ఎస్.రా యవరం, జనవరి 2 : పాయకరావుపేట మండలం వెంకటనగరంలో జరిగిన జన్మభూ మి-మాఊరు గ్రామసభలో అర్హులకు ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయలేదని సర్పంచ్ చోడి పల్లి శ్రీనివాసరావు ఆరోపణతో జన్మభూమి కమిటీ సభ్యుడు, సర్పంచ్ వర్గీయుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది. కోటవురట్ల మండ లంలోని చినబొడ్డేపల్లి గ్రామంలో మంగళ వారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రా మసభలో పింఛన్ల మంజూరుపై రభస జరి గింది. పాయకరావుపేట మండలంలో మంగళ వారం తొలిరోజు ఎంపీడీఓ సాంబశివరావు ఆధ్వర్యంలో వెంకటనగరం, తహసీల్దారు ఆధ్వర్యంలో కండిపూడి గ్రామంలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. వెంకటనగంలో సర్పంచ్ చోడిపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ సాంబశివరావు మాట్లాడుతూ గ్రామంలో అర్హులైనవారందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ వర్క్ ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ గ్రామానికి 40 ఎన్టీఆర్ గృహాలు మంజూరయ్యాయన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చోడిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో అర్హులకు జన్మభూమి కమిటీ పేరుతో టీడీపీ నాయకులు చెప్పిన వారికి మాత్రమే ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయడం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై జన్మభూమి కమిటీ సభ్యుడు, టీడీపీ నాయకుడు వంకా వెంకటరమణ సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. దీంతో సర్పంచ్ మాట్లాడుతూ తాను అడిగినదానికి అధికారులు సమాధానం చెప్పాలి తప్ప టీడీపీ నాయకులకు అర్హతలేదని అనడం సమావేశంలో టీడీపీ, సర్పంచ్ వర్గీయుల మధ్య కొద్దిసేపు వాగ్వాదాలు చోటు చేసుకున్నా యి. ఘర్షణకు దారి తీస్తుండడంతో ఎస్ఐ ఎల్.రామకృష్ణ ఇరువర్గాలకు శాంతింపజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు వంకా సత్యనారాయణ, పలువురు పంచాయతీ వార్డు సభ్యులు, డీటీ వేణుగోపాల్, ఏఎస్‌డబ్ల్యూఓ మూర్తి పాల్గొన్నారు. కండిపూడిలో సర్పంచ్ లంక మంగ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జి.వెంకటస్వామి, తహసీల్దారు పాండురంగారెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు.

కోటవురట్ల మండలంలోని చినబొడ్డేపల్లి గ్రా మంలో మంగళవారం నిర్వహించిన జన్మభూ మి-మాఊరు గ్రామసభలో పింఛన్ల మంజూరుపై రభస జరిగింది. అర్హులకు అన్యాయం చేస్తున్నారని అధికారులను గ్రామ స్థులు నిలదీశారు. ఇదే విషయమై జన్మభూమి కమిటీ సభ్యులు, వైసీపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. తహసీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వ హించారు. రాజకీయనాయకులకు సూచించిన వారికే పింఛన్లు వర్తిస్తున్నాయని, దీనివల్ల అర్హులు అన్యాయమవుతారని గ్రామస్థులు ప్రశ్నించారు. వారికి వైసీపీ నేతలు మద్దతు ఇచ్చారు. ఈ విషయంపై తహసీల్దార్ శ్రీనివా సరావు మాట్లాడుతూ జన్మభూమి కమిటీ సభ్యులు సిఫార్సు చేసిన వాటికి ఆన్‌లైన్ చేస్తే జిల్లా అధికారులు మంజూరు చేస్తారన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులకు అర్హులు కనిపిం చడం లేదా అని వైసీపీ కార్యకర్తలు అనడంతో జన్మభూమి కమిటీ సభ్యులు, వైసీపీ నాయ కుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తహసీల్దార్ జోక్యం చేసుకుని ఇరువర్గాలు శాంతింపజేశారు. అనంతరం జన్మభూమి కమిటీ సభ్యులు మాట్లాడుతూ పంచాయతీలో 15 మంది అర్హులు ఉన్నారన్నారు. గ్రామంలో వీఆర్‌పీ లేక కూలీలకు ఉపాధి పనులు నిలిచి పోయాయని అధికారుల దృష్టికి గ్రామస్థులు తీసుకు వచ్చారు. గ్రామసభకు మండల ప్రత్యే క అధికారి శ్రీధర్, ఎంపీపీ అయ్యపురెడ్డి వరహ లమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు వంతర వెంకట లక్ష్మి, ఈవోపీఆర్డీ ప్రభాకర్ పాల్గొన్నారు. ఎంపీడీఓ కల్యాణి ఆధ్వర్యంలో అన్నవరంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు.

ఎస్.రాయవరం మండలంలోని రామయ్యప ట్నం,పెట్టుగోళ్లపల్లి, చినగుమ్ములూరు గ్రామా ల్లో మంగళవారం ఐదో విడత జన్మభూమి-మా ఊరు సభలు ప్రారంభమయ్యాయి. మండల ప్రత్యేకాధికారి కోటేశ్వరరావు, ఎంపీడీవో డీడీ స్వరూపారాణి నేతృత్వంలో ఈ సభలు జరి గాయి. ఈ సభల్లో ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏజర్ల వినోద్‌రాజు మాట్లా డుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందు కు జన్మభూమి సభలు వేదికలుగా ఉపయోగ పడుతున్నాయని చెప్పారు. కొత్తగా మంజూ రైన రేషన్‌కార్డులను కూడా లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. ఇందులో తహసీల్దార్ వేణుగోపాల్, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు నల్లపరాజు వెంకట్రాజు, ఉపాధి పథకం ఏపీవో గంగునాయుడు, ఏపీఎం శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, ఆశా, అల్లునర్సింహామూ ర్తి, కాకర వర ప్రసాద్ పాల్గొన్నారు.



ఎస్.రాయవరంలో జన్మభూమి సభ

కబడ్డీ పోటీల్లో రాజానగరం పాఠశాల విద్యార్థినుల ప్రతిభ



రాజానగరం(పాయకరావుపేట), జనవరి 2 : ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడీ పోటీల్లో పాయకరావుపేట మండలం రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థినులు ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులతోపాటు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్.కె.రెహమాన్‌ను హెచ్ఎం జి.రామారావు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రామారావు మాట్లాడుతూ కొరుప్రోలులో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడీ పోటీల్లో సీనియర్ విభాగంలో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

ఎస్.రాయవరం/నక్కపల్లి జనవరి1 : ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం, నక్క పల్లి కేజీబీవీ పాఠశాలల్లోని బాలికలకు సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో మంగవిద్యావ్యక్తి త్వ వికాసంపై అవగాహన సదస్సు ను మంగ ళవారం నిర్వహించారు. కేజీబీవీ పాఠశాల ప్రత్యేకాధికారిణిలు ఎం.చంద్రకళ, విమలాదే వి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిత్వ వికాస నిపు ణుడు మహర్షి సాగర్ బాలికలకు పలు సూచ నలు చేశారు. ఈ సందర్భంగా ఆయన్ని పాఠ శాల ప్రత్యేకాధికారిణిలు, ఉపాధ్యాయినులు సన్మానించారు.



అవగాహన కల్పిస్తున్న మహర్షి

ఆత్మవిశ్వాసంతో శ్రమిస్తే విజయం

కోటవురట్ల: అంకిత భావం, ఆత్మవిశ్వాసం తో గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తే విజయం వరిస్తుందని వ్యక్తిత్వ వికాస నిపుణులు మహ ర్షి సాగర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగ ళవారం కోటవురట్ల కస్తూర్బా విద్యాలయం విద్యార్థినులకు సైకాలజీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడితేనే విజయం సాధిస్తామన్నారు. ప్రతి ఒక్కరిలో కృషి పట్టు దల అంకితభావం, సమస్యలను ఎదుర్కొనే ఆత్మవిశ్వాసం ఉన్నప్పుడే దీర్ఘకాలిక చదువు లోని రాణించగలమన్నారు. ప్రత్యేక అధికారిణి తులసీ మాట్లాడుతూ శిక్షణ తరగతులు విద్యా ర్థులు సద్వినియోగంచేసుకోవాలన్నారు.

దోసూరులో విద్యార్థుల ర్యాలీ

దోసూరు (అచ్యుతాపురం),జనవరి 2: దోసూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం జన్మభూమి సభలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా విద్యార్థిలు పాఠశాల ఆవరణలో జన్మభూమి పేరుతో ముగ్గు వేశారు. అనంతరం సర్పంచ్ కృష్ణవేణి ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు.


విద్యార్థుల మానవహారం

సంక్షిప్త వార్తలు


వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

విద్యార్థులకు ఆటల పోటీలు

రాంబిల్లి, జనవరి 2 : జన్మభూమి కార్యక్రమం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యార్థులకు మంగళవారం ఆటలు పోటీలు నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ముగ్గుల పోటీ, నృత్య పోటీలు జరిపారు. ఈ పోటీలను మండల ప్రత్యేకాధికారి శంకరరావు, తహసీల్దార్ ఆదిమహేశ్వరావు, ఎంపీ డీఓ, నిర్మల,ఎంఈఓ సూర్యారావు పర్యవేక్షించారు. విద్యార్థులకు జన్మభూమి కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు.

చోడపల్లిలో కల్వర్టు బ్లాక్


పనులు చేస్తున్న సిబ్బంది (ఫైల్)

చోడపల్లి (అచ్యుతాపురం రూరల్), జనవరి 2 : చోడపల్లి కొండపై నుంచి వచ్చే వర్షం నీరు, గ్రామం నుంచి వచ్చే మురుగు దిగువనున్న చెరువులోకి కలవడానికి గతంలో కాలువ ఉండేది. అచ్యుతాపురం నుంచి అనకాపల్లి వెళ్లే రహదారిలో చోడపల్లి వద్ద ఆర్అండ్‌బీ రోడ్డులో ఉన్న కల్వర్టు గుండా ఈ నీరు చెరువులో చేరేది. అయితే ఇటీవలకల్వర్టు దిగువన మట్టి పూడికపోవడంతో మురుగు నీరు వెళ్లే మార్గం లేకుండా పోయింది. ప్రత్యామ్నాయ మార్గం కూడా లేకపోవడంతో మురుగంతా రోడ్డుపై చేరుతోంది. సెజ్ పరిధిలోని కంపెనీలకు వెళ్లే వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి పలుమార్లు ఇక్కడకు వచ్చేసరికి ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారుతోంది. పంచాయతీ కార్యదర్శి పలుమార్లు పారిశుధ్య కార్మికులతో తాత్కాలికంగా పనులు చేయిస్తున్నప్పటికీ నీరు కల్వర్టు మీదుగా వెళ్లడం లేదు.

నేడు గౌరీ పీఏసీఎస్‌లో దుస్తుల అమ్మకం

అనకాపల్లి టౌన్, జనవరి 2: గవరపాలెం గౌరీ పీఏసీఎస్‌లో బుధవారం నుంచి దుస్తుల అమ్మకం ప్రారంభించనున్నట్టు సొసైటీ అధ్యక్షుడు కర్రి మహలక్ష్మినాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.



ఓ అభాగ్యుడి వ్యథ

ఊరు తెలియదు

భాష రాదు

నీటి పైప్‌లైన్ రక్షణ గ్రిల్సే ఇల్లు

చిట్టడవిలో... ఎముకలు కొరికే చలిలో..

ఇరువాడ (అచ్యుతాపురం), జనవరి 2 : ఎక్కడ నుంచి వచ్చాడో తెలియదు..ఏం మాట్లాడుతున్నాడో అర్థం కాదు.. ఎవరైనా కాస్త అన్నం పెడితే తినడం.. లేదంటే గుక్కెడు నీరు తాగి బతకడం. రెండేళ్లుగా అచ్యుతాపురం - గాజువాక ప్రధాన రహదారిలోని ఇరువాడ వద్ద ఏపీఐఐసీ పైప్‌లైన్ రక్షణ మెస్‌లో కటిక చీకటిలో కాలం వెల్లదీస్తున్న ఓ అభాగ్యుడి వ్యథ ఇది. సుమారు 35 ఏళ్ల ఉన్న ఓ వ్యక్తి రెండేళ్లుగా ఇక్కడి ఇనుప గ్రిల్సే ఇల్లుగా జీవిస్తున్నాడు. సెజ్‌లో కర్మాగారాలకు నీరందించడానికి పరవాడ నుంచి ఏపీ ఐఐసీ పైప్‌లైన్ వేసింది. ఇందులో పలుచోట్ల వాల్వ్‌లు ఏర్పాటు చేశారు. వీటికి రక్షణగా ఇనుప ఊచలతో గ్రిల్స్ వేశారు. ఇరువాడ-రాజులచేరి మధ్యలో ఉన్న ఓ గ్రిల్స్‌ను ఓ మానసిక వికలాంగుడు ఇల్లుగా మార్చుకున్నాడు. ఈ ప్రాంతమంగా అటవీలా ఉంటుంది. చుట్టు పక్కల కిలోమీటరు దూరంలో గ్రామాలు కూడా లేవు. ఆయన రోజూ ఏమి తిని జీవిస్తున్నాడో కూడా ఎవరికీ తెలియదు. ఎప్పుడు చూసినా గ్రిల్స్ మీదే కూర్చొని ఉంటాడు. సాధారణంగా ఆ చుట్టు పక్క గ్రామాల వారు తప్ప ఆయన అక్కడ ఉంటున్న విష యం కూడా ఎవరికీ తెలియ దు. అప్పుడప్పుడు మాత్రం చిట్టిబోయినపాలెం జంక్షన్‌కి వస్తుంటాడని అక్కడి వారు చెబుతున్నారు. ఎంత వర్షం వచ్చినా..ఎండ ఉన్నా అక్కడి నుంచి కదల డని వారు అంటున్నారు. ప్రస్తుతం ఎముకలుకొరికే చలిలోనూ గ్రిల్స్ మీదే ఉంటున్నాడు.


పైప్‌లైన్ లోపల ఉంచిన సామగ్రి

శిథిలావస్థలో కాలిబాట వంతెన


శిథిలావస్థలో వంతెన

రాంబిల్లి, జనవరి 2 : మురకాడలో మేజర్ శారదా నదిపై ఉన్న కాలిబాట వంతెన శిథిలావస్థలో ఉంది. ఈ గ్రామానికి వెళ్లాలంటే ఈ వంతెన దాటాల్సిందే. వంతెనకు ఇరువైపులా ఉన్న ఇనుప ఊచలు పాడవ్వడంతో గ్రామస్తులు విరాళాలతో ఊసలు ఏర్పాటు చేసుకున్నారు. ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన పూర్తిగా శిథిలమై కూలడాని సిద్ధంగా ఉంది. మైనర్ శారదా ఆవల ఉన్న గ్రామానికి వెళ్లాలంటే ఈ వంతెనే ఆధారం. మైనర్ శారదా నది ఉధృతంగా ఉన్న సమ యంలో వంతెన ఎప్పడు కూలిపోతుందోనని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. నదిపై శాశ్వత వంతెన ఏర్పాటు చేస్తామని విశాఖ డెయిరీ ప్రకటించినప్పటికీ అది కార్యరూపం దాల్చడం లేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి నదిపై శాశ్వత వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మార్టూరు రోడ్డులో మరిన్ని బస్సులు

ఎమ్మెల్యే రమేష్‌బాబు

మార్టూరు (అచ్యుతాపురం), జనవరి 1 : మార్టూరు మీదుగా మరిన్ని బస్సులు నడిపేలా చూస్తామని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. అచ్యుతాపురం-మార్టూరు మధ్యలో రూ.12 లక్షలతో నిర్మిస్తున్న వంతెన పనులను మంగళవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో గ్రామానికి సరైన రోడ్డు సదుపా యమే లేదన్నారు. కనీసం నడవడానికి కూడా అవకాశం ఉండేది కాదని, ఏ మాత్రం పెద్ద వర్షం వచ్చినా గ్రామ పొలిమేరల్లో ఉన్న కాజ్‌వేపై నుంచి నీరు పారి రాకపోకలు నిలిచిపోయేవని చెప్పారు. స్థానికుల ఇబ్బందుల దృష్ట్యా రోడ్డు వెడల్పు చేయడమే కాకుండా కాజ్‌వే స్థానంలో వంతెన నిర్మిస్తున్నామని చెప్పారు. అలాగే అనకాపల్లి నుంచి అచ్యు తాపురం, మార్టూరు మీదుగా దిబ్బపాలెంకి రెండు బస్సులు కూడా నడుపుతున్నామని, వంతెన నిర్మాణం పూర్తయిన తర్వాత మరిన్ని బస్సులు వేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ లాలం భవాని, ఎంపీపీ శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రాజాన రమేష్ కుమార్, పీఆర్ డీఈ శశిభూషణరావు, తదితరులు పాల్గొన్నారు.


వంతెన పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు, జెడ్పీ చైర్‌పర్సన్ భవాని

డిజిటల్ లావాదేవీలపై అవగాహన అవసరం

అనకాపల్లి, జనవరి 2: డిజిటల్ లావాదేవీలపై బ్యాంకు వినియోగదారులు అవగాహన పెంపొందించుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవరపాలెం బ్రాంచి మేనేజర్ కె. రవీంద్రకుమార్ అన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో మంగళవారం నకిలీ నోట్ల డిజిటల్ బ్యాంకింగ్- సేవలు- రుణాలు అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నకిలీ నోట్ల ప్రమాదముందదన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అందిస్తున్న సేవలు, ప్రధానమంత్రి అవాజ్ యోజన, బీమా పథకాలు, రుణ పథకాలు, ఖాతాదారుల శ్రేయస్సు కోసం తీసుకుంటున్న చర్యల కోసం మేనేజర్ రవీంద్రకుమార్ సమగ్రంగా వివరించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల వల్ల కొనుగోళ్లకు వ్యాపార సంస్థలు ఇచ్చే రాయితీలు పొందవచ్చన్నారు.

అంగన్‌వాడీలకు ఎంపీ అభినందనలు

అనకాపల్లిటౌన్, జనవరి 2: జన్మభూమి కార్యక్రమం సందర్భంగా అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అంగన్‌వాడీలను అభినందించారు. మంగళవారం మాధవసదన్ వద్ద జరిగిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీలు తల్లీపిల్లలకు ఇచ్చే పౌష్టికాహారాన్ని ప్రదర్శనగా పెట్టారు.ఎంపీ ప్రదర్శనలో పెట్టిన పౌష్టికాహారాన్ని రుచి చూసి అభినందించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరంలో ఎంపీ బీపీని తనిఖీ చేయించుకున్నారు.

ప్రత్యేక శిబిరాలతో విద్యార్థుల్లో సేవాభావం

ప్రిన్సిపాల్ జి.జయబాబు

కొత్తూరు, జనవరి 2: గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడంతో విద్యార్థుల్లో సేవాభావం అలవడుతుందని ఏఎంఏఎల్ కళాశాల ప్రిన్సిపాల్ జి.జయబాబు అన్నారు. మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలోని ఏఎంఏఎల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రత్యేక శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఇంటింటికి సర్వేను నిర్వహించి స్వచ్ఛభారత్, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.

అనంతరం ప్రత్యేక శిబిరాన్ని హేమగిరి దేవస్థానం చైర్మన్ తాకాశి ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోరాడ నూకరత్నం, కార్యదర్శి అబ్రహాం, కోరాడ మహేష్‌బాబు, తాడి శ్రీరాములు, వీఆర్వో శ్రీనివాస్, ప్రోగాం ఆఫీసర్ వాసుదేవరావు, నాగేశ్వరరావు, నాయుడు, కృష్ణంరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జయబాబు

మంత్రి 'యనమల'కు సత్కారం

అనకాపల్లిటౌన్, జనవరి 2: రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడుని ఉపమాకలో మంగళవారం టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు కలిశారు. మంత్రిని సత్కరించి నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.


మంత్రి 'యనమల'ని సత్కరిస్తున్న 'బుద్ద'

సంక్షిప్తం


విద్యార్థులకు పరీక్ష అట్టలు, స్కేళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పరీక్ష అట్టలు, స్కేళ్లు పంపిణీ

కశింకోట, జనవరి 2: కశింకోట జీవీఎస్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లోని పదోతరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, స్కేళ్లను మంగళవారం పంపిణీ చేశారు. ది వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ పూలే- అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. కశింకోట అదనపు ఎస్ఐ శ్రీనివాసరావు వీటిని విద్యార్థులకు అందజేశారు.పాఠశాల హెచ్ఎం ఎ.శ్రీధర్‌రెడ్డి సంఘ ప్రతినిధు లను అభినందించారు. ఈకార్యక్రమం సంఘ కన్వీనర్ వీపీ రాజు, ఆడారి నాగేస్, జగన్, లక్ష్మణ్, నాని, సన్నీ, రాజేష్, అజయ్ పాల్గొన్నారు.

నేడు సావిత్రిబాయిపూలే 187వ జయంతి

నెహ్రూచౌక్, జనవరి2: భారతదేశంపు ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే 187వ జయంతి సందర్భంగా విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీలో బుధవారం సాయంత్రం నాలుగ గంటలకు సమావేశం నిర్వహించనున్నట్టు సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ జి. సీతామహలక్ష్మి ప్రకటనలో తెలిపారు.

పూర్వ విద్యార్థి ఆర్థిక సాయంతో భోజనశాల షెల్టర్ ఏర్పాటు

నెహ్రూచౌక్, జనవరి 2: పట్టణంలోని జీవీఎంసీ బాలికల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని ఆర్థిక సహాయానికి ప్రస్తుత ఉపాధ్యాయులు కొంత నగదును వెచ్చించి విద్యార్థినులకు భోజన షెల్టర్‌ను నిర్మించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.సంధ్యారాణి మంగళవారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. 1968 సంవత్సరం బ్యాచ్‌కు చెందిన రాజేశ్వరి అనే పూర్వ విద్యార్థిని విద్యార్థినుల సౌకర్యార్థం 15వేల రూపాయలు విరాళం ఇచ్చారన్నారు. ఆ నిధులకు ఉపాధ్యాయులు మరో 15వేలరూపాయలు జతపరిచి భోజనశాల షెల్టర్‌ను నిర్మించారన్నారు.

నేడు గౌరీ పీఏసీఎస్‌లో దుస్తుల అమ్మకం ప్రారంభం

అనకాపల్లిటౌన్, జనవరి 2: స్థానిక గవరపాలెం గౌరీ పీఏసీఎస్‌లో బుధవారం నుంచి దుస్తుల అమ్మకం ప్రారంభించనున్నట్టు సొసైటీ అధ్యక్షుడు కర్రి మహలక్ష్మినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి సందర్భంగా కాటన్ చీరలు, పంచెలు, దుప్పట్లు, తువ్వాళ్ల అమ్మకం కౌంటరు ఏర్పాటు చేశామన్నారు.

జన్మభూమి-మాఊరుపై సమీక్ష


కార్యక్రమంలో మాట్లాడుతున్న పంచాయతీ ఈవో ప్రసాద్



భట్లపూడి గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో సూర్యకళ

తుమ్మపాల, జనవరి 2 : మండలంలోని తుమ్మపాల గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలపై పంచాయతీశాఖలతో సమీక్షను నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చదరం మహాలక్ష్మినాయుడు, పంచాయతీ ఈవో ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ పది రోజులు పంచాయతీ కార్యాలయంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కంకణాల ఆదిమూర్తి, దేవర వెంకట అప్పారావు, పలు పంచాయతీశాఖల సభ్యులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే చంద్రబాబు ధ్యేయం

పేదరిక నిర్మూలనే చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మంగళవారం భట్లపూడి పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన జన్మభూమి -మా ఊరి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భట్లపూడి గ్రామంలో ప్రధాన సమస్యలైన తాగునీరు, ఇళ్ళ నిర్మాణాలు సమస్యలకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. తొలుత ఆర్డీవో సూర్యకళ సమక్షంలోనే సర్పంచ్ నొట్ల జ్యోతి, ఎంపీటీసీ సభ్యులు ఉమామహేశ్వరిదేవి వాగ్వివాదానికి దిగారు. అనంతరం ఆర్డీవో ఇరువర్గాలను శాంతింపచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళీధర్, టీడీపీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యులు పల్లెల గంగాభవాని పాల్గొన్నారు.

భట్లపూడిలో గ్రామసభ

అనకాపల్లి: మండలంలోని భట్లపూడిలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో వివాదం చోటు చేసుకుంది. ఈ గ్రామ సర్పంచ్ నొట్ల జ్యోతి వైసీపీకి చెందిన వారు కాగా ఎంపీటీసీ సభ్యురాలు జెర్రిపోతుల ఉమామహేశ్వరి తెలుగుదేశం పార్టీ నుంచి గెలుపొందారు. వీరిరువురు జన్మభూమి గ్రామ సభ వేదికపై ఉన్నారు. వీరిలో సర్పంచ్ భర్త శేఖర్ పంచాయతీ భవనం, శ్మశాన వాటికలో నిర్మించిన షెడ్డు బిల్లు చెల్లించకుండా అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, మండల ఇంజనీర్ ఎస్‌వీ నాయుడుపై విరుచుకుపడ్డారు.

వేదికపై వున్న సర్పంచ్ జ్యోతి కూడా వంత పలుకుతూ అధికార పార్టీ వారు చేసిన పనులకు బిల్లులు చెల్లిస్తున్నారని, ప్రతి పక్షంలో వున్న వారు చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. దీనిపై నాయుడు వివరణ ఇస్తూ బిల్లుల చెల్లింపు విషయంలో తన ప్రమేయం లేదన్నారు. పనులకు సంబంధించి ఎం.బుక్ రికార్డు చేసి ఉన్నతాధికారులకు అందజేశానన్నారు. బిల్లులు చెల్లించాల్సింది వారేనని అన్నారు. అనంతరం వేదిక కిందనున్న ఎంపీటీసీ భర్త శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ వర్గీయులు చేసిన పనులకు కూడా బిల్లులు చెల్లించాల్సి వుందన్నారు. అలాగే ఎంపీటీసీ ఉమా మహేశ్వరి కూడా గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ జరిగిన అభివృద్ధి కోసం మాట్లాడడం లేదన్నారు. ఈ వివాదాన్ని చూసిన ఆర్డీవో ఎంవీ సూర్యకళ ముందుగా పోలీసులపై విరుచుకుపడ్డారు. అనంతరం సర్పంచ్ భర్తనుద్దేశించి మాట్లాడుతూ బిల్లుల చెల్లింపు విషయమై జేఈ వివరణ ఇచ్చిన తరువాత కూడా ఎందుకు సాగదీస్తున్నారని ప్రశ్నించారు. రెండో వర్గం వారిపై కూడా అనవసరం రాద్దాంతం చేయొద్దని హెచ్చరించడంతో ఇరువర్గాల వారు శాంతించారు.

నేడు శంకరం, రేబాకల్లో జన్మభూమి

అనకాపల్లిరూరల్, జనవరి 2: మండలంలోని బుధవారం శంకరం, రేబాక గ్రామ పంచాయతీల్లో బుధవారం జన్మభూమి -మా ఊరు గ్రామసభలను నిర్వహిస్తున్నట్టు మండల ప్రత్యేకాధికారి బి.వెంకటరమణ తెలిపారు. ప్రజలు ఈసభలకు హాజరై తమ సమస్యలను దరఖాస్తుల మార్గంలో తెలియజేయాలని కోరారు.

బాలికోన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్

అనకాపల్లిటౌన్, జనవరి 2: స్థానిక గవరపాలెం బాలికోన్నత పాఠశాలలో మంగళవారం బీజేపీ యువమోర్చా జాతీయ నాయకుడు ఆడారి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిగింది. బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు కొలపర్తి శ్రీను, కోరుబిల్లి కుమార్‌రాజా పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా తయారుచేశారు. ప్రధానోపాధ్యాయుడు ఏవీ బ్రహ్మానందం, పార్టీ నాయకులు కోరుబిల్లి సోమినాయుడు, కర్రి రామకృష్ణ, బుద్ద పాండు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

అనకాపల్లిటౌన్, జనవరి 2: అచ్యుతాపురంలో ఈనెల 6 నుంచి 8 వరకు జరగనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు ఎ.బాలకృష్ణ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్మిక సంఘం నాయకుడు మళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ సెజ్‌లో కార్మికుల ప్రయోజనాల కోసం, చట్టాల అములు కోసం పార్టీ ఉద్యమాలు నిర్వహించిందన్నారు. పెంటకోట జగన్నాథం, ఎం.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రూ.1500 పింఛను ఇవ్వాలి

అనకాపల్లిటౌన్, జనవరి 2: దివ్యాంగుల ఒదరికీ 1,500 రూపాయలు పింఛను ఇవ్వాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బుగిడి నూకఅప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దొడ్డి రామునాయుడు భవనంలో జరిగిన వేదిక మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్దె ఇళ్లల్లో వున్న వికలాంగుల కుటుంబాలకు మూడు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి పక్కాగృహ నిర్మాణం మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో జాగారపు సత్యం, షేక్ రెహ్మాన్, రాపేటి భాస్కరరావు, బుద్ద ధనలక్ష్మి పాల్గొన్నారు..

డిజిటల్ లావాదేవీలపై అవగాహన అవసరం

అనకాపల్లి, జనవరి 2: డిజిటల్ లావాదేవీలపై బ్యాంకు వినియోగదారులు అవగాహన పెంపొందించుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవరపాలెం బ్రాంచి మేనేజర్ కె. రవీంద్రకుమార్ అన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో మంగళవారం నకిలీ నోట్ల డిజిటల్ బ్యాంకింగ్- సేవలు- రుణాలు అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నకిలీ నోట్ల ప్రమాదముండదన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అందిస్తున్న సేవలు, ప్రధానమంత్రి అవాజ్ యోజన, బీమా పథకాలు, రుణ పథకాలు, ఖాతాదారుల శ్రేయస్సు కోసం తీసుకుంటున్న చర్యల కోసం మేనేజర్ రవీంద్రకుమార్ సమగ్రంగా వివరించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల వల్ల కొనుగోళ్లకు వ్యాపార సంస్థలు ఇచ్చే రాయితీలు పొందవచ్చన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ మాజీ అధ్యక్షుడు శరకడం శ్రీరామకృష్ణ, సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్ఎస్ఐ), కాండ్రేగుల జగ్గారావు, మళ్ల బాపునాయుడు, బొడ్డేడ జగ్గ అప్పారావు, బి. అప్పలనరసయ్య, బీఆర్ఎస్ అప్పలస్వామి నాయుడు, ఖాతాదారులు పాల్గొన్నారు.

ప్రత్యేక శిబిరాలతో విద్యార్థుల్లో సేవాభావం

కొత్తూరు, జనవరి 2: గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడంతో విద్యార్థుల్లో సేవాభావం అలవడుతుందని ఏఎంఏఎల్ కళాశాల ప్రిన్సిపాల్ జి.జయబాబు అన్నారు. మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలోని ఏఎంఏఎల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రత్యేక శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఇంటింటికి సర్వేను నిర్వహించి స్వచ్ఛభారత్, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జయబాబు

అనంతరం ప్రత్యేక శిబిరాన్ని హేమగిరి దేవస్థానం చైర్మన్ తాకాశి ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోరాడ నూకరత్నం, కార్యదర్శి అబ్రహాం, కోరాడ మహేష్‌బాబు, తాడి శ్రీరాములు, వీఆర్వో శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ వాసుదేవరావు, నాగేశ్వరరావు, నాయుడు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

ఉపాధి కోసం మాజీ సర్పంచ్ కమ్మరిపని


కమ్మరపని చేస్తున్న రామారావు

అనకాపల్లి, జనవరి 2: ఏడేళ్ల పాటు సర్పంచ్‌గా పనిచేసి ఉపాధి కోసం కమ్మర పని చేసుకుంటున్నారు. మండలంలోని గోపాలపురం తాజా మాజీ సర్పంచ్ అయిన ద్వారపూడి రామారావు (74) ఉపాధి కోసం ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం వృద్ధాప్య పింఛను కూడా లేదు. వుండడానికి చిన్న ఇల్లు తప్ప సెంటు భూమి లేదు. రామారావు తన కులవృత్తి కమ్మర పని చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు.

షటిల్ పోటీలు ప్రారంభం

చింతపల్లి, జనవరి 2: జిల్లా స్థాయి షటిల్ పోటీలను మంగళవారం అటవీశాఖ కార్యాలయం క్రీడా మైదానంలో ప్రారంభించారు. మాజీ మంత్రి బాలరాజు తల్లి లక్ష్మమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఈ పోటీలు ఏర్పాటు చేశారు. వివిధ మండలాల నుంచి 65 క్రీడా బృందాలు పోటీల్లో పాల్గొన్నాయి.


క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న పోటీల నిర్వాహకులు

సంక్షిప్తం...


మాట్లాడుతున్న సుధాకర్

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఆశ్రమ పాఠశాలలు

తాజంగి నోడల్ అధికారి సుధాకర్

తాజంగి (చింతపల్లి), జనవరి 2: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఆశ్రమాల్లో విద్యా బోధన, సదుపాయాలు ఉన్నాయని తాజంగి నోడల్ అధికారి ఎస్.సుధాకర్ తెలిపారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా తాజంగి పంచాయతీ కేంద్రంలో తొలి రోజు సాంఘిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేస్తున్న అన్ని రకాల సౌకర్యాలు, విద్యా బోధన వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దత్తుని రామస్వామి పాల్గొన్నారు.

ఉపాధి పథకం ఏపీవోగా లక్ష్మీనారాయణ బాధ్యతలు

చింతపల్లి: ఉపాధి హామీ పథకం ఏపీవోగా కొక్కుల లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరించారు. నెల రోజుల క్రితం విధి నిర్వాహణలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఎంపీడీవో కె.భాగ్యారావు జిల్లా కార్యాలయానికి సరెండర్ చేశారు. ప్రస్తుతం ఎంపీడీవో సెలవుపై వెళ్లిపోవడం, ఎంపీడీవో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఏపీవో డీఎస్సీకి ఫిర్యాదు చేయడం పాఠకులకు తెలిసిందే. రెండు నెలల తర్వాత డ్వామా అధికారులు లక్ష్మీనారాయణను తిరిగి చింతపల్లి ఏపీవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మంగళవారం ఆయన విధుల్లోకి చేరారు.

'జన్మభూమిలో సమస్యలపై అధికారులను నిలదీయండి'

సీలేరు, జనవరి 2: జన్మభూమికి వచ్చే అధికారులను సమస్యపై నిలదీయాలని డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గూడెంకొత్తవీధి నుంచి సీలేరు వరకూ ఉన్న 49 కిలోమీటర్ల రహదారి అధ్వానంగా మారిందని, రాకపోకలకు ప్రతిబంధకంగా ఉందని, దీనిపై అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పారు. కొన్ని సంవత్సరాలుగా విన్నపాలు అందిస్తున్నా ఫలితం లేకపోయిందని వాపోయారు. దీంతో అత్యవర పరిస్థితుల్లో ఈ ప్రాంతీయులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారిపై అభివృద్ధి విషయమై అధికారులను గిరిజనులు, ప్రజా సంఘాల నాయకులు నిలదీయాలని ఆయన కోరారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి

ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి

పాడేరు, జనవరి 2: మన్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రవి పట్టన్‌శెట్టి అన్నారు. మండలంలోని గొండెలి పంచాయతీలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. గొండెలి పంచాయతీని అన్ని రకాలుగా అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. పంచాయతీలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గ్రామంలోని పాఠశాల భవనానికి విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ఏజెన్సీ విద్యాశాఖాధికారి జ్యోతికుమారిని ఆదేశించారు. ఏడీఎఫ్‌గా ప్రకటించిన గ్రామానికి రూ.2 లక్షలు అందజేస్తామని ఆయన తెలిపారు. గ్రామ సర్పంచ్‌లను ఈ నెల 26న సన్మానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జన్మభూమి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొని ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఈశ్వరి గ్రామంలో నిర్మించిన పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించి, ప్రభుత్వ పథకాలను వివరించారు. చంద్రన్న బీమా పథకంలో అర్హులందరూ చేరి ఆపత్కాలంలో ప్రభుత్వం అందించే చేయూతను, ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పి.నూకరత్నం, టీడీపీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా నాగరాజు, గ్రామ సర్పంచ్ పలాసి కోటేశ్వరరావు, టీడబ్ల్యూ డీడీ విజయకుమార్, ఏజెన్సీ డీఈవో జ్యోతికుమారి తదితరులు పాల్గొన్నారు.


గొండెలి జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో

జన్మభూమి అర్జీలను ఆన్‌లైన్‌లో పొందుపర్చండి

వీడియో కాన్ఫరెన్స్‌లో ఐటీడీఏ పీవో రవిపట్టన్ శెట్టి

పాడేరు, జనవరి 2: మన్యంలో నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు గ్రామ సభల్లో వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని ఐటీడీఏ పీవో రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. ఏజెన్సీ 11 మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు, మండల ప్రత్యేకాధికారులు, నియోజకవర్గ ప్రత్యేకాధికారులతో మంగళవారం సాయంత్రం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అందరూ అంకిత భావంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. సర్పంచ్‌ల సమన్వయంతో గ్రామసభల్లో టీవీలను ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు చూపించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. మా తెలుగుతల్లి గీతాన్ని గ్రామ సభలో తప్పని సరిగా ఆలపించాలని, ఓడీఎఫ్‌పై ప్రజలకు చైతన్య పరిచి లక్ష్యాన్ని చేరుకునేలా కృషి చేయాలని ఆదేశించారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న పీవో రవి పట్టన్‌శెట్టి

డీఎస్సీపై గిరిజన అభ్యర్థులకు ఉచిత శిక్షణ

పాడేరు రూరల్, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీపై గిరిజన ప్రాంత విద్యార్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.నర్సయ్య తెలిపారు. ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం, ఏజెన్సీ యువజన సంఘం ఆధ్వర్యంలో అవసరమైన శిక్షణను అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జనరల్ డీఎస్సీలో 14 వేల ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయన్నారు. అయితే పరీక్షలపై అవగాహన లేక అనేక మంది గిరిజన ప్రాంత అభ్యర్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేకపోతున్న నేపథ్యంలో, వారికి అవగాహనతో పాటు శిక్షణ కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఆసక్తి గల గిరిజన ప్రాంత అభ్యర్థులు ఈ నెల 8వ తేదీలోగా శిక్షణ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి సమాచారం కోసం 9493681540, 8985028763 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

108 వాహనం రాక ఇబ్బందులు

జి.మాడుగుల, జనవరి 2: మండలంలోని గడుతూరు, వంతాల, పెదలోవలి, సొలభం పంచాయతీల్లోని 108 వాహనం రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గడుతూరు పంచాయతీ ప్రజలు వాపోయారు. జన్మభూమి కార్యక్రమానికి హాజరైన వారు విలేకరులకు సమస్య తెలిపారు. తమ ప్రాంతానికి రహదారి సౌకర్యం ఉన్నప్పటికీ 108, 104 వంటి వాహనాలు చేరుకోకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఆర్టీసీ బస్సు సర్వీసు చేస్తున్న, ఉచిత వాహనాలు రాకపోవడం బాధ కమన్నారు. గత నెల 29వ తేదీన రాత్రి 10 గంటల సమయంలో గర్భిణీ చిన్నారి పురిటి నొప్పులతో బాధపడుతుండడంతో 108 వాహనాన్ని సమాచారం అందిస్తే గ్రామం వరకు చేరుకోలేమని, కంఠవరం గ్రామానికి వరకు వస్తాయని చెప్పడం, ప్రైవేటు జీపును రూ.2500 ఇచ్చి చేరుకోవాల్సి వచ్చిందని, దీంతో ఆర్థిక భారం అవుతుందని వాపోయారు. దీనిపై ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

గిరిజన గ్రామాల్లో వైద్యంపై అధికారుల నిర్లక్ష్యం తగదు

సీఐటీయూ జిల్లా నేత శెట్టి నగరాజు

పాడేరు రూరల్, జనవరి 2: మన్యంలో గిరిజనుల ఆరోగ్యంపై ప్రభుత్వానికి, అధికారులకు నిర్లక్ష్యం తగదని సీఐటీయూ జిల్లా నాయకుడు శెట్టి నాగరాజు అన్నారు. మన్యంలోని వివిధ పీహెచ్‌సీల్లో విధుల నుంచి తొలగించిన 95 మంది కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్‌లను విధుల్లోకి తీసుకోవాలని ఐటీడీఏ వద్ద చేపట్టిన నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 14వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే వ్యాధుల సమయంలో గిరిజన ప్రాంత ప్రజలు అనారోగ్యాల బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంత ప్రజల ఆరోగ్యంపై ఐటీడీఏ పీవో, ఏడీఎంహెచ్‌వో ప్రత్యేక దృష్టి సారించి హెల్త్ అసిస్టెంట్‌లను ఏడాది ప్రాతిపదికన నియమించాలన్నారు. అధికారులు స్పందించి కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ల సమస్యను పరిష్కరించకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని గిరిజన ప్రాంత పారామెడికల్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు బాలయ్య, కె.చిట్టిబాబు హెచ్చరించారు.


నిరాహార దీక్షలు చేస్తున్న హెల్త్ అసిస్టెంట్లు

సరుకులు కాజేసి చెడ్డపేరు తీసుకోరావద్దు: ఎంపీపీ మచ్చమ్మ

యర్రబొమ్మలు (చింతపల్లి), జనవరి 2: చిన్నారులకు అందించాల్సిన అంగన్‌వాడీ సరుకులను కాజేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకోరావద్దని ఎంపీపీ కవడం మచ్చమ్మ అన్నారు. మంగళవారం జన్మభూమిలో పాల్గొన్న ఎంపీపీ అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చాలా కేంద్రాలు తెరుచుకోవడం లేదని, కొన్నింటిలో సరుకులే వుండడం లేదన్నారు. పరిస్థితి మార్చుకోకపోతే జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామన్నారు. సంక్రాంతి, క్రిస్మస్ సరుకులు శివారు గ్రామాల ప్రజలకు అందడం లేదని, ఈ పరిస్థితిని మార్చుకోవాలన్నారు. యర్రబొమ్మలు పంచాయతీ పరిధిలో ఉపాధ్యాయులు విధులకు క్రమంగా హాజరుకావడం లేదని సర్పంచ్ చెప్పడం జరిగిందని, విధులకు ఎగనామంపెడితే చర్యలు తప్పవని ఎంపీపీ మచ్చమ్మ హెచ్చరించారు.

ఆకట్టుకున్న చిన్నారుల నాటిక ప్రదర్శ

జి.కొత్తపల్లి (చీడికాడ), జనవరి 2: మండలంలోని జి.కొత్తపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థినులు వేసిన నాటిక, బుర్రకథలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముందుగా ఆడపిల్లలు చదువుకు గ్రామీణులు వెనుకబాటుతనం గురించి బుర్రకథ ద్వారా బాలికలు వివరించారు.



బుర్రకథ చెబుతున్న బాలికలు

ప్రమాకరంగా దేవుడిమాన్యం, మొండిగెడ్డ కాజ్‌వేలు

రక్షణ గోడలు లేక తరచూ ప్రమాదాలు

వరాకాలంలో మరిన్ని ఇబ్బందులు

పట్టించుకోని అధికారులు

పాతవలస (కె.కోటపాడు), జనవరి 2 : మండలంలోని పాతవలసలో మొండిగెడ్డ, దేవుడిమాన్యం గెడ్డల వద్ద కాజ్‌వేలు ప్రమాదకరంగా మారాయి. రోడ్డుకు ఇరువైపులా రక్షణ గోడలు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురైన సందర్భాలున్నాయి. రాత్రి వేళల్లో అయితే మరీ ఇబ్బందికరంగా ఉంటోంది. కె.కోటపాడు-పెందుర్తి రోడ్డును అనుసంధానం చేస్తూ గతంలో కొత్తవలస-కె.సంతపాలెం రోడ్డు నిర్మించారు. పాతవలస గ్రామ సమీపంలో రెండు గెడ్డల వద్ద రోడ్డుకు సమాంతరంగా కాజ్‌వేలు నిర్మించారు. రక్షణ గోడలు మాత్రం నిర్మించలేదు. దీంతో ఈ రహదారి మీదుగా వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ప్రతిరోజూ గొట్లాం, మర్రివలస, పాతవలస, సూదివలస, కొత్తభూమి, తదితర



ప్రమాదకరంగా దేవుడిమాన్యం గెడ్డ కాజ్‌వే



రక్షణ గోడలు లేని మొండిగెడ్డ కాజ్‌వే

గ్రామాల నుంచి విద్యార్థులు, ప్రయాణికులు మండల కేంద్రమైన కె.కోటపాడుకు వస్తుంటారు. అలాగే కోటపాడు నుంచి కూడా కొత్తవలస తదితర ప్రాంతాలకు వెళ్తుంటారు. కొత్తవలస, కె.సంతపాలెం రైతు బజార్లకు రైతులు ఈ రహదారి మీదుగానే సైకిళ్ళు, మోటార్ సైకిళ్ళు, ఆటోలపై కూరగాయలు తరలిస్తుంటారు. కాజ్‌వేల వద్ద రక్షణ గోడలు లేకపోవడంతో ఏమాత్రం అదుపు తప్పినా, లేదా ఏమరపాటుగా ఉన్నా ప్రమాదాలు జరగవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో గెడ్డల నుంచి భారీగా వరద నీరు ప్రవహించడంతో రోడ్డు ఆనవాళ్లు తెలియక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ గెడ్డల వద్ద వరద నీటిలో పులువురుగాయాలపాలైన సంఘటనలున్నాయి. దేవుడిమాన్యాల గెడ్డ రోడ్డుకు దిగువ భాగంలో ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు తెలియక వాహనదారులు భయపడున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రెండు కాజ్‌వేలకు రక్షణ గోడులు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

గిరిజనుల సంక్షేమానికి నాబార్డు కృషి : ఎమ్మెల్యే బూడి



పశువుల షెడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

మాడుగుల జనవరి 2: మారుమూల గిరిజన గ్రామాల ప్రజలకు నాబార్డు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు అన్నారు. నాబార్డు నుంచి మంజూరైన రూ. రెండు లక్షలతో మండలంలో శంకరం పంచాయతీ రామచంద్రపురం గిరిజన గ్రామంలో పశువుల షెడ్డు నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ పశువులకు నీడ కోసం, తాగునీటి సదుపాయం కోసం నాబార్డు చేసిన కృషి అభినందనీయమన్నారు. నాబార్డు ఏజీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటి వరకూ జిల్లాలో రూ.40 కోట్లతో గిరిజనుల కోసం మాతోట కార్యక్రమాన్ని అమలు చేశామన్నారు. ఈ పథకం కింద 13 గిరిజన గ్రామాల్లో 10 వేల మంది వరకూ లబ్ధి పొందుతున్నారన్నారు. గ్రామాభ్యుదయ సంఘం కార్యదర్శి కరణం త్రినాథరావు, గొల్లవిల్లి సంజీవరావు, సర్పంచ్ బోర జగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశదీప్ కుటుంబానికి సన్యాసినాయుడు పరామర్శ



విశదీప్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న సన్యాసినాయుడు

గుల్లేపల్లి (కె.కోటపాడు), జనవరి 2 : స్కూల్ బస్ కింద పడి మృతి చెందిన మండలంలోని గుల్లేపల్లికి చెందిన చుక్క విశదీప్ తల్లిదండ్రులను జీఎస్ఎన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ గవిరెడ్డి సన్యాసినాయుడు మంగళవారం పరామర్శించారు. రూ॥5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల పట్ల జాగ్రత్తలు పాటించాలని కోరారు. బస్‌లను కండిషన్‌లో ఉంచి, విద్యార్థుల ఇళ్ల వద్ద జాగ్రత్తగా దించాలన్నారు.. ఆయన వెంట మాజీ సర్పంచ్ బండారు రామస్వామిపాత్రుడు, ట్రస్ట్ ప్రతినిధి గేదెల జగన్నాథం తదితరులున్నారు. అదే విధంగా టీడీపీ మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జి గవిరెడ్డి రామానాయుడు కూడా విశదీప్ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. విశదీప్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. పాఠశాలల యాజమాన్యాలు భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

ఆయన వెంట సర్పంచ్ వేచలపు మల్లికాదేవి, టీడీపీ నాయకులు రొంగలి మహేశ్, దాడి ఎరుకునాయుడు తదితరులున్నారు.

చంద్రన్న కానుకల పంపిణీ

ఖండివరం (చీడికాడ), జనవరి 1: మండలంలోని ఖండివరం గ్రామంలో మంగళవారం సంక్రాంతి చంద్రన్న సరుకులు సర్పంచ్ సింగంపల్లి ముత్యాలనాయుడు అందించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. టీడీపీ నాయకులు యాళ్ల అమ్మతల్లినాయు్డు, బండారు దయాకర్, సింగంపల్లి పెదనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు : రామానాయుడు

పెదగోగాడ(చీడికాడ), జనవరి 2: సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు ముగ్గులని మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మండలంలోని మంచాల, పెదగోగాడ గ్రామాల్లో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన యువతులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు మాజీ ఎమ్మెల్యే రామానాయు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న గ్రామీణ సాంస్కృతిక కళల పునరుద్ధరణకు, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి జయ, రెడ్డి రాము, ఎ.శశికళ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



బహుమతులందజేస్తున్న రామానాయుడు

సంక్షిప్తం



మోదమాంబకు ఘనంగా పూజలు

మాడుగుల, జనవరి 2 : స్థానిక మోదకొండమ్మ ఆలయంలో మంగళవారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజలు జరిపి మొక్కులు చెల్లించకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు జరుగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు కూడ అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

సిగ్నల్స్ అందక ఆగిన ఆన్‌లైన్

మాడుగుల జనవరి 2: జన్మభూమి గ్రామసభల్లో మంగళవారం అందిన దరఖాస్తులను సిగ్నల్స్ సరిగ్గా పని చేయక సిబ్బంది వెంటనే ఆన్‌లైన్ చేయలేకపోయారు. దీంతో దరఖాస్తులను మాత్రం స్వీకరించారు. ఆన్‌లైన్ జరగకపోవడంతో వీటిని అధికారులు పరిశీలించి పరిష్కారిస్తారా లేక గత ఏడాది జన్మభూమి సభల మాదిరిగానే బుట్టదాఖలు చేస్తారా అన్న అనుమానాలను ప్రజలు వ్యక్తం చేశారు.

నేడు రెండు గ్రామాల్లో జన్మభూమి

చీడికాడ, జనవరి 2: మండలంలోని రెండు గ్రామాల్లో బుధవారం జన్మభూమి, మా ఊరు కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో ఆర్ఎం గాడ్స్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ తునివలస, మంచాల గ్రామాల్లో సభలు జరుగుతాయన్నారు. మండల స్థాయి అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యల గురించి తెలుసుకుంటారని,ఈ కార్యక్రమాలను గ్రామస్థులు వినియోగించుకోవాలని కోరారు.

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	ఒక్క క్షణం
శ్రీసాయిలక్ష్మి	2 కంట్రీస్
సాయిలక్ష్మి(ఏసీ)	ఎంసీఏ
పూర్ణ	హలో